అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :110 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ గురువారం- 11 - డిసెంబర్ - 2025

## టాలీవుడ్ నటి ప్రగతికి అభినందనలు తెలిపిన జనసేన వీరమహిళ విభాగం



### అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తాచాటిన ప్రగతి
### గోల్డ్ మెడల్ సహా 4 పతకాలు కైవసం
### ప్రగతిపై అభినందనల వర్షం

టాలీవుడ్ నటి ప్రగతి ఇటీవల టర్కీలో జరిగిన ఏషియన్ ఓపెన్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సహా 4 మెడల్స్ గెలుచుకుని సత్తా చాటారు. ఈ నేపథ్యంలో, ప్రగతిపై అన్ని వైపుల నుంచి అభినందనల వర్షం కురుస్తోంది. తాజాగా, ప్రగతి విజయగాథపై జనసేన పార్టీ వీరమహిళ విభాగం కూడా స్పందించింది. మిగతా..2లో

## 18 నెలల్లో రూ.25 లక్షల కోట్లు.. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి



### చంద్రబాబు, లోకేశ్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ
### రాష్ట్రంలో 26 లక్షల ఉద్యోగావకాశాల కల్పన
### పెట్టుబడుల ఆకర్షణలో నారా లోకేశ్ ది కీలకపాత్ర అని కాలవ వెల్లడి

అమరావతి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ. 25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా 26 లక్షల ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు మిగతా..2లో

## ఆ హామీని పూర్తిగా విస్మరించారు

### సీఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ కవిత ఫైర్




- సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు
- 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీ ఏమైందని సూటి ప్రశ్న
- జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను వంచించారని ఆరోపణ
- యువత ఆకాంక్షలకు ఓయూ గడ్డపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్

# తెలంగాణ స్టార్టప్‌ల కోసం రూ.1000 కోట్ల నిధి ఏర్పాటు

- హైదరాబాద్ టీ-హబ్‌లో 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్ ప్రారంభం
- రాష్ట్రంలో 100 యూనికార్న్ కంపెనీలు రావాలన్నదే లక్ష్యమన్న సీఎం రేవంత్
- స్టార్టప్‌లకు అండగా తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్త ప్రణాళిక
- ప్రొడక్ట్ ఆధారిత స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలని సీఎం సూచన



హైదరాబాద్ : తెలంగాణలోని స్టార్టప్‌లకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహాన్ని ప్రకటించింది. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం రూ. 1,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ నిధిని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో గూగుల్ వంటి పెద్ద సంస్థలుగా ఎదగాలని ఆయన స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో ఏర్పాటు చేసిన 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిగతా..2లో

## రాష్ట్రంలో హత్యలు మళ్లీ మొదలయ్యాయి




- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హత్యలు ప్రారంభమయ్యాయన్న జగదీశ్ రెడ్డి
- సూర్యాపేటలో హత్యకు గురైన మల్లయ్య కుటుంబానికి పరామర్శ
- మల్లయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ

## పూర్తి వివరాలతో హాజరవ్వండి' ఇండిగో కు డీజీసీఏ ఆదేశాలు




### గురువారం మధ్యాహ్నం డీజీసీఏ కార్యాలయానికి వెళ్లనున్న ఇండిగో సీఈఓ పీటర్

ఢిల్లీ : దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగోకు ఎదురైన భారీ సంక్షోభం నేపథ్యంలో, విమాన భద్రత నియంత్రణ సంస్థ డీజీసీఏ కఠినంగా స్పందించింది. కొన్ని రోజులుగా పెద్ద సంఖ్యలో విమానాలు రద్దు కావడం, ఆలస్యమవడం, తిరిగి షెడ్యూల్ చేయడం వంటి సమస్యలు తలెత్తుతుండడంతో మిగతా..2లో

## మోదీ, రాహుల్ గాంధీ మధ్య 88 నిమిషాల భేటీ

- సీఐసీ, ఇతర కమిషనర్ల నియామకాలపై ప్రధానంగా చర్చ
- ప్రభుత్వ ప్రతిపాదనలన్నింటికీ అభ్యంతరం తెలిపిన రాహుల్
- సమావేశాల్లో పాల్గొన్న అమిత్ షా




ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య ఈరోజు జరిగిన సమావేశం పార్లమెంట్ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేపింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా జరిగిన ఈ భేటీ ఏకంగా 88 నిమిషాల పాటు కొనసాగడం ఊహాగానాలకు తావిచ్చింది. వాస్తవానికి, ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ) నియామకంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ, ఇది ఇంత సుదీర్ఘంగా సాగుతుందని ఎవరూ ఊహించలేదు.

## లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం

- మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదని రాహుల్‌కు స్పష్టం చేసిన షా
- ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ
- చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు పోతాయనేదే విపక్షాల భయమని విమర్శ
- గతంలో కాంగ్రెస్ ప్రధానులు ఇలాంటి సవరణలు చేశారని గుర్తు చేసిన షా




ఢిల్లీ : లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నికల సంస్కరణలపై జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అమిత్ షా ఘాటుగా స్పందించారు.

## రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్




- ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగడంలేదు
- చంద్రబాబుది ఎప్పుడూ కార్పొరేట్ పక్షపాతమేనని విమర్శ
- కోటి సంతకాల సేకరణతో గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామన్న బొత్స

అమనెరావతి రాష్ట్రంలో వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు

## తెలంగాణలో సల్మాన్ ఖాన్ ఫిల్మ్ స్టూడియో...

# రూ.10 వేల కోట్ల పెట్టుబడులు

- తెలంగాణ రైజింగ్ ఈవెంట్ లో సల్మాన్ ఖాన్ వెంచర్స్
- మెగా టౌన్ షిప్ నిర్మాణానికి ప్రభుత్వంతో ఒప్పందం
- మౌలిక వసతుల కల్పనలో సహకరించేందుకు ప్రభుత్వం అంగీకారం



హైదరాబాద్: తెలంగాణలో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ఫిల్మ్ స్టూడియో ఏర్పాటు చేయనున్నారు. రూ. 10 వేల కోట్ల పెట్టుబడితో ఫిల్మ్ స్టూడియోతో పాటు మెగా టౌన్ షిప్ నిర్మించనున్నారు. ఈ మేరకు సల్మాన్ ఖాన్ కు చెందిన సల్మాన్ ఖాన్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ కేవీ) తెలంగాణ ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా'త్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2025 లో ఈ ఒప్పందం కుదిరినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

### అత్యాధునిక వసతులు..

నివాస, వాణిజ్య, వినోద, క్రీడా సౌకర్యాలను ఒకేచోట అందించేలా సుమారు 500 ఎకరాల విస్తీర?ంలో ఈ టౌన్ షిప్ ను నిర్మించనున్నట్లు సమాచారం. ఇందులో గోల్ఫ్ కోర్స్, రేస్ కోర్స్, షూటింగ్ రేంజ్ వంటి అంతర్జాతీయ స్థాయి క్రీడా వసతులు ఏర్పాటు చేయనున్నారు. అత్యాధునిక ఫిల్మ్ స్టూడియో ఈ ప్రాజెక్ట్‌లో ముఖ్య భాగం కానుంది.

స్వాగతించిన సీఎం రేవంత్ రెడ్డి

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ పెట్టుబడి రాష్ట్ర సృజనాత్మక రంగానికి ఒక గొప్ప మైలురాయి అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ కల్పనతో పాటు తెలంగాణను ఫిల్మ్ మేకింగ్, వినోదం, లగ్జరీ పర్యాటకానికి అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానాలలో ఒకటిగా నిలపనుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని సల్మాన్ ఖాన్ వెంచర్స్ ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉద్యోగులంతా కలిసి రావాలి

- పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాటామంతీ
- సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు చూసి పదోన్నతులు ఇస్తామన్న పవన్



అమరావతి : పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయటంలో ఉద్యోగులంతా కలిసి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ లో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా విభాగాల అధికారులతో ఆయన మాట మంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖాపరమైన సమస్యలను ఉద్యోగులు, అధికారులు పవన్‌కు వివరించారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చడంపై ఉద్యోగులు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్? కల్యాణ్?కు కృతజ్ఞతలను తెలిపారు. డీడీవో వ్యవస్థ ఏర్పాటును స్వాగతించారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## అప్పులు రీ షెడ్యూల్ చేస్తే..

## రూ. వేల కోట్లు ఆదా: సీఎం చంద్రబాబు

రైతులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రూ.4,085 కోట్ల మేర చెల్లింపులు జరిపినట్లు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఏడాది మొత్తంగా 50.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ఈ సమీక్షా సమావేశంలో వివరించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తోపాటు వ్యవసాయ, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు మేలు చేసేందుకే ఈ నిర?యం తీసుకున్నారని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా ఇలా జగరడంలేదని అన్నారు. విజయనగరంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ నిర?యానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని బొత్స తెలిపారు. త్వరలోనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేత ృత్వంలో గవర్నర్‌ను కలిసి ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. "చంద్రబాబు నైజం ఎప్పుడూ కార్పొరేట్లకు అనుకూలంగానే ఉంటుంది. ఇది కొత్తేమీ కాదు, ఆయన తీరు మొదటి నుంచీ ఇంతే" అని ఆయన వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వం పేదల కోసం మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం వాటికి కనీస నిధులు కూడా ఇవ్వడం లేదని బొత్స ఆరోపించారు. దీనివల్ల మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) నుంచి అనుమతులు రాకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్రంపై ఉన్న రూ. 2.60 లక్షల కోట్ల అప్పుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి, నిధులు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. గుర్ల మండలంలో ప్రతిపాదించిన స్టీల్ ప్లాంట్ విషయంలో రైతుల అభిప్రాయానికే తమ ప్రాధాన్యత అని బొత్స స్పష్టం చేశారు. ఎక్కువ మంది రైతులు వ్యతిరేకిస్తే, వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

## తెలంగాణ స్టార్టప్‌ల కోసం రూ.1000 కోట్ల నిధి ఏర్పాటు

రాష్ట్రంలో స్టార్టప్‌ల వ ృద్ధికి అనువైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "1998లో ఇద్దరు స్నేహితులు కాలిఫోర్నియాలోని ఓ గ్యారేజ్‌లో ప్రారంభించిన స్టార్టప్, ఈరోజు ప్రపంచ దిగ్గజం గూగుల్‌గా నిలిచింది. అదే స్ఫూర్తితో మన స్టార్టప్‌లు కూడా ఎదగాలి" అని ఆయన అన్నారు. ప్రొడక్ట్ ఆధారిత, వినూత్నమైన స్టార్టప్‌లపై యువత ద ృష్టి సారించాలని సీఎం సూచించారు. గూగుల్, యాపిల్, అమెజాన్ వంటి సంస్థలు 20 ఏళ్ల క్రితం చిన్న స్టార్టప్‌లుగా మొదలై ఇప్పుడు బిలియన్ డాలర్ల కంపెనీలుగా మారాయని గుర్తుచేశారు. "హైదరాబాద్ కేవలం స్టార్టప్ హబ్‌గా మిగిలిపోకూడదు. ఇక్కడి నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంలో స్టార్టప్‌లు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఈ హబ్ ఏర్పాటుతో రాష్ట్రంలో ఆవిష్కరణల వాతావరణం మరింత బలపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్తంగా ఏఐ ఆధారిత స్టార్టప్‌లకు ప్రోత్సాహం, ప్రతిభను వెలికితీయడం, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేయడం వంటి అంశాలపై పనిచేయనున్నాయి.

## టాలీవుడ్ నటి ప్రగతికి అభినందనలు

## తెలిపిన జనసేన వీరమహిళ విభాగం

కళల నుంచి అంతర్జాతీయ క్రీడల వరకు బహుముఖ రంగాల్లో రాణిస్తున్న ప్రగతి వంటి మహిళలు ఎందరికో ఆదర్శమని, స్ఫూర్తిదాయకమని జనసేన పార్టీ వీరమహిళ విభాగం కొనియాడింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. "ప్రగతి లాంటి మహిళలు శక్తి, పట్టుదల, స్ఫూర్తికి సజీవ నిదర్శనాలు. వారు అడ్డంకులను అధిగమిస్తూ, గొప్ప విజయాలు సాధిస్తూ ఎందరికో మార్గదర్శకంగా నిలుస్తున్నారు" అని ఆ ప్రకటనలో పేర్కొంది. వారి అంకితభావం, ధైర్యం అసంఖ్యాకమైన ఇతరులను తమ కలలను సాకారం చేసుకునేలా ప్రోత్సహిస్తాయని తెలిపింది. అభిరుచి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని ప్రగతి నిరూపిస్తున్నారని ప్రశంసించింది. ప్రగతి వంటి మహిళలను గౌరవించడం కేవలం వ్యక్తిగత విజయాలను గుర్తించడం మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి అంశంలో మహిళలు ప్రదర్శించే శక్తి, సామర్థ్యం, నాయకత్వ పటిమను గుర్తించడమేనని వీరమహిళ విభాగం స్పష్టం చేసింది.

## ఆ హామీని పూర్తిగా విస్మరించారు:

## సీఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ కవిత ఫైర్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యంగా ఉద్యోగాల భర్తీ విషయంలో యువతను మోసం చేసిందని ఆమె ఆరోపించారు. "జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ హామీని పూర్తిగా విస్మరించారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాట ఏమైంది?" అని కవిత నిలదీశారు. ఇప్పటివరకు ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో, ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న 'రైజింగ్ తెలంగాణ' కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. "పోరాటాల పురిటిగడ్డ అయిన ఓయూలో అడుగుపెడుతున్న మీరు, మీ వంచనతో ఆందోళనలో ఉన్న నిరుద్యోగ బిడ్డలకు ఏం సమాధానం చెబుతారు?" అని ఆమె ప్రశ్నించారు. "ఉత్తుత్తి మాటలు, జాబ్‌లెస్ క్యాలెండర్లకు కాలం చెల్లింది. రైజింగ్ పేరుతో అబద్ధాలు చెప్పడం కాదు, యువత ఆకాంక్షలపై ఓయూ గడ్డ మీదనే స్పష్టత ఇవ్వాలి" అని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు యువత పక్షాన పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో హత్యలు మళ్లీ మొదలయ్యాయి

హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మళ్లీ హత్యల సంస్క ృతి మొదలైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు పునరావ ృతం అవుతున్నాయని ఆయన మండిపడ్డారు. సూర్యాపేటలో హత్యకు గురైన మల్లయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరు నెలల క్రితం కూడా కాంగ్రెస్ పార్టీ అంతర్గత కలహాలతో ఓ హత్య జరిగిందని, పోలీసుల నిర్లక్ష్యంపై తాను అప్పుడే హెచ్చరించానని జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. అయినా వారి వైఖరిలో మార్పు రాకపోవడం వల్లే ఇప్పుడు మరో హత్య జరిగిందని విమర్శించారు. గతంలో ఈ గడ్డపై కాంగ్రెస్ నేతలు హత్యలు చేసేవారని, తాము పదేళ్ల పాలనలో ఆ సంస్క ృతిని రూపుమాపితే, కాంగ్రెస్ మళ్లీ దానిని తిరిగి తీసుకొచ్చిందని ఆరోపించారు. హత్యకు గురైన మల్లయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు కేటీఆర్ రావాలనుకున్నారని, అయితే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్తతలు పెరగకూడదనే ఉద్దేశంతో ఆయన పర్యటనను వాయిదా వేసుకోవాలని తామే కోరినట్లు తెలిపారు.

## లోక్‌సభలో అమిత్ షా,

## రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం

అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందరరేగా రాహుల్ గాంధీ కల్పించుకుని, "ముందు నిన్న నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు. దీనిపై అమిత్ షా తీవ్రంగా స్పందించారు. తనకు అసెంబ్లీ, పార్లమెంటులో 30 ఏళ్ల అనుభవం ఉందని, తాను ఎప్పుడు మాట్లాడాలో మీరు నిర్దేశించలేరని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను అమిత్ షా తిప్పికొట్టారు. విపక్షాలు 'ఓట్ల దొంగతనం' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల జాబితా నుంచి మరణించిన వారిని, విదేశీ పౌరులను తొలగించడం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని స్పష్టం చేశారు. "చట్టవిరుద్ధ వలసదారులు ఎన్నికల్లో పాల్గొనాలా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ సందరరేగా చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 1952 నుంచి 2004 వరకు అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే ఓటర్ల జాబితా సవరణలు జరిగాయని గుర్తుచేశారు. "జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఎవరూ దీనిని వ్యతిరేకించలేదు. మరి ఇప్పుడెందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు?" అని నిలదీశారు. నాలుగు నెలలుగా ఏకపక్ష అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తమకు మద్దతిచ్చే చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు తొలగిపోతాయనే భయంతోనే విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని అమిత్ షా విమర్శించారు.

## మోదీ, రాహుల్ గాంధీ మధ్య 88 నిమిషాల భేటీ

నిబంధనల ప్రకారం, సమాచార కమిషన్, ఎన్నికల కమిషన్, విజిలెన్స్ విభాగాల్లో కీలక నియామకాలపై ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాని నామినేట్ చేసిన ఒక కేంద్ర మంత్రి కలిసి నిర?యం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని కార్యాలయానికి రాహుల్ చేరుకోగా... 1.07 గంటలకు భేటీ ప్రారంభమైంది. అయితే, సమయం గడిచేకొద్దీ సమావేశం అజెండాపై ఎంపీల్లో చర్చ మొదలైంది. అనంతరం, ఈ భేటీలో కేవలం సీఐసీ నియామకం గురించే కాకుండా, మరో 8 మంది సమాచార కమిషనర్లు, ఒక విజిలెన్స్ కమిషనర్ నియామకాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. అయితే, ఈ నియామకాలన్నింటికీ రాహుల్ గాంధీ తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారని,

## పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉద్యోగులంతా కలిసి రావాలి

మొదటి పేజి తరువాయి

చాలా కాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు లభించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. అయితే పంచాయతీ కార్యదర్శులను సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని ఉద్యోగులందరూ కోరారు.

### పంచాయతీరాజ్? ఉద్యోగులతో పవన్ మాటా మంతీ

పవన్ ద ృష్టికి డిపార్ట్?మెంట్? పరీక్షలు: అంతేకాకుండా గ్రామ సచివాలయ ఉద్యోగులను పంచాయతీ విభాగం నుంచి వేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్ శాఖలోనే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెట్టడం సరికాదని డిప్యూటీ సీఎం పవన్ ద ృష్టికి తీసుకెళ్లారు. జోనల్ వ్యవస్థలో కొన్ని ఉద్యోగాల పదోన్నతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన ముందు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు శశిభూషణ్‌కుమార్, క ృష?తేజ, రేవు ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్? ఉద్యోగుల సమస్యలన్నింటినీ ఓపికగా విన్న డిప్యూటీ సీఎం పవన్? పంచాయతీరాజ్ శాఖలో గతంలో పదోన్నతులు ఉండేవి కావని గుర్తు చేశారు. చేరిన పోస్టుల్లోనే చాలా మంది ఉద్యోగ విరమణ చేసేవారని



ఆయన పేర్కొన్నారు. అయితే పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో మాత్రం పండుగ వాతావరణం ఉండేదని వివరించారు. పల్లెలే దేశానికి వెన్నెముక: సంస్కరణల ఫలాలు గ్రామాల్లో ప్రజలకు సేవ చేయటంలో చూపించాలని పవన్ ఉద్యోగులందరికీ హితవు పలికారు. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలని తెలిపారు. రాష్ట్ర ఆదాయ పెంపుపై అధికారులు ద ృష్టి పెట్టాలని కోరారు. పల్లెలే దేశానికి వెన్నెముక అన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పల్లెలను బాగు చేసేందుకే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నానని గుర్తు చేసుకున్నారు.

గెలిచిన తర్వాత సర్పంచ్‌లే మాట వినట్లేదు, ఇక సర్పంచ్‌లే అలా ఉంటే ఇక మంత్రులు, ఎమ్మెల్సీలు ఎలా వింటారని పవన్ ఉద్యోగులతో సరదాగా చమత్కరించారు. పని చేయకపోతే ఒక సమస్య, చేస్తే మరో సమస్య అని పవన్ కల్యాణ్ అన్నారు. అదే విధంగా శశిభూషణ్‌కుమార్, క ృష?తేజ, వెంకటక ృష? క ృషి ప్రశంసనీయమని పవన్ కొనియాడారు. పనితీరు ఆధారంగానే పదోన్నతులు: పలుసార్లు సమీక్షించి ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తున్నామని పవన్ ఉద్యోగులకు వివరించారు. నా తండ్రి ప్రభుత్వోద్యోగేననీ, అందుకే వారిపై సానుకూల భావన ఉందని ఆయన తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించిందని వెల్లడించారు. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి రేటు పెట్టారని పవన్ కల్యాణ్ విమర్శించారు. పోస్టులు, బదిలీలకు రేట్లు పెట్టే పద్ధతిని పూర్తిగా ఆపాలని ఉన్నతాధికారులకు చెప్పానని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. అదే విధంగా గుత్తేదారులకు సకాలంలో డబ్బు చెల్లించాలని చెప్పానన్న పవన్, పంచాయతీరాజ్, అనుబంధ శాఖల్లో 2 లక్షల మంది ఉన్నారని తెలిపారు. సీనియారిటీ, సిన్సియారిటీ చూసి పదోన్నతులు ఇవ్వమన్నానని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు.

## పూర్తి వివరాలతో హాజరవ్వండి'- ఇండిగో కు డీజీసీఏ ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

డీజీసీఏ, ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను గురువారం తన కార్యాలయానికి రావాలని ఆదేశించింది. డీజీసీఏ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఎల్బర్స్ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డీజీసీఏ కార్యాలయానికి రానున్నారు. ఆయనతో పాటు విమాన సంస్థలోని సంబంధిత విభాగాల సీనియర్ అధికారులు కూడా తప్పనిసరిగా హాజరుకావాలని ఆద్దేశాలు జారీ చేసింది డీజీసీఏం. పలు అంశాలపై సంస్థ నుంచి పూర్తి నివేదికను కోరింది. అందులో ముఖ్యంగా రద్దు చేసిన విమానాల పూర్తి జాబితా, ప్రయాణికులకు ఇచ్చిన రీఫండ్ వివరాలు, పైలట్లు కేబిన్ క్రూ నియామక ప్రణాళిక, సిబ్బంది సంఖ్య, సేవల పునరుద్ధరణ కోసం చేపట్టిన చర్యలు, ఫ్లైట్ డ్యూటీ టైం లిమిటేషన్ నిబంధనల అమలు స్థితి వంటి విషయాలపై పూర్తి వివరాలు ఉండాలని తెలిపింది.

### దర్యాప్తు కమిటీ ఏర్పాటు

కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఇండిగో కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. వేల సంఖ్యలో విమానాలు రద్దు అవుతున్నాయి. వందల ఫ్లైట్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో గంటల తరబడి నిలబడి ఇబ్బందులు పడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో డీజీసీఏ అంతర్గతంగా దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తు కమిటీని కూడా ఏర్పాటు చేసింది. డీజీసీఏ చీఫ్ ఫైజ్ అహ్మద్ కిద్వాయి డిసెంబర్ 5న ప్రకటించిన దర్యాప్తు కమిటీ మొత్తం నలుగురు సభ్యులతో ఉంది. ఆ కమిటీ ప్రధానంగా ఇండిగో ఆపరేషనల్ విషయంలో ఎక్కడ లోపాలు జరిగాయో గుర్తించనుంది. జాయింట్ డీజీ సంజయ్ బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కపిల్ మంగ్లిక్, ఎఫ్‌ఓఐ లోకేష్ రాంపాల్ సభ్యులుగా ఉన్నారు. మ్యాన్‌పవర్ ప్లానింగ్‌లో లోపాలు, పైలట్లు రోస్టరింగ్‌లో గందరగోళం, కొత్త నిబంధనలకు సిద్ధత సహా పలు అంశాలను క్లుప్తంగా పరిశీలించనున్నారు. డీజీసీఏ ప్రకారం, ఇండిగో కొత్తగా అమలు చేయాల్సిన పైలట్ల డ్యూటీ పీరియడ్, విశ్రాంతి నిబంధనల విషయంలో సరైన ప్రణాళిక రూపొందించలేదని తేలింది. అదే కారణంగా ఒకేసారి భారీగా పైలట్లు విధులకు అందుబాటులో లేకపోవడం, కొన్ని బేస్‌లలో సిబ్బంది కొరత ఏర్పడటం వంటి సమస్యలు పెరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితిని ద ృష్టిలో ఉంచుకొని, ఈసారి ఇండిగో నుంచి అసలు కారణాలను దాచిపెట్టకుండా పూర్తి సమాచారం ఇవ్వాల్సిందేనని డీజీసీఏ స్పష్టం చేసింది.ప్రయాణికులు ఎదుర్కొన్న అసౌకర్యం విషయంలో సంస్థ బాధ్యత వహించాలనే అంచనాలు కూడా పెరిగాయి.




తదుపరి చర్యలపై డీజీసీఏ గురువారం జరిగే సమావేశం తర్వాత నిర?యం తీసుకోనుంది. ఇండిగో ప్రస్తుతం దేశీయ మార్కెట్లో దాదాపు 60% వాటాను కలిగి ఉండటంతో, సంస్థ కార్యకలాపాల్లో ఏ చిన్న అంతరాయం వచ్చినా దేశవ్యాప్తంగా ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో గురువారం జరిగే ఈ సమావేశం కీలకం కానుంది.

## 18 నెలల్లో రూ.25 లక్షల కోట్లు.. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి

మొదటి పేజి తరువాయి



కాలవ శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షత, మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత క ృషితో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందరరేగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో దేశ, విదేశీ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకొస్తున్నాయి. చంద్రబాబు ఆర్థిక శాస్త్రంలో నిష?తులు కాగా, ఆయన అనుభవం రాష్ట్రానికి శ్రీరామరక్షగా మారింది. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సైతం పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాదిన్నర కాలంలోనే రూ.25 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు జరిగాయి. అనేక పరిశ్రమల పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 26 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది" అని వివరించారు.

### పెట్టుబడుల ఆకర్షణలో లోకేశ్ క ృషి అమోఘం

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి నారా లోకేశ్ కీలకపాత్ర పోషిస్తున్నారని కాలవ కొనియాడారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగా లోకేశ్ విద్యాశాఖలో సంస్కరణలు తెస్తూనే, పారిశ్రామికవేత్తలను కలిసేందుకు ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వారికి వివరిస్తూ, వారిలో భరోసా కల్పిస్తున్నారు. ఆయన క ృషితోనే విశాఖ సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలుస్తున్నాయి" అని తెలిపారు. జగన్ అసమర్థ పాలనలో 24 శాతానికి చేరిన నిరుద్యోగిత రేటు, నేడు పారిశ్రామికాభివ ృద్ధి కారణంగా 8.2 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

### రెన్యూవబుల్ హబ్‌గా రాయలసీమ


గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఆ ప్రాంతం రిన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా వెలిగిపోతోందని కాలవ శ్రీనివాసులు అన్నారు. "గతంలో చంద్రబాబు అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకొస్తే, దాని అనుబంధ సంస్థలను జగన్ ప్రభుత్వం తరిమికొట్టింది. కానీ నేడు రెన్యూ, చింతా వంటి సంస్థలతో రాయలసీమ పారిశ్రామికంగా పురోగమిస్తోంది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామికవాడల అభివ ృద్ధికి కేంద్రం సహకారంతో రూ.4,900 కోట్లు ఖర్చు చేస్తున్నాం" అని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు లేక దాదాపు 4 వేల మంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. "జగన్ అరాచక పాలనను ప్రజలు తిరస్కరించారు. చంద్రబాబు నాయకత్వం, పవ్ కల్యాణ్ నిబద్ధత, ప్రధాని మోదీ ఆశీస్సులతో రాష్ట్రం అభివ ృద్ధి పథంలో దూసుకెళుతోంది. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను ఆపలేరు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## నయవంచక పాలనపై జనాగ్రహం

అధికారానికి దూరమై అలమటిస్తున్న కాంగ్రెస్ ఎలాగోలా గెలిచేందుకు అడ్డగోలుగా హామీలిచ్చింది. అరచేతిలో స్వర్గం చూపెట్టి అమాంతంగా ముంచింది. ఒకటా రెండా, 420 హామీలు ఇచ్చింది. అన్నివర్గాలకు అన్నీ అని ఆశలు పెట్టింది. అందులో ఆరు గ్యారెంటీలు అని ఊరించింది. అయినా జనం నమ్మరేమోనని ప్రామిసరీ నోట్లు రాసిచ్చింది. అవీ సరిపోవేమోనని దేవుళ్లపై ఒట్లు పెట్టింది. వాలులో కొట్టుకుపోతున్నవాడు ఏ గడ్డిపరక దొరికినా పట్టుకున్నట్టు కనిపించిన ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఇస్తానని మాటిచ్చింది. నడమంత్రపు నాయకత్వాన్ని ముందుపెట్టుకొని నయవంచనకు తెగించింది. వేలం పాట తరహాలో కేసీఆర్ సర్కారు ఇచ్చిందానికన్నా ఎక్కువే ఇస్తానని బులిపించింది. ఓటరు ఏమరుపాటున నమ్మి గెలిపిస్తే ఒట్టు తీసి గట్టున పెట్టింది కాంగ్రెస్. ఈ రెండేండ్ల పాలనలో చేసిందేమైనా ఉందంటే మాట తప్పడం, మడమ తిప్పడం మాత్రమే. చేతగాని, చేవలేని పాలనలో అభివ ృద్ధి అడుగంటింది. సంక్షేమం సదుగులిరిగింది. యువత మొదలు రైతుల దాకా అందరికీ కాంగ్రెస్ మార్కు చెయ్యివ్వడం అంటే ఏమిటో మరోసారి తెలిసివచ్చింది. ఈ పరిస్థితుల్లో సహజంగానే కాంగ్రెస్ నేతలు ప్రజల్లోకి వెళ్లేందుకు జంకుతున్నారు. దారితప్పి వెళ్తే ప్రజలు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. బూటకపు హామీలపై నిలదీస్తున్నారు. ఎందుకంటే, పింఛన్లు పెంచలేదు. రైతుభరోసా రాల్చలేదు. ఉద్యోగాలు విదిల్చలేదు. ఉన్న కల్యాణలక్ష్మి ఊడిపోయింది. పాలన పడకేసిం ది. రాష్ట్రం దివాళా అంచుకు చేరుకున్నది. ఫలితంగా ప్రజలు రెండేండ్ల పాలనపై మండిపడుతున్నారు. బీసీ రిజర్వేషన్ల



బాగోతంపై పిడికిళ్లు బిగిస్తున్నారు. గ్రామాలు మర్లవడుతున్నాయి. చీరల పంపిణీపై మాట మీద మాట తప్పినందుకు చీదరిస్తున్నారు. ఇండ్ల బిల్లులపై పండ్లు కొరుకుతున్నారు. రుణమాఫీలో దారుణ మోసాన్ని కడిగేస్తున్నారు. ఆడబిడ్డలకు ఇస్తానన్న బంగారం ఎక్కడని గల్లా పడుతున్నారు, తరిమికొడుతున్నారు. ఇది ఇప్పుడు రాష్ట్రంలో ఊరూరి ద ృశ్యమైపోయింది. సమాధానాలు చెప్పలేక కాంగ్రెస్ నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎందుకొచ్చిన పల్లెపోరని తలపట్టుకుంటున్నారు. ఒకరిద్దరు నేతలైతే ప్రజల్లో తిరగడం కష్టమైపోయిందని బహిరంగంగానే వాపోతున్నారు. మరికొందరు అసభ్యమైన భాషలో ప్రజల మీద అరుస్తున్నారు. అందలమెక్కిన అగ్రనేతలు ఊరేగుతుంటే కిందిస్థాయి నేతలు ప్రజలకు సమాధానం చెప్పుకోలేక బకరాలైతున్నారు. ప్రజలు నిలదీయడంతోనే సరిపెట్టుకుంటే ఏమీ జరగదు. తరిమికొడితే ఒరిగేదేమీ లేదు. మార్పు మార్పు అంటూ ఊదరగొట్టి అధికారంలోకి వచ్చినవారికి అసలైన మార్పు అంటే ఏమిటో చూపించాలి. మోసం చేయడం కాంగ్రెసిజం.. మాటతప్పడం ఆ పార్టీ నైజం. తిట్లతో, ఒట్లతో గద్దెనెక్కి తెలంగాణలో చేసి చూపించింది అదే. ప్రజాపాలన పేరు.. ప్రజావంచన తీరు. సొంతలాభం తప్ప ప్రజాహితం పట్టని వృద్ధ పార్టీకి మాటలు చాలవు, ఓటుతోనే తరిమికొట్టాలి. కల్లబొల్లి మాటల కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి. ఎగవేతల కాంగ్రెస్‌ను ఏడునిలువుల లోతులో పాతరేయాలి. బూటకపు మాటలతో ఓటుకు కాటువేసిన నేతలకు ఆ ఓటుతోనే గుర్తుండిపోయేలా గుణపాఠం నేర్పించాలి. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన మోసానికి గ్రామీణ ఎన్నికల్లో అసలుతో సహా వసూలు చేయాలి.



## ఓయూ డీపీఆర్ గోప్యమా?

'సమస్యల వైరస్'తో బాధపడుతున్న 108 ఏండ్ల ఉస్మానియా యూనివర్సిటీ సమగ్రాభివ ృద్ధికి 'నిధుల వ్యాక్సిన్' వేసి ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీల సరసన నిలుపుతామంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర?యాన్ని ఓయూ విద్యార్థులుగా స్వాగతిస్తున్నాం. అయితే, వర్సిటీ పునర్ వైభవ అభివ ృద్ధి పనులకు సంబంధించిన డీపీఆర్ రూపకల్పనలో గోప్యత పాటిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తున్నది. తనను తాను నల్లమల పులిగా అభివరి?ంచుకొనే రేవంత్ గత ఆగస్టు 25న పోలీసు ఇనుప కంచెల నడుమ తొలిసారి ఓయూకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందరరేగా 'విద్యారంగంలో మార్పులు-ప్రభుత్వ ప్రణాళిక' అనే అంశంపై సమగ్రంగా మాట్లాడాల్సిన ఆయన, అందుకు భిన్నంగా రాజకీయ ప్రసంగం చేసి తన సహజ స్వభావాన్ని చాటుకున్నారు. ప్రణాళికలు, నిధుల ప్రకటన, అభివ ృద్ధి నమూనా అంశాలపై ఏ మాత్రం స్పష్టత ఇవ్వకుండా 'కొండంత రాగం తీసి కూసింత పాట పాడిన' చందంగా ఇంజినీర్ల కమిటీ ఏర్పాటుకు ఆదేశించి, ఆడిటోరియం నుంచి సెలవు తీసుకున్నారు. ఇక, విద్యార్థుల అభిప్రాయాలకు కనీసం చోటు కల్పించని ఉన్నతస్థాయి కమిటీ (కేకే కమిటీ) రూపొందించిన ప్రణాళికల కాగితాలను చేబూని రేవంత్ 2వ పర్యాయం 'తెలంగాణ రైజింగ్ ఉత్సవాల' పేరుతో వర్సిటీలో కాలుమోపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం 'హస్త'గతం చేసుకోవడంలో విద్యార్థులు, నిరుద్యోగుల మద్దతే అత్యంత కీలకమైనది. అయితే, వర్సిటీల అభివ ృద్ధికి గత 2024-25 వార్షిక బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయించి రేవంత్ సర్కార్ మొదట్లోనే మొండి'చేయి' చూపింది. ఓయూలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఐక్యంగా శాంతియుత పద్ధతుల్లో పలుమార్లు నిరసనలు తెలిపాయి. ఈ సందరరేలోనే గతంలో ఎన్నడూ లేనివిధంగా వర్సిటీ అధికారులు నిషేధాజ్ఞలతో కూడిన ఓ సర్క్యులర్‌ను విడుదల చేశారు. వర్సిటీ ప్రాంగణాల్లో నిరసనలు, నినాదాలు, ఆందోళనలు నిషేధం.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయనే హెచ్చరికను ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఇది ఆర్టికల్ 19 ప్రకారం రాజ్యాంగం కల్పించిన భావవ్యక్తీకరణ హక్కును కాలరాయడమే కదా? 'ప్రజాస్వామ్య పునరుద్ధరణ' తమ 7వ గ్యారెంటీగా ప్రకటించుకున్న రేవంత్‌రెడ్డి.. వర్సిటీలో నిషేధాజ్ఞలపై ఇప్పుడు స్పందించాలి. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనల ప్రకారం ప్రతి డిపార్ట్‌మెంట్‌లో నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, ఒక ప్రొఫెసర్ పోస్టు ఉండాలి. కానీ, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మహిళా (చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం) వర్సిటీతో కలుపుకొని మొత్తం 12 వర్సిటీల్లో 70 శాతం బోధనా సిబ్బందితో పాటు బోధనేతర సిబ్బంది పోస్టులు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి.

# గ్రామ సేవకురాలిగా పని చేస్తా

బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి

మన ఊరి ప్రగతి కోసం వచ్చాను

మీ ఇంటి మనిషిగా మసులుకుంటాను

గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

ద్యాచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి

బోయిని అనిత యాదయ్య





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పాలకురాలిగా కాకుండా గ్రామ సేవకురాలిగా పనిచేస్తానని ద్యాచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బోయిని అనిత యాదయ్య అన్నారు. బోయిని అనిత యాదయ్య ను బలపరుస్తూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోగల ద్యాచారం గ్రామంలో గడపగడపకు తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నేను అధికారం కోసం రాలేదు. మీ ఇంటి మనిషిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. మన ఊరి ప్రగతి లక్ష్యంగా కృషి చేసేందుకు నాకు ఒక్క అవకాశం కల్పించాలని ఓటరు దేవుళ్ళను వేడుకున్నారు. నా బలం బలగం మీరేనని ఆమె ఓటర్ల మెప్పు పొందేందుకు కృషి చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. నన్ను గ్రామ సర్పంచిగా ఆశీర్వదిస్తే గ్రామంలో బీసీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ, పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు, వీధి దీపాలు, త్రాగేందుకు మంచినీళ్ల సౌకర్యం కల్పిస్తానని అన్నారు.

# సర్పన్ పల్లి గ్రామ అభివృద్ధే లక్ష్యం

కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

పదవి కాంక్షతో రావట్లేదు ఊరి అభివృద్ధి కోసం వస్తున్నా

అధికారం చలాయించడానికి రావడం లేదు

మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నా

సర్పన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి శైజాది బేగం అయూబ్ ఖాన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** సర్పన్ పల్లి గ్రామం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి శైజాది బేగం అయూబ్ ఖాన్ అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె వేడుకున్నారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోగల సర్పన్ పల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు. నేను పదవి కోసం రావడం లేదని మన ఊరి ప్రగతి కోసం వస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. అధికారం చెలాయించడానికి నేను రావడం లేదని మీ ఇంటి సేవకురాలిగా వస్తున్నానని ఆమె తెలిపారు. మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నానని ఆమె చెప్పారు. నన్ను గెలిపిస్తే సర్పంచును అవుతానని ఆమె వెల్లడించారు. కానీ ఎల్లప్పుడూ మీ మనిషిగానే మసులుకుంటానని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని గ్రామాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసేందుకు రాత్రింబగళు కష్టపడతానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# పదవి కోసం రాలేదు మన ఊరి ప్రగతి కోసం వచ్చాను ఉంగరం గుర్తుకు ఓటు వేయండి

పాలకుడిగా కాదు మీ ఇంటి సేవకుడిగా పనిచేస్తా

నా బలం బలగం మీ నమ్మకం మన ఊరు అభివృద్ధి

అధికారం చలాయించడానికి కాదు మీ ఆత్మీయత అనురాగాల కోసం వచ్చాను

సర్పన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావలి మల్లేశం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని సర్పన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావలి మల్లేశం అన్నారు. పదవి కోసం ఎన్నికల్లో పోటీ చేయడం లేదని మన ఊరి ప్రగతి కోసం పోటీ చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోగల సర్పన్ పల్లి గ్రామానికి చెందిన కావలి మల్లేశం గడపగడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారం చలాయించడానికి రావడం లేదని మన ఊరి ప్రగతి కోసం వస్తున్నానని స్పష్టం చేశారు. నా బలం బలగం మీ నమ్మకమే నా లక్ష్యంగా ఊరిని అభివృద్ధి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పాలకుడిగా కాకుండా మీ ఇంటి సేవకునిగా పనిచేయడానికి వచ్చానని ఆయన తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పరుచుటకు నాకు మరొక్క అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ప్రచార కార్యక్రమంలో అస్లాం ఖాన్ మాణిక్ రెడ్డి రామ్ రెడ్డి సలావుద్దీన్ రఫీయొద్దీన్ కిష్టయ్య వార్డు మెంబర్లు మొహమ్మద్ జమీల్ అలీముద్దీన్ ప్రభాకర్ ఫయ్యూం జయలక్ష్మి అమృత మాలన్ బి ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దయ్య కుటుంబానికి న్యాయం చేయాలంటూ రాస్తారోకో





**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలంలోని పొనుగోడు బంకు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జలగం సిద్దయ్య కుటుంబానికి న్యాయం చేయాలంటూ అప్పన్నపేట గ్రామస్తులు బుధవారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో కోదాడ మిర్యాలగూడ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టి గంటల పాటు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సిద్దయ్య మృతదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి ప్రధాన రహదారిపై బీష్మించుకుని గ్రామస్తులు కూర్చోవడంతో ఇరువైపులా వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. గంటసేపు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సిద్దయ్య కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మృతుడి బంధువులు డిమాండ్ చేశారు. గంటల పాటు సాగిన రాస్తారోకో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు సర్ది చెప్పడంతో చివరకు ఉపసంహరించుకున్నారు.

# గ్రామ అభివృద్ధి ముఖ్యం

ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి

మన ఊరి ప్రగతి కోసం వచ్చాను

మీ ఇంటి మనిషిగా మసులుకుంటాను

రాళ్ల చిట్టం పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ ఇజాస్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పాలకుడిగా కాకుండా గ్రామ సేవకునిగా పనిచేస్తానని రాళ్ల చిట్టంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ ఇజాస్ అన్నారు. చిట్టంపల్లి గ్రామ ప్రజలు మహమ్మద్ ఇజాస్ ను బలపరుస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోగల రాళ్ల చిట్టంపల్లి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నేను అధికారం కోసం రాలేదు. మీ ఇంటి మనిషిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. మన ఊరి ప్రగతి లక్ష్యంగా కృషి చేసేందుకు నాకు ఒక్క అవకాశం కల్పించాలని ఓటరు దేవుళ్ళను వేడుకున్నారు. నా బలం బలగం మీరేనని ఓటర్ల మెప్పు పొందేందుకు కృషి చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. నన్ను గ్రామ సర్పంచిగా ఆశీర్వదిస్తే గ్రామంలో సి సి రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ, పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు, వీధి దీపాలు, త్రాగేందుకు మంచినీళ్ల సౌకర్యం కల్పిస్తానని అన్నారు. స్పీకర్ సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, నూతన రేషన్ కార్డులను అందిస్తానని అన్నారు.

# ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

ఉంగరం గుర్తుకు ఓటు వేయండి

పాలకుడిగా కాదు మీ ఇంటి సేవకుడిగా పనిచేస్తా

అధికారం చలాయించడానికి కాదు మీ ఆత్మీయత అనురాగాల కోసం వచ్చాను

నారాయణ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావలి జ్యోతి నరేష్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని నారాయణపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావలి జ్యోతి నరేష్ అన్నారు. పదవి కోసం ఎన్నికల్లో పోటీ చేయడం లేదని మన ఊరి ప్రగతి కోసం పోటీ చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోగల నారాయణపూర్ గ్రామానికి చెందిన కావలి జ్యోతి నరేష్ గడపగడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారం చలాయించడానికి రావడం లేదని మన ఊరి ప్రగతి కోసం వస్తున్నానని స్పష్టం చేశారు. నా బలం బలగం మీ నమ్మకమే నా లక్ష్యంగా ఊరిని అభివృద్ధి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పాలకుడిగా కాకుండా మీ ఇంటి సేవకునిగా పనిచేయడానికి వచ్చానని ఆయన తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పరుచుటకు నాకు మరొక్క అవకాశం కల్పించాలని ఆయన కోరారు. రాజకీయాలలో యువతకు అవకాశం కల్పించాలని అన్నారు. గ్రామానికి సేవ చేయాలనే దృఢ సంకల్పంతో సర్పంచ్ అభ్యర్థిగా ఉన్నానని అన్నారు. నారాయణపూర్ గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

మన ఊరిని అభివృద్ధి కోసం కృషి చేస్తా

మూలమాడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి జిన్నారం విజయ యాదయ్య



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధిని సాధించేందుకు నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని మూలమాడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి జిన్నారం విజయ యాదయ్య అన్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బుధవారం మూలమాడ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మన ఊరిని అభివృద్ధి చేసేందుకు నాకు ఒక్క అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నా బలం నా బలగం ఓటరు దేవుల్లేనని స్పష్టం చేశారు. గెలిస్తే సర్పంచ్ అవుతానని అన్నారు. కానీ మీ ఇంటి మనిషిగా ఎల్లప్పుడూ నమ్మకంగా ఉంటానని విశ్వాసం వ్యక్తం చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు ఇప్పిస్తానని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లను వేయిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న పెద్ద కాలువ నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు.

# పెండ్లిమడుగు గ్రామ అభివృద్ధే లక్ష్యం

కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

అధికారం చలాయించడానికి రావడం లేదు

మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నా

పెండ్లిమడుగు గ్రామ సర్పంచ్ అభ్యర్థి పెద్ద సంతోష బుచ్చయ్య



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పెండ్లి మడుగు గ్రామం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి పెద్ద సంతోష బుచ్చయ్య అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె వేడుకున్నారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోగల పెండ్లిమడుగు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు. నేను పదవి కోసం రావడం లేదని మన ఊరి ప్రగతి కోసం వస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. అధికారం చెలాయించడానికి నేను రావడం లేదని మీ ఇంటి సేవకురాలిగా వస్తున్నానని ఆమె తెలిపారు. మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నానని ఆమె చెప్పారు. నన్ను గెలిపిస్తే సర్పంచును అవుతానని ఆమె వెల్లడించారు. కానీ ఎల్లప్పుడూ మీ మనిషిగానే మసులుకుంటానని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని గ్రామాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసేందుకు రాత్రింబగళ్లు కష్టపడతానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. నన్ను సర్పంచ్ ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అన్నారు.

# ఎన్నికల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జిల్లాలో జరగబోయే మొదటి దశ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడడానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పౌరులందరూ ఎటువంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో రౌడీ షీటర్లు, సస్పెక్ట్‌లు, ట్రబుల్ మంగర్‌లందరినీ ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగింది. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, లైసెన్స్ పొందిన తుపాకులు, ఇతర ఆయుధాలను పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేసుకునే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు, ప్రభుత్వ ఆస్తులకు, లేదా సాధారణ ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగించినా, భయభ్రాంతులకు గురిచేసినా, చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. అంతేకాకుండా ఎన్నికలలో అలజడులు సృష్టించాలనే ప్రయత్నం చేసినా, సామాజిక మాధ్యమాలలో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ కూడా ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, పోలింగ్ బూత్‌లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్‌లు, కెమెరాలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లడం లేదా వాటితో ఫోటోలు, వీడియోలు చిత్రీకరించడం పూర్తిగా నిషేధం అని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు ఎటువంటి అనుమానాలు, ఇబ్బందులు లేకుండా ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పోలీస్ అధికారులకు సంపూర్ణంగా సహకరించాలని ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపినారు. ఎక్కడైనా అలజడులు లేదా అవాంఛనీయ సంఘటనలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు గమనిస్తే, వెంటనే తమ పరిధిలోని పోలీస్ అధికారులకు లేదా కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని ఎస్పీ కోరారు.

# తాజామాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక!

చేరిక అయిన వారిని అభినందించిన మాజీ సర్పంచ్ పబ్బ రమేష్ గుప్తా!!





**అక్షర విజేత, శివంపేట :** పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గణ విజయం సాధించడం ఖాయమని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేశం తో పాటు కాముని నాగేష్ బీజేపీ పార్టీ మండల సీనియర్ నాయకులు నారాయణ గారి వినోద్ జంగం నాగేష్ కాంగ్రెస్ పార్టీ నుండి తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరారు. చేరిన నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ సర్పంచ్ పబ్బ రమేష్ గుప్తా చేరిక అయిన వారిని అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పబ్బ రమేష్ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బ రమేష్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ రాజిపేట పద్మ వెంకటేశ్వర్,గ్రామ బి ఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్,మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు మరియు పబ్బ మహేష్ గుప్తా యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.



**అక్షర విజేత ఖమ్మం:-** ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు ఓటరు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఇతర 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.

1) ఆధార్ కార్డు
2) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు
3) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్
4) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు
5) డ్రైవింగ్ లైసెన్స్
6) పాన్ కార్డ్
7) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు
8) ఇండియన్ పాస్పోర్ట్
9) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్
10) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు
11) ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు
12) దివ్యాంగుల గుర్తింపు కార్డు
13) పట్టాదార్ పాస్ పుస్తకం
14) రేషన్ కార్డు
15) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం
16) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్
17) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్. స్మార్ట్ కార్డు
18) ఏంపీ లకు జారీ చేయబడిన గుర్తింపు కార్డు

పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ అన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు.

# పీలారం గ్రామం అభివృద్ధే లక్ష్యం







కత్తెర గుర్తుకు ఓటు వేయండి

పదవి కాంక్షతో రావట్లేదు ఊరి అభివృద్ధి కోసం వస్తున్నా

అధికారం చలాయించడానికి రావడం లేదు

మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నా

పీలారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల లక్ష్మారెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పీలారం గ్రామం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల లక్ష్మారెడ్డి అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన వేడుకున్నారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోగల పీలారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. నేను పదవి కోసం రావడం లేదని మన ఊరి ప్రగతి కోసం వస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. అధికారం చెలాయించడానికి నేను రావడం లేదని మీ ఇంటి సేవకునిగా వస్తున్నానని ఆయన తెలిపారు. మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నానని ఆయన చెప్పారు. నన్ను గెలిపిస్తే సర్పంచును అవుతానని ఆయన వెల్లడించారు. కానీ ఎల్లప్పుడూ మీ మనిషిగానే మసులుకుంటానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



లక్ష్యాన్ని నిర్దేశించుకుని గ్రామాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసేందుకు రాత్రింబగళ్లు కష్టపడతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

పోలింగ్ సరళి పరిశీలన కొరకు కలెక్టరేట్ లో 7 స్క్రీన్లు ఏర్పాటు.

360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు.

సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:** గ్రామ పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేస్తున్న వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను బుధవారం పరిశీలించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు 7 మండలాలకు సంబంధించి జరుగుతున్నాయని, వీటిలో మొత్తం 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 1006 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టామని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళీ పర్యవేక్షించేందుకు మండలానికి ఒకటి చొప్పున కలెక్టరేట్ లో మానిటరింగ్ సెల్ లో 7 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటీ విడత పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ తో పాటు సాధారణ పరిశీలకులు ఇతర ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలించి, సజావు ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చివరిసారి క్రాస్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత



అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు హనుమా చారి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధరావత్ అనురాధ ఏకగ్రీవంమల్లి బాబు యాదవ్







**అక్షర విజేత కామేపల్లి:-** కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వర్గాల కతీతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అందరూ ఏకతాటిపైకి వచ్చి ఏకగ్రీవంగా చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని ధరావత్ అనురాధ ను గెలిపించడానికి నామినేషన్ల తదనంతరం జరిగిన పరిణామ క్రమంలో రెబల్స్ భానోత్ నరసింహ నాయక్ దారావతులాలు, వార్డు మెంబర్లను ను ఏకతాటిపైకి తీసుకువచ్చి పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా ధరావత్ అనురాధ ను ఏకగ్రీవం చేసుకున్నారు . కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు 48 వార్డు సభ్యులు బరిలో ఉండటంతో అయోమయం నెలకొన్నది జిల్లా కాంగ్రెస్ నాయకులు కామేపల్లి మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, మద్దినేని రమేష్ బాబు తదితరులు కృషి చేశారు. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి రెబల్ గా నామినేషన్ వేసిన నరసింహ నాయక్ ను ఒప్పించడం జరిగిందని, 12 వార్డులలో కూడా ఒక అభ్యర్థి మాత్రమే ఉండేటట్లుగా చేయడం జరిగిందని, పార్టీ గీత దాటితే ఎవరికైనా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ ఒక కుటుంబం లాంటిదని, కుటుంబంలో చిన్న సమస్యలు వస్తేనే



పరిష్కరించుకోలేమని, అలాంటిది ఒక జాతీయ పార్టీలో గ్రామస్థాయిలో పరిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందని హర్షం ప్రకటించారు.గ్రామం అంతా ఏకత్రాటిపైకి రావడంప్రత్యర్థి బలహీనమైన అభ్యర్థి కావడం కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. సమావేశం అనంతరం జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అని ముక్తకంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, ధనియాకుల మాధవరావు జక్కంపూడి వెంకటేశ్వర్లు తోటకూరి భద్రయ్య, ధరావత్ లాలు, దొడ్డ పరమేష్, చల్ల స్వాతి, మేకల మల్లికార్జునరావు, బోడ శ్రీను,గుగులోత్ బావ్ సింగ్,బానోత్ స్వర్ణకుమారి, కొమ్మినేని శ్రీనివాసరావు, షేక్ రబ్బానీ పాషా మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, షేక్ మీరంబి బాదావత్ రాజి, భూక్యా అరుణ, బానోత్ రామచంద్రు, మరియు తదితర ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# దుండిగల్ తాండా-2 సిసి రహదారి పనులకు ఎమ్మెల్యే వివేకానంద్ శంకుస్థాపన





**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని దుండిగల్ తాండా%-%2లో సుమారు ?2 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ప్రధాన సిసి రహదారి నిర్మాణ పనులకు శనివారం బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, ప్రతి కాలనీకి మౌలిక వసతులు అందించాలన్నది తమ ధ్యేయం అని తెలిపారు. అంతకు ముందు దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ కుమారుడు కన్నె స్వామి జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప ఒకటో మహా పడిపూజలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, శంకర్ నాయక్, జక్కుల కృష్ణ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నాయకులు భీమ్ సింగ్ నాయక్, జగన్ నాయక్, రవీందర్ నాయక్, ప్రవీణ్ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తా

పెద్ద ఎక్లార గ్రామ సర్పంచ్ అభ్యర్థి పండిత్ రావ్ పటేల్



**అక్షర విజేత బిచ్కుంద :** ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లార సర్పంచ్ అభ్యర్థి పండిత్ రావ్ పటేల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యలపై ప్రతివారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని, ప్రభుత్వ పాఠశాలకు బలోపేతానికి కృషి చేస్తానని, గ్రామంలో గొడవలకు తావు లేకుండా శాంతియుత కమిటీ ఏర్పాటు చేస్తానని, ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తానని, అర్హులైన అందరికీ ఆసరా పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటానని, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు. నేను గెలిచిన ఐదు సంవత్సరాల కాల పరిమితిలో నా సొంత ఖర్చులతో గ్రామంలో ఉన్న ప్రతి ఆడబిడ్డ పెళ్లికి పదివేల రూపాయలు ఇస్తానని, ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి పది వేల రూపాయలు ఇస్తానని, అనివార్య కారణాల వల్ల మరణించిన వ్యక్తి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తానని, మరణించిన శవాన్ని భద్రపరిచేందుకు ఉచితంగా బాడీ ఫ్రీజర్ అందజేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన ప్రిసైడింగ్ అధికారుల సస్పెండ్

వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన ప్రిసైడింగ్ అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం దాల్తాబాద్ మండలానికి చెందిన గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులుగా నియమించడం జరిగింది. వీరు విధుల్లో బాధ్యతారహితంగా నిర్లక్ష్యం వహించి విధులకు గైర్హాజరు అయినందున జిల్లా కలెక్టర్ వీరిని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. 1. వంగరి అఖిల్ 2.తస్వీర్ ఫాతిమా 3.రాజశేఖర్ 4. నాటికరూ నీలప్ప 5.తలారి పద్మమ్మ 6. కే .మౌనిక 7.విజయలక్ష్మి 8. కాల్ కొండి గోపి సాయి 9. పానుగంటి శారద 10.ఎండి ఆయుబ్ పాష 11. సిందే శ్రీనివాస రమేష్ 12. ఎక్కెల్లి భీమయ్య 13. సబీహ సుల్తానా 14 ఇస్రా జాబిన్ లను ఎన్నికల విదు లకు గైరహజరు అయినందున వీరిని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారి చేసారు.

# ఆదరించి కత్తెర గుర్తుకు ఓటు వేస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తా.!

## ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్వర్!!





**అక్షర విజేత,శివంపేట :** ఈనెల 17వ తేదీన జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన శివంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాజిపేట వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం శివంపేటలో ఇంటింటా ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని గ్రామ సర్పంచ్ గా ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని ఓటర్ మహాశయులకు ఇంటింటా ప్రచారంలో విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బాసంపల్లిరామా గౌడ్, సర్పంచ్ అభ్యర్థి రాజి పేట వెంకటేశ్వర్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎదులాపూర్ లో ఆరు వార్డులు ఏకగ్రీవం.!

## అభినందించిన తాజా మాజీ ఎంపీపీ కల్లూరిహరికృష్ణ!!



**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ఎదులాపూర్ గ్రామంలో 8 వార్డులకు ఆరు వార్డులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఒకటవ వార్డ్ మెంబర్ గోస్కే సాయిలు, రెండో వార్డ్ మెంబర్ పులగం నవ్య, మూడవ వార్డు మెంబర్ మేకల యాదిరెడ్డి, నాల్గవ వార్డు మెంబర్ చింతకాయల కృష్ణ, ఆరవ వార్డు మెంబర్ పైనము నర్సింహులు, ఎనిమిది వార్డు మెంబర్ కల్లూరి సహదేవ్, 6 మంది వార్డు సభ్యులకు ఎలక్షన్ అధికారి పత్రాలు అందజేశారు. మిగతా రెండు వార్డులకు మరియు సర్పంచ్ అభ్యర్థులకు ఎలక్షన్లు ఉంటాయని అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులను మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎదులాపూర్ సర్పంచ్ అభ్యర్థి కల్లూరి హనుమంతరావు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సు






**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి :** మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల కుమార్ వాడి, లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ మాట్లాడుతూ. ప్రతి మనిషికి రాజ్యాంగము హక్కులను ప్రసాదించిందని ఇలాంటి హక్కులను కాపాడుకోవడానికి చట్టాలు చేయబడ్డాయని కావున ప్రతి విద్యార్థి తన యొక్క హక్కులను కాపాడుకోవడం కోసం చట్టాలపై అవగాహన పెంచుకోవలసిన బాధ్యత ఉందని తెలిపారు,కష్టపడి చదువుకొని వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించి ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు గాని తెలియజేయాలని కోరారు, ఎటువంటి చట్టపరమైన సమస్య అయినా 15100 కు కాల్ చేసి న్యాయపరమైన సలహా పొందవచ్చు అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ గారితో పాటు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కత్తెర గుర్తుకు ఓటెయ్యండి సనత్ ను గెలిపించండి

## ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి.



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** అలియాబాద్ గ్రామ సర్పంచ్ గా శాతరాశి సనత్ కుమార్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పరకాల మాజీ ఏఎంసీ చైర్మన్ బండి సారంగపాణి గ్రామ ప్రజలను కోరారు. బుధవారం అలియాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి సనత్ కుమార్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజల కోసం పనిచేస్తున్న సనత్ కుమార్ లాంటి నాయకుడు సర్పంచిగా ఉంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, పరకాల పట్టణ ఉపాధ్యక్షుడు దుంపటి నాగరాజు, బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు అడప రామన్న, చందుపట్ల సుజాత సాయి తిరుపరెడ్డి, దామర మొగిలి, శనిగిరపు రజనీ నవీన్ , నాయకులు పంచగిరి శ్రీనివాస్, హమీద్ రాజా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల పోలింగ్ విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



## క్షేత్రస్థాయిలో ఎన్నికల మెటీరియల్ ను పరిశీలించిన కలెక్టర్

## సజావుగా ఎన్నికల నిర్వహణ

## జిల్లా ఎన్నికల అధికారి- కలెక్టర్ రాహుల్ రాజ్

**అక్షరవిజేత,పాపన్నపేట :** నేడు జరిగే మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగావ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. పాపన్నపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, తహసిల్దార్ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందితో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణీ ని పరిశీలించారు. ముందుగా పాపన్నపేట మండలంలో లోని జడ్పీ పాఠశాలలో ఏర్పాటుచేసిన



డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని చెక్ చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ లతో మాట్లాడి పలు సూచనలు చేసారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారి గా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్త గా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలి పారు. డిస్ట్రి బ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజ నం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా



చూడాలన్నారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయేదారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో మొదటి విడత స్థానిక ఎన్నికలలో 160 గ్రామ పంచాయతీలు ఉండగా , 16 గ్రామ పంచాయతీలు సర్పంచలు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన 144 గ్రామ పంచాయతీలకు గాను 411 మంది సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారన్నారు. 1402 వార్డులకు గాను , 332 ఏకగ్రీవంగా అవ్వగా, పాపన్నపేట మండలంలోని అరికెల గ్రామంలో రెండు వార్డులకు ఎలాంటి నామినేషన్లు రాలేదని తెలిపారు. 1068 వార్డులకు గాను 2426 మంది వార్డు సభ్యులు బరిలో ఉన్నారని తెలియజేశారు. ఆరు మండలాలకు గాను 1292 పోలింగ్ కేంద్రాలు, 14 21 పిఓ లు, 1529 ఓపిఓలు, 155 మంది రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు




## అడిషనల్ డీసీపీ లా అర్డర్

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం.

**అక్షర విజేత ఖమ్మం:-** గురువారం జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా %ు%అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు రఘునాధపాలెం మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ బందోబస్తు, రూట్ మొబైల్ బందోబస్త్, పోలింగ్ స్టేషన్ బందోబస్త్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా



ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా ఏర్పాటు చేసిన బందోబస్త్ నేపథ్యంలో పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాద్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికల బందోబస్త్ ను విజయవంతం చేయాలని సూచించారు.

**శాంతి భద్రతల దృశ్య**

ఎన్నికల ఫలితాలు వెల్లడించిన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, టౌన్ ఏసీపీ రమణమూర్తి,





సిఐ ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..

**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కౌడ మహేష్ కురుమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నటువంటి గ్రామ పంచాయతీ ఎన్నికలల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ,గ్రామంలోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని,మీకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ పేద,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనునిత్యం పరితపించే ప్రజా నాయకులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలుపుతూలి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు.గత 10 యేండ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ఏ గ్రామాల్లో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు.అలాగే రైతులు పండించిన వరి ధాన్యం కటింగ్ చేసి జూలపల్లి మండల రైతులను మోసం చేసిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వనిది,వారి నాయకులది అని విమర్శించారు.అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు,సంక్షేమ



పథకాల పట్ల,ప్రజలు సంతోషంగా ఉన్నారని అలాగే పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కానీ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం,ఉచిత కరెంట్, సన్న బియ్యం, సన్న వడ్లపై బోనస్,కటింగ్ లేకుండా వడ్ల కొనుగోలు,రెండు లక్షల రుణమాఫీ,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు వీటితో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు.ప్రజా ప్రభుత్వం రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలిచి,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ గ్రామ పంచాయతీ ఓటర్లను కోరుతూ మన కాంగ్రెస్ ప్రభుత్వమే ఇప్పుడు అధికారంలో ఉంది కాబట్టి,ఈ మూడు సంవత్సరాల పాటు గ్రామ పంచాయతీల కోసం ఎక్కువ నిధులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మంజూరు చేయించుకోగలుగుతారని ఆశిస్తూ ఈ నెల 11,14,17వ తేదిలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలల్లో దయచేసి మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు కేటాయించిన గుర్తులపై ఓటు వేయగలరని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ప్రార్థిస్తున్నారు.

# వంద శాతం ఓటింగ్ లక్ష్యం వివిధ రకాల 18 కార్డులను చూపించి ఓటు హక్కు వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**అక్షరవిజేత,పాపన్నపేట :** ఓటరు గుర్తింపు కార్డు (ఓటరు ఐడి) ఒక్కటే ప్రధానం కాదని... ఎన్నికల సంఘం సూచించిన వివిధ రకాల 18 కార్డులను చూపించి కూడా.. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈసారి ఎన్నికల్లో వంద శాతం ఓటింగ్ లక్ష్యమన్నారు. నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

18 రకాల గుర్తింపు కార్డుల వివరాలను వివరించారు.

1. UIDAI ఆధార్ కార్డు
భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఇచ్చిన ఆధార్.

2. పీహెచ్ఈచ్ (PHC) ఫోటో
ఫోటో ఐడెంటిటీగా ఉపయోగించవచ్చు.

3. డ్రైవింగ్ లైసెన్స్

4. రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు
వీటిలో ఉద్యోగులకు జారీ చేసిన ఐడెంటిటీ కార్డులు.

5. బ్యాంకులు కోఆపరేటివ్ సంస్థలు%-% ఉద్యోగులకు ఇచ్చే ఫోటో సహిత ఐడెంటిటీ కార్డులు.

6. ఆరోగ్య పథకం (హెల్త్ కార్డు)
ప్రభుత్వ ఆరోగ్య పథకాల కింద జారీ చేసిన కార్డులు.

7. జాతీయ జనాభా నమోదు
భారత రెజిస్ట్రార్ జనరల్ చేసిన ఐడెంటిటీ పత్రాలు.

8. ఉపాధి హామీలో పనిచేసే కార్మికులకు ఇచ్చే కార్డు.

9) కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసినటువంటి ఫోటోతో కూడిన ఆరోగ్య బీమా పథకం కార్డు (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి)

10) మాజీ సైనికోద్యోగుల పింఛను పుస్తకం/పింఛను చెల్లింపు



ఉత్తర్వు, మాజీ సైనికోద్యోగుల వితంతు/వారిపై ఆధారపడినటువంటి వారి చెందిన ధృవపత్రాలు, వృద్ధుల పింఛను ఉత్తరువు, ఫోటోతో కూడిన వితంతు పింఛను ఉత్తరువులు వంటి ఫోటోతో కూడిన పింఛను పత్రాలు, (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి)

11) ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ లకు శాసన సభశాసన మండలి సచివాలయం జారీ చేసినటువంటి ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు.

12) ఫోటోతో కూడిన రేషను కార్డు (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి)

13)ప్రాధికారమివ్వబడినటువంటి అధికారిచే జారీచేసినటువంటి ఫోటోతో కూడిన ఎస్.సి.ఎస్.టి/బి.సి ధృవపత్రం. (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి)

14) ఫోటోతో కూడిన స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డు,

15) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్సు (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి)

16) ఫోటోతో కూడిన వికలాంగ ధృవపత్రం (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి)

17) పార్లమెంటు సభ్యులకు లోక్సభ/రాజ్యసభ సచివాలయం జారీచేసిన ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు.

18) ఫోటోతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి)వీటితో పాటు ఆన్లైన్ లో కూడా tsec. gov.in అనే వెబ్ సైట్ నుండి కూడా ఓటరు స్లిప్ ని డౌన్లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా ప్రారంభమయిన ఖమ్మం బాలోత్సవం- 2025








**అక్షర విజేత ఖమ్మం:-** స్థానికఖమ్మం మంచికంటి ఫంక్షన్ హాల్ నందు నేటి ఉదయం 10 గంటలకు నుండి శుక్రవారం అనగా 12 /12/2025 సాయంత్రం 6 గంటల వరకు మూడు రోజులపాటు ఖమ్మం నగర బాలోత్సవంను చాలా ఘనంగా ప్రారంభించటం జరిగింది. ముందుగా జాతీయ జెండా మరియు బాలోత్సవం జెండాను బోడేపూడి విజ్ఞాన కేంద్రం జనరల్ మేనేజర్ మరియు బాలోత్సవం కన్వీనర్ వై శ్రీనివాసరావు, తుమ్మల వెంకట్రావు ఆవిష్కరించారు. అనంతర ప్రారంభం సందర్భంగా రిబ్బన్ కటింగ్ బాలోత్సవం నిర్వాహకురాలు కానూరి హిమబిందు చేసారు.. బోడేపూడి విజ్ఞాన కేంద్రం, టి పి ఎస్ కె, ఆల్ పెన్షనర్స్, జె వి వి మరియు ఎస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో ఖమ్మం నగర బాలోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది.. నగర నలుమూలల నుండి వివిధ విద్యా సంస్థల బాల-బాలికలు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో బాలోత్సవం కన్వీనర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజుల పాటు జరగుతున్న ఈ కార్యక్రమంకు విశేష ఆదరణ లభించిందని, ఈ కార్యక్రమం నుంచి జయప్రదం చేయడానికి బాలోత్సవ నిర్వాహక బృందం చాల కృషి చేసారని అదే విధంగా వివిధ ప్రభుత్వ మరియు ప్రయివేటు విద్యా సంస్థలు తమ తమ స్టూడెంట్స్ ని పంపించి జరగబోయే అన్ని కార్యక్రమాలలో భాగస్వామ్యం చేసినందుకు అభినందనలు తెలియచేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ మెంబర్స్ కె హిమబిందు, సామినేని నాగేశ్వరరావు, జనార్ధన్ స్వామి, వాసిరెడ్డి వీరభద్రం,ఎస్ కె అఫ్జల్,ఎన్ గోవిందరావు,వై మధు సూదన్ రావు,ఎమ్ సుబ్బారావు,ఎస్ కె జానీ,వివి లక్ష్మీ నారాయణ, వై రవికుమార్, జి శ్రీదేవి, మైహన్, కళ్యాణం నాగేశ్వరరావు, సీత, విజయలక్ష్మి, ప్రమీల, మల్లిక, రామారావు, పారుపల్లి అరుణ, విప్లవ్, బండారు రమేష్ ,తాతా రాఘవయ్య,భాష్కర్ రావు,రామ శేఖరం,పుచ్చకాయల వెంకటేశ్వరరావు, కె రాములమ్మ,మచ్చా సూర్యం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు న్యాయ నిర్ణేతలుగా ఆయా సబ్జెక్ట్స్ కు సంబంధించిన నిపుణులు వ్యవహారించారు.

# "డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ ఆధునిక "మోసగాళ్ల కొత్త వ్యూహాం.?

## ఏసి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి హనుమంతు



**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి :** ంటర్నెట్ విస్తరణతో మన జీవితం డిజిటల్‌గా మారింది. ఈ మార్పులో మంచి అవకాశాలు ఉన్నప్పటికీ, మోసగాళ్లకు కూడా కొత్త అవకాశాలు లభించాయి. వాటిలో ఇటీవల అత్యధికంగా పెరిగిన మోసం డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్. ఇది ముఖ్యంగా భయపెట్టి డబ్బు లేదా సమాచారాన్ని దోచుకునే రకమైన స్కామ్ డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ అంటే ఏమిటి? డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్‌లో మోసగాళ్లు పోలీస్, సీబీఐ, సైబర్ క్రైమ్, ట్రాన్స్‌పోర్ట్, డిపార్ట్‌మెంట్, ఇన్కమ్ ట్యాక్స్, లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ ప్రతినిధులుగా నటిస్తారు.

**వారికి ప్రధాన ఉద్దేశ్యం:**

భయాన్ని సృష్టించడం, బాధితుడిని ఒత్తిడికి గురిచేయడం, తక్షణ చర్య పేరుతో డబ్బు వసూలు చేయడం. వాళ్లు తరచుగా ఇలాంటి మాటలతో బాధితుడిని భయపెడతారు. మీ ఆధార్ నెంబర్‌తో మాదక ద్రవ్యాల కేసు నమోదైంది, మీ బ్యాంక్ ఖాతా మనీ లాండరింగ్‌లో ఉపయోగించబడింది. కొటేషన్ వారెంట్ మీ పేరుతో ఇష్యూ అయింది. పోలీస్ రిమాండ్‌కు పంపే ముందుగా మీ ఖాతా వెరిఫికేషన్ అవసరం.

**ఇవి అన్నీ పూర్తిగా నకిలీ నాటకాలు..**

డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ ఎలా జరుగుతుంది? దశలవారీగా వివరణ: అజ్ఞాత ఫోన్ కాల్, మెసేజ్, స్కామర్లు అధికారిక హెల్ప్‌లైన్ నంబర్లలా కనిపించే నంబర్లను ఉపయోగిస్తారు (స్పూఫింగ్ టెక్నాలజీ,

**నేర ఆరోపణలు:**

బాధితుడికి అతని పేరుతో ఒక తీవ్రమైన నేరం జరిగినట్లు చెబుతారు.

**భయపెట్టడం:**

అరెస్ట్, వారెంట్, కోర్టు కేసు, జైలు శిక్ష లాంటివి వెంటనే జరుగుతాయని అంటారు. డబ్బు లేదా డిజిటల్ లాకింగ్ డిమాండ్, అరెస్ట్ తాత్కాలికంగా నిలిపివేయాలంటే, యూపీఐ పేమెంట్, గిఫ్ట్ కార్డ్, వాలెట్ ట్రాన్స్‌ఫర్, బ్యాంక్ వివరాలు అడుగుతారు. వీడియో కాల్‌లో నకిలీ విచారణ: ఇటీవల కేసుల్లో నకిలీ పోలీస్ స్టేషన్ బ్యాక్‌గ్రౌండ్, నకిలీ యూనిఫార్మ్ నకిలీ ఐడీ కార్డులు ఉపయోగిస్తున్నారు. భారతదేశంలో జరిగిన కొన్ని వాస్తవ ఘటనలు

**కేస్ స్టడీ 1: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ 15 లక్షలు నష్టం:**

బెంగళూరులోని ఒక ఐటీ ఉద్యోగికి మీ ఆధార్ నెంబర్‌తో 3 కిలోల డ్రగ్స్ పట్టుబడ్డాయి అని చెప్పి నకిలీ సిబిఐ వీడియో కాల్ చేసి 15 లక్షలు వసూలు చేశారు.

**కేస్ స్టడీ 2:** మహిళా డాక్టర్ 6 లక్షలు దోపిడి.

చెన్నైలో ఒక వైద్య నిపుణురాలిని మనీ లాండరింగ్ కేసులో మీ ఖాతా బ్లాక్ చేయబడుతుంది అని బెదిరించి డబ్బు కోరారు. కేస్ స్టడీ 3 రిటైర్డ్ టీచర్ 2.5 లక్షలు. పోలీస్ స్టేషన్‌కు హాజరుకావలసిన అవసరం ఉందని చెప్పి, ఫిర్యాదు రద్దు, పేరుతో డబ్బు తీసుకున్నారు. డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ ఎందుకు పెరుగుతోంది? ఫోన్ స్పూఫింగ్ టెక్నాలజీ సులభతరం. సమాజంలో అధిక భయం, చట్టానికి అనవసరమైన భయం. డిజిటల్ అవగాహన లోపం.

**వృద్ధులు మరియు మహిళలు సులభ లక్ష్యాలు:**

సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగత డేటా లీక్, భారత ప్రభుత్వ హెచ్చరికలు, పలు రాష్ట్ర పోలీస్ విభాగాలు స్పష్టంగా ప్రకటించాయి. ఏ ప్రభుత్వం కూడా ఫోన్ ద్వారా అరెస్ట్ చేయదు. ఆన్‌లైన్ విచారణ, అనేది అధికారికంగా ఎక్కడా జరగదు. ఏ అధికారి కూడా డబ్బు అడగడు. డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్‌ను ఎలా గుర్తించాలి? మీపై ఏ కేసు ఉన్నా అధికారిక లిఖిత పత్రం వస్తుంది. స్థానిక పోలీస్ స్టేషన్ మాత్రమే సంప్రదిస్తుంది. ప్రభుత్వ అధికారులు ఎప్పుడు గిఫ్ట్ కార్డులు, యూపీఐ పేమెంట్లు, పర్సనల్ ఓటిపి ఇంగ్లీష్, హిందీలో విరుచుకు పడుతూ మాట్లాడటం ఒక సాధారణ మోసం లక్షణం. వెంటనే డబ్బు పంపమని చెప్పడం నకిలీ చర్య. రక్షణ మరియు నివారణ చర్యలు. కాల్‌ను వెంటనే కట్ చేయండి భయపెట్టే అజ్ఞాత కాల్స్‌ను కొనసాగించకండి. 2. 1930 నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయండి. భారతదేశంలో ఇది అత్యంత ప్రభావవంతమైన సేవ. సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి. https://cybercrime.gov.in URL ఇవ్వడం అనుమతించబడింది ఎందుకంటే ఇది భారత ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్, బ్యాంక్‌తో వెంటనే సంప్రదించండి. ప్రతికూల ట్రాన్స్‌ఫర్‌ను బ్లాక్ చేయవచ్చు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం తగ్గించండిపిల్లలకి, వృద్ధులకి అవగాహన కల్పించండి.

**సారాంశం:**

డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ అనేది భయంపైనే దండయాత్ర చేసే మోసం? అలాంటివి ఎప్పుడూ నిజం కావు. చట్టం ఫోన్ ద్వారా పనిచేయదు. భయం పడి వెంటనే చర్యలు తీసుకోవడం కంటే, ఆలోచించి ధృవీకరించడం అత్యవసరం.. ఏసి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్సులతో తరలి వెళ్లిన పోలింగ్ సిబ్బంది







### ఎన్నికలు పారదర్శకంగా స్వేచ్ఛాయుత,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

### ప్రజలు నిర్భయంగా నచ్చిన వారికి ఓట్లు వేయండి - జిల్లా ఎన్నికల అథారిటీ,జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న మొదటి విడత 5 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణములో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయడం జరిగిందని, ప్రజలు తమ అమూల్యమైన ఓటును తమకు నచ్చిన అభ్యర్థికి వేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తలోగ్గకుండ, భయభ్రాంతులకు గురి కాకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు. బుధవారం గోపాల్పేట మండలం, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్పరిశీలించారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీల సర్పంచి స్థానాలు, 119 వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహించేందుకును పోలింగ్ సిబ్బంది మెటీరియల్ తీసుకొని తరలి వెళ్ళారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతులను కలెక్టర్ పరిశీలించారు.ప్రతి పోలింగ్ కేంద్రం ముందు ఫారం 9 లో అభ్యర్థుల పేర్లు వారికి కేటాయించిన గుర్తు పోస్టర్ అతికించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను తీసుకొని కేటాయించిన గ్రామ పంచాయతీకి రూట్ వారిగా బస్సులో తరలి వెళ్ళారు. తహసిల్దార్ తిలక్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి ఆయేషా అంజుం, ఎంపీఓ తదితరులు కలెక్టర్ పాల్గొన్నారు.

# సింగరేణి ఆపరేటర్స్ అండ్ కార్మిక సంఘం లో చేరికలు



**అక్షర విజేత బెల్లంపల్లి :** మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా హెచ్ఎం ఎస్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో సింగరేణి ఆపరేటర్స్ అండ్ కార్మిక సంఘం అధ్యక్షుడు బెడ్డల విజయ్ కుమార్, నాయకులు పుల్లూరి మహేష్ లు హెచ్ఎంఎస్ యూనియన్ లో చేరారు. వారికి యూనియన్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ రియాజ్ అహ్మద్ కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా హెచ్ఎంఎస్ యూనియన్ అధ్యక్షులుగా బెడ్డల విజయ్ కుమార్ ను నియమించారు. ఈ మేరకు రియాజ్ అహ్మద్ నియామక పత్రం అందజేశారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో మందమర్రి లో గెలుపే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ భాద్యత అప్పగించిన రియాజ్ అహమ్మద్ కి, అధ్యకులు సారయ్యకి, సుదర్శన్ కి, ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ కె. హైమావతి





**అక్షరవిజేత, సిద్దిపేట ప్రతినిధి :** మొదటి విడతలో 7 మండలాల్లో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో బుధవారం గజ్వేల్ మండలం సంబంధించి గజ్వేల్ పట్టణంలో ఐఓసి లో, ములుగు మండలం సంబంధించి ములుగు రైతు వేదిక, రాయపోల్ మండలం సంబంధించి జీఎల్ఆర్ గార్డెన్, దౌల్తాబాద్ మండలం తెలంగాణ మెడల్ స్కూల్ లో నిర్వహించిన డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలో మొదటి విడతలో 7 మండలాల్లో ఆయా మండలాల సంబంధించిన పలు కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.పిఓ, ఓపిఓ మీకు అందజేయబడిన పోలింగ్ సామాగ్రిని అన్ని చెక్ చేసుకోవాలని, బ్యాలెట్ పేపర్ లు లెక్కబెట్టుకోవాలని తెలిపారు. బ్యాలెట్ బ్యాక్ ఉపయోగించే ప్రక్రియ గురించి ఎలాంటి సందేశాలు ఉన్నా ఇక్కడే మాస్టర్ ట్రైనర్ లను అడిగి పరిష్కరించుకోవాలి. పోలింగ్ మెటీరియల్ తీసుకుని వివిధ రూట్లలో మీకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు వెళ్ళిన తర్వాత పోలింగ్ స్టేషన్ లో ఫర్నిచర్, బ్యాలెట్ బాక్స్ ఆయా మెటీరియల్ అన్ని అన్ని సెట్ చేసుకోవాలని తెలిపారు. నేడు ఉదయం 6 గంటలకే అన్ని సిద్ధం చేసుకుని మాక్ పోలింగ్ చేసిన తరవాత తప్పనిసరిగా 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని ప్రతి 2 గంటల ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలపాలని ఆదేశించారు. మధ్యాహ్నం 1 వరకు ఓట్లు వేయడానికి ఓటర్లు ఉంటే వారు ఓటు వేసిన తరవాత క్లోజ్ చేసి బ్యాలెట్ బాక్సు కి సీల్ వేయాలి. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. కౌంటింగ్ సెంటర్ లో ఏజెంట్లు, పోలింగ్ సిబ్బంది ఫోన్ కి అనుమతి లేదని కౌంటింగ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా చేశాకే పై అధికారుల అనుమతితో ఫలితాలు రిలీజ్ చెయ్యాలని తెలిపారు. మీకు ఎలాంటి సమస్యలు ఎదురైనా మీకు అందజేయబడిన కరదీపికను చదివి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మీకు అన్ని సౌకర్యాలు ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీ లు సమకూరుస్తారని తెలిపారు.ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిఈఓ ను ఆదేశించారు.స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం ఓటింగ్ కౌంటింగ్ ప్రక్రియ ను విజయవంతం చెయ్యాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో చంద్రకళ, ఆయా మండల ఎంపిడిఓ, తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత డెంటల్ చికిత్స అందించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి :** జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లకు ప్రత్యేక దంత వైద్య క్యాంపుల ద్వారా దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ దంత వైద్యుల బృందాన్ని ఆదేశించారు. కరీంనగర్ కళాభారతిలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు ఏర్పాటుచేసిన ప్రత్యేక దంత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక క్యాంపుల ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దంత సమస్యలు ఎక్కువగా ఉన్న వారిని వైద్యులు గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తదుపరి చికిత్స ఉచితంగా అందజేస్తారని తెలిపారు. మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు దంత వైద్య బృందంతో మాట్లాడి క్యాంపుల నిర్వహణ, తదుపరి అందజేయాల్సిన వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్ఎంఓ నవీనా, ప్రభుత్వ దంత వైద్య అధికారులు రవి ప్రవీణ్ రెడ్డి, రణదీప్, ప్రవీణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## కొతపల్లి కరీంనగర్ రూరల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**అక్షరవిజేత, కరీంనగర్ ప్రతినిధి :** మొదటి విడతలో నేడు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సప్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న కరీంనగర్ రూరల్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కరీంనగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొత్తపల్లి మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విజేత

గురువారం-11-డిసెంబర్-2025

# రేవల్లి ఐకెపి కొనుగోలు కేంద్రంలో నీళ్లు.. రైతుకు కన్నీళ్లు

నోటికాడి ముద్దను లాక్కోవడం అంటే ఇదేనేమో.!

కంటపడి పెట్టిస్తున్న రైతన్న తిప్పలు





**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రంలోకి నీళ్లు చేరి ఆరపోసుకున్న ధాన్యం మొత్తం తడిసిన ఘటన బుధవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళితే రేవల్లి మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాలలో రైతులు వరి ధాన్యాన్ని ఆరాబోసుకోవడం జరిగింది. దీంతో కొనుగోలు కేంద్రం పక్కనే ఉన్న పంట పొలాలకు వెళ్లే కాల్వ నీళ్లు ఎక్కువగా రావడంతో కొనుగోలు కేంద్రాల్లోకి ఒకసారి నీళ్లు రావడం జరిగింది. అక్కడే ఆరబోసుకున్న ధాన్యం తడిసి ముద్దయి రైతును కంటతడి పెట్టించే విధంగా మారింది. తడిసిన ధాన్యాన్ని రైతులు మళ్లీ నీటి నుంచి వేరుచేసి వాటిని ఆరబోసుకోవడానికి అనేక రకాల అరిగోస పడుతున్నారు. నోటి దగ్గర కొచ్చిన ముద్దను లాక్కోవడం అంటే ఇదేనేమో అని ఇది చూసినవారు అంటున్నారు. వేలలో పెట్టుబడి పెట్టి తీరం చేతికి వచ్చేసరికి ఇలా జరగడం చాలా బాధాకరంగా ఉందని పలువురు అంటున్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి రైతులు పడుతున్న కష్టం చూస్తే అక్కడివారిని కంటతడి పెట్టించే విధంగా ఉందని ఈ దృశ్యాన్ని చూసినవారు అంటున్నారు.

# సంవత్సరం పూర్తి చేసుకున్న 108 అంబులెన్స్ సేవలు

చిన్నంబావి మండల ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్





**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ అంబులెన్స్ ను పరిశీలించి అందులోని పరికరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో మండల ఎంపీడీవో మరియు ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి, మరియు జిల్లా కోఆర్డినేటర్ మహబూబ్, మండలంలోని ప్రజలు ఎలాంటి అత్యవసర పరిస్థితి ఉన్న 108 కి కాల్ చేసి వీటి సేవలు వినియోగించు కోవాలని వారు కోరారు. మండలంలోని ఈవిధ గ్రామాల ప్రజలు 24/7 ఈ అంబులెన్స్ ఎంపీడీవో ఆఫీస్ దగ్గర అందుబాటులో ఉంతుంది దీని ఎప్పుడు అవసరం వచ్చిన ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. అంబులెన్స్ సంవత్సర కాలంలో 1000 కి పైగా అత్యవసర సేవలు అందియడం జరిగింది. డెలివరీస్, యాక్సిడెంట్లు, పాము కాటు, లాంటి ఎన్నో అత్యవసర కేసులు మండల ప్రజలు వినియోగించుకోవడం జరిగింది. ఈ సందర్భంలో అక్కడి సిబ్బందిని ఎంపిడిఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది మరియు అంబులెన్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఎత్రాజ్ పల్లి గ్రామం అభివృద్ధే లక్ష్యం

కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

పదవి కాంక్షతో రావట్లేదు ఊరి అభివృద్ధి కోసం వస్తున్నా

అధికారం చలాయించడానికి రావడం లేదు

మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నా

ఎత్రాజ్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మీనేపల్లి శివప్రసాద్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఎత్రాజ్ పల్లి గ్రామం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి మీనేపల్లి శివప్రసాద్ అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన వేడుకున్నారు. బుధవారం ఎత్రాజ్ పల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. నేను పదవి కోసం రావడం లేదని మన ఊరి ప్రగతి కోసం వస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. అధికారం చెలాయించడానికి నేను రావడం లేదని మీ ఇంటి సేవకునిగా వస్తున్నానని ఆయన తెలిపారు. మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నానని ఆయన చెప్పారు. నన్ను గెలిపిస్తే సర్పంచును అవుతానని ఆయన వెల్లడించారు. కానీ ఎల్లప్పుడూ మీ మనిషిగానే మసులుకుంటానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని గ్రామాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసేందుకు రాత్రింబగళ్లు కష్టపడతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నన్ను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తానని, అండర్ డ్రైనేజీ చేపడుతానని, పొలాలకు రైతులు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తానని అన్నారు. అర్హులకు నూతన రేషన్ కార్డులు అందిస్తానని, ఇందిరమ్మ ఇండ్లను, పెన్షన్లను ఇప్పిస్తానని అన్నారు. రాజకీయాలలో యువత ఉండాలనే సదుద్దేశంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. నన్ను ఆశీర్వదించి సర్పంచిగా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అన్నారు.

# సాలిగంజి వీరస్వామి గోపరాజుపల్లి సర్పంచ్ అభ్యర్థి జోరుగా ప్రచారం



**అక్షర విజేత, వలిగొండ :** వలిగొండ మండలం లోని గోపరాజుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి శాలిగంజి వీరస్వామి జోరుగా ప్రచారం చేస్తున్నాడు.అందులో బాగుగా పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, పెద్దలు భారీ ర్యాలి చేసారు వీరస్వామి మాట్లాడుతు అందరికి అందుభాటులో ఉంటానని గ్రామ అభివృద్ధి చేసుకుంటాం అని, మతో కలిసి వస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ మరియూ ఇత్తర పార్టీలను స్వాగతిస్తున్నామని , సమాజసేవ కోసమే రాజకీయాల్లో ఉన్నాని సి పి ఐ పార్టీ నాకో ఎంతో ఇచ్చింది అని అన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కంటోన్మెంట్ వాణి- ఎమ్మెల్యే శ్రీగణేష్







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను చెప్పు కోడానికి అవకాశం లేదని స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం రసూల్ పుర గన్ బజార్ కమ్యూనిటీ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం, కంటోన్మెంట్ బోర్డు అధికారులతో కంటోన్మెంట్ వాణి చేపట్టినట్లు ఆయన తెలిపారు.మరో వైపు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తర్వాత శ్రీగణేష్ చొరవతో కంటోన్మెంట్ వాణి కార్యక్రమం చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని కంటోన్మెంట్ బోర్డులో,రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసే వారు లేక సమస్యలు పేరుకుపోయాయన్నారు.కంటోన్మెంట్ వాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను సులువుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం వాటి పరిష్కారం కోసం ప్రయత్నమే అన్నారు. ఈ కార్యక్రమం ప్రతినెలా కొనసాగుతుందని, ప్రజలు ఈ అవకాశం ను వినియోగించుకుని పరిష్కారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సి ఇ ఓ అరవింద్ కుమార్ ద్వివేది, కంటోన్మెంట్ బోర్డు ఎలక్ట్రిసిటీ, హెల్త్,శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులు, బేగం పేట ఏసిపి గోపాల కృష్ణ మూర్తి, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, సివిల్ సప్లయ్, హెల్త్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కత్తెర గుర్తుకు ఓటు వేయండి...గ్రామ అభివృద్ధికి తోడ్పడండి



జంగం వీరయ్య







**అక్షర విజేత :** సర్పంచ్ ఎన్నికలలో కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీ ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జంగం, వీరయ్య అల్లాపూర్ బీ సర్పంచ్ అభ్యర్థి జోరుగా మంగళవారం బషీరాబాద్ మండలం అల్లాపూర్ బీ ఇంటింటా ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. కత్తెర గుర్తు ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని గ్రామ సర్పంచిగా ఒక అవకాశం ఇవ్వండి అని గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా ఓటర్ మహాశయులకు ఓటరు బ్యాలెట్ పేపర్ కత్తెర గుర్తుకు ఓటు వేయాలంటూ ఈ సందర్భంగా జంగం వీరయ్య మాట్లాడుతూ... ఎల్లప్పుడూ అభివృద్ధికి ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజాసేవ మరియు అభివృద్ధి లక్షణాలుగా చేస్తానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వాడు సభ్యులు యువకులు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని గ్రామ ఇంటింటి ప్రచారంలో ఓటరు మహాశయులకు బ్యాలెట్ పేపర్ చేయిస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు

# దామెర్చేడ్ పల్లెలో ఇంటింట ప్రచారం... ప్రజల్లో పడగంటి మణెమ్మ మారు మోగిన మద్దతు





అభివృద్ధి చెవలె తన లక్ష్యం..

కత్తెర గుర్తు విజయం దిశగా విజయం దిశగా అడుగులు బలంగా



**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలం దామెర్చేడ్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి పడగంటి మణెమ్మ కు కత్తెర గుర్తుకు భారీ మద్దతు పొందుతున్నారు ప్రజల అభివృద్ధికి గ్రామ సమస్యల పరిష్కారం లక్ష్యంగా తీసుకొని ఆమె ఎన్నికల ప్రచారం వేగవంతం చేశారు దామెర్చేడ్ గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువత రైతులు అభ్యర్థిగా సంఖ్యలో పాల్గొని మణెమ్మ కు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు వినడం. పరిష్కారాలు చెప్పడం అభివృద్ధి జెండాను వివరించడం కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా దామెర్చేడ్ గ్రామంలోని ప్రతి వాడకు ప్రతి కుటుంబానికి అభివృద్ధి చేరాల కృషి చేస్తానని శుద్ధి నీరు మంచి రోడ్లు వీధి లైట్లు అన్ని రకాల గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ఓటరు మహాసేనలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మణెమ్మ మద్దతు పలుకుతూ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా స్వతంత్ర అభ్యర్థి దీపిక నరసింహ

దన్నారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి మంద దీప నరసింహ



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దన్నారం గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని దన్నారం గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మంద దీప నరసింహ మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తానని ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ. కాలువలు, తాగునీటి సౌకర్యం. సిసి రోడ్లు. ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. దన్నారం గ్రామపంచాయతీ ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి మరింతగా జరుగుతుందని అధిక నిధులు తీసుకొచ్చే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానని మంద దీప నరసింహ అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి ఆశీర్వదించి గెలిపించాలని మంద దీపా నరసింహ కోరారు.

# గుండెల్ని పిండే కాలుష్యం



భారతీయ నగరాల్లో పెరిగిపోతున్న వాయు కాలుష్యం వల్ల గుండెజబ్బులున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వస్తున్నది. వాయుకాలుష్యం ఇతరులకంటే గుండె జబ్బులున్నవారికి మరింత ప్రాణాంతకమని అమెరికా పరిశోధకులు గుర్తించారు. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ, హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సంస్థలతో కలిసి ఇంటర్‌మౌంటెన్ హెల్త్ సంస్థకు చెందిన పరిశోధకులు వాయు కాలుష్యం వల్ల ఆరోగ్య దుష్ప్రభావాలపై అధ్యయనం నిర్వహించారు. క్యూబిక్ మీటర్ గాలిలో 7 నుంచి 20 మైక్రోగ్రాముల కాలుష్య కారకాలు ఉన్న ఢిల్లీ మరికొన్ని నగరాల్లో ఈ అధ్యయనం నిర్వహించారు. గాలి కాలుష్యం 2.5 పీఎం స్థాయిలో ఉన్న ప్రాంతాల్లోని సాధారణ ప్రజలు, గుండె జబ్బుతో బాధపడే వారి నుంచి రక్త నమూనాలను సేకరించి అధ్యయనం చేశారు. వాయు కాలుష్యం వల్ల గుండె జబ్బు బాధితుల రక్త నమూనాల్లో అనేక అనారోగ్యకారకమైన మార్పులు గుర్తించారు. గుండె జబ్బులు ఉన్నవాళ్ల రక్త నమూనాల్లో ఇన్‌ఫ్లమేటరీ బయోమేకర్స్ (%జజూ27, ×ూ%-18) చాలా ఎక్కువగా ఉన్నాయని తేలింది. గుండె జబ్బులు లేనివాళ్లలో ఏ మార్పూ కనిపించలేదు. హృద్రోగులు వాయు కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని ఈ అధ్యయనం చెబుతున్నది. ఎంత జాగ్రత్తగా ఉంటే గుండెకు అంత మంచిది.

# బ్రాండ్ అనే కేసీఆర్ పేరు పెట్టా



తాను పుట్టిపెరిగిన నేల. తనకు ఎత్తు వెళ్లు నేర్పిన నేల.. స్వరాష్ట్రంలో అతని కళ్లముందే పదేండ్లలో వందేండ్ల అభివృద్ధిని చూసిన నేల ఇది. ఈ తెలంగాణ వైభవంపై ఎప్పటికైనా ఒక అద్భుతమైన పాటను అందించాలనేది రాకింగ్ రాకేశ్ కోరిక. అది తన మొదటి సినిమాతోనే తీరిపోయింది. యూట్యూబ్ నుంచి సోషల్ మీడియా వేదికల వరకూ ఎక్కడ చూసినా 'పదగతులు స్వర జతులు.. పల్లవించిన నేల..' అన్న పాట ఉర్రూతలూగిస్తున్నది. ఈ పాట పుట్టినిల్లు 'కేసీఆర్' (కేశవ చంద్ర రమావత్) సినిమా అయితే, అందులో హీరో రాకేశ్. తక్కువ బడ్జెట్‌లో తెరకెక్కిన ఈ సినిమాకు నిర్మాత కూడా అతనే. ఈ చిత్రంలోని పాటలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాలను ఊపేస్తున్నాయి. తెలంగాణలోని మారుమూల గిరిజన తండాలోని లంబాడా సంస్కృతి మేళవింపులు, భావోద్వేగాలు కలగలసిన ఈ చిత్రం నేడు విడుదలైంది. ఈ సందర్భంగా

**రాకింగ్ రాకేశ్ 'జిందగీ'తో పంచుకున్న కబుర్లు ఆయన మాటల్లోనే..**

మాది వరంగల్. మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబం. మా అమ్మ వంటలు చేస్తుంటుంది. నాకు మిమిక్రీ అంటే చిన్నప్పటి నుంచే ఆసక్తి ఉండేది. పదమూడో ఏట నుంచే మిమిక్రీ చేయడం ప్రారంభించాను. కాకతీయ యూనివర్సిటీలో మిమిక్రీలో డిప్లొమా చేశాను. అమ్మ కష్టం చూడలేక మధ్యలోనే చదువు మానేసి కళారంగం వైపు అడుగులు వేశాను. 2007లో హైదరాబాద్‌లో అడుగుపెట్టాను. ఒక చిన్న ఆఫీసులో బాయ్‌గా పనిచేస్తూ మిమిక్రీ ఆర్టిస్టుగా నా అదృష్టం పరీక్షించుకున్నాను. మొదటిసారిగా దూరదర్శన్‌లో 'నవ్వుల్ నవ్వుల్' కార్యక్రమంలో మిమిక్రీ చేశాను. వెంట్రిలాక్విజం కూడా చేసేవాణ్ని. 2008లో ఈటీవీలో 'ఆంధ్రావాలా', జెమినీలో 'నవ్వుల సవాల్' కార్యక్రమాల ద్వారా బుల్లితెర ప్రేక్షకులకు దగ్గరయ్యాను. పుట్టినరోజు ఈవెంట్స్‌లోనూ పాల్గొనేవాణ్ని. అలా సంపాదించిన డబ్బులు అమ్మకు పంపుతుండేవాణ్ని.

**ధన్‌రాజ్ పరిచయంతో..**

'ఆర్కే న్యూస్' చానెల్‌లో యాంకర్‌గా అవకాశం వచ్చింది. 'మా జూనియర్స్'లో 'వాగుడుకాయ' అనే షోలో వెంట్రిలాక్విజం ప్రదర్శించాను. ఆ సమయంలో కమెడియన్ ధన్‌రాజ్ అన్నతో పరిచయమైంది. తర్వాత నా జీవితమే మారిపోయింది. 2013లో 'జబర్దస్త్' మొదలైంది. అప్పుడు ధన్‌రాజ్ అన్న అదుర్స్ రఘు (రోలర్ రఘు)ని కలవమని చెప్పారు. రఘన్న టీమ్‌లోనే నాకు అవకాశం వచ్చింది. 13 ఎపిసోడ్ల తర్వాత ఆయన వెళ్లిపోయారు. మళ్లీ ఖాళీగా ఉన్న నన్ను ధన్‌రాజ్ అన్న చేరదీశారు. ఆయనతో కలిసి పనిచేశాను. కంటెస్టెంట్ నుంచి టీమ్‌లీడర్ వరకు నా ప్రయాణం మీరంతా చూసిందే! అయితే జబర్దస్త్‌లో కొత్తగా పిల్లలతో కామెడీ చేయించడం మొదలు పెట్టాను. దేశ, విదేశాల్లో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చాను. ఇదంతా నా శ్రమను గుర్తించి, నాకు అవకాశం ఇచ్చిన వారి వల్లే సాధ్యమైంది. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పుకొంటున్నాను.


**అమ్మ కోరిక..**

జబర్దస్త్ సక్సెస్‌తో సినిమాల్లోనూ చిన్న చిన్న అవకాశాలు వచ్చాయి. మా అమ్మకు మాత్రం నేను హీరో అవ్వాలని ఉండేది. నావరకైతే సినిమాల్లో రాణిస్తే చాలు అనుకునేవాణ్ని. నాకు కథలు రాయడం, చెప్పడం, ఒక అంశాన్ని కొత్తగా ప్రజెంట్ చేయడం బాగా ఇష్టం. అందులో భాగంగానే 'కేసీఆర్' కథను అనుకున్నా. నా భార్య సుజాత ప్రోత్సాహంతో ఆ కథ ముందుకు వెళ్లింది. ఇది సినిమాగా రూపొందడానికి ఎందరో సహకరించారు. తనికెళ్ల భరణి గారు.. నా గురించి తెలిసి, ఒక్క రూపాయి తీసుకోకుండా నటించారు. స్క్రిప్ట్ విషయంలోనూ సహకారం అందించారు. ధన్‌రాజ్ అన్న చాలా సాయం చేశారు. మైమ్ మధు, తాగుబోతు రమేశ్, జోర్దార్ సుజాత, జబర్దస్త్ మిత్రులు ఇలా ఎందరో వెన్నుతట్టి నన్ను ప్రోత్సహించారు. సీనియర్ క్యారెక్టర్ ఆర్టిస్టు సత్యకృష్ణగారి కూతురు అనన్య కృష్ణన్ ఈ సినిమాలో హీరోయిన్. నేను వెళ్లి వారికి కథ చెప్పగానే వెంటనే ఒకే అన్నారు. లంబాడా ఆడబిడ్డలు ఎలా ఉంటారు, వారి మాట విధానం, ప్రవర్తన, సంప్రదాయాలు అన్నీ తను మాతోపాటు వచ్చి తెలుసుకుంది. ఇలా వీళ్లంతా కథను నమ్మి వచ్చారు.

**కేసీఆర్‌కు వీరాభిమాని..**

కేసీఆర్ అనే పదం.. స్వరాష్ట్రాన్ని కాంక్షించిన ప్రతి తెలంగాణ వ్యక్తి గుండెలో నిలిచిపోయింది. రాష్ట్ర సాధనకు ముఖ్యకారణం ఆయన. అంతేకాదు 'మాది తెలంగాణ' అని రొమ్ము విరుచుకొని చెప్పుకొనేలా రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెట్టారు. అటువంటి గొప్ప వ్యక్తికి.. ఈ సినిమాలోని 'ఛోటా కేసీఆర్' వీరాభిమాని. ఈ చోటా కేసీఆర్ అల్లరి చేస్తాడు, నవ్విస్తాడు, కవ్విస్తాడు, ఏడ్పిస్తాడు!

# కాళన్న స్ఫూర్తి ఎక్కడ?



'పాలనాధికారం దుర్వినియోగం చేసే/ గుండాలకు నేను ద్రోహినే/ అన్యాయాన్నెదిరించడం/ నా జన్మహక్కు నా విధి' అన్న కాళోజీని గుర్తుచేసుకోవాల్సిన సందర్భం ఇది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారసత్వాన్ని చాటే నిర్మాణాలు చేపట్టారు. జిల్లాలకూ, ప్రాజెక్టులకు ఇంకా మరెన్నింటికో తెలంగాణ కీర్తి పతాకలు, స్ఫూర్తి ప్రతీకలుగా నిలిచిన మహానుభావుల పేర్లు పెట్టారు. కుమ్రంభీం, జయశంకర్‌సార్, కాళోజీ వంటి తెలంగాణ పోరాట పటిమకు, తెగువకు మారుపేరైన మహోన్నతుల పేర్లను నిత్య స్మరణీయాలుగా మార్చి నిజమైన నివాళి ఘటించారు. ఆ కోవలో రూపుదిద్దుకున్నదే వరంగల్‌లోని కాళో జీ కళాక్షేత్రం. ఏకశిలా నగరానికి సిగలో పువ్వులా సువిశాలమైన ప్రాంగణంలో మహా సభావేదిక నిర్మాణానికి కేసీఆర్ ప్రణాళికలు వేశారు. ఆ ప్రాంగణంలోనే కాళన్న నిలువెత్తు విగ్రహం చేయించారు. ప్రారంభోత్సవమే తరువాయి అన్న తరుణంలో సర్కారు మారింది. దాదాపుగా పూర్తయిన భవనానికి రంగులు, సున్నాలు వేసి అట్టహాసాలు చేస్తున్నది రేవంత్ ప్రభుత్వం. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండానే ఇదివరక టి సర్కార్ పూర్తిచేసిన రిక్రూట్‌మెంట్‌తో నియామక పత్రాల పంపిణీ పేరిట హంగామా చేసి పేరు కొట్టేయాలని చూసినవాళ్ల నుంచి ఇంతకంటే ఏం ఆశించగలం? ఇంతకూ కాళోజీ పేరుతో ప్రచారం పొందాలని చూస్తున్న కాంగ్రెస్ పాలకుల్లో ఆయన స్ఫూర్తి కించిత్తు అయినా ఉన్నదా అనేది అసలు ప్రశ్న. ఏడాది కావస్తున్నా ఒక్కటంటే ఒక్కటి ప్రజానుకూల నిర్ణయం తీసుకున్నారా? ఒక్క మంచిపనికి శ్రీకారం చుట్టారా? అంతదాకా ఎందుకు, ఏ అస్తిత్వం కోసం కాళోజీ లాంటి మహానుభావులు కొట్లాడారో దానినైనా కాపాడుతున్నారా? తెలంగా ణ పౌడే గిట్టని పరాయి పాలకుల ముందు మోకరిల్లుతున్నారు. నీటి హక్కులను కాటగలుపుతున్నారు. ఇదంతా చాలదన్నట్టుగా ఆనవాళ్లు చెరిపేస్తామని ఎగిరెగిరి పడుతున్నారు. కాళోజీ కళాక్షేత్రం కేసీఆర్ ఆనవాళ్లలో ఒకటి కాదా? ఆ మాటకు వస్తే తెలంగాణే కేసీఆర్ అతిపెద్ద ఆనవాలుగా చరిత్రలో నిలిచిపోయింది. చెరిపేస్తే చెరిగిపోవడానికి అది నీటిమీది రాతకాదు, సువర్ణాక్షరం. ఈర్ష్యాద్వేషాలతో రగిలిపోయే చేతగాని, అనుభవం లేని పాలకు లు రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తున్నరు. ప్రజాపాలన అంటూ ప్రజాకంట క పాలన తెచ్చారు. ప్రశ్నిస్తే కేసులు అరెస్టులంటూ వేధిస్తూ పోలీసు రాజ్యం చెలాయిస్తున్నారు. కాళోజీ బ్రతికి ఉంటే ఇవన్నీ సహించేవా రా? 'దోపిడీ చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతం.. ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతర పెడతం' అని గర్జించాడు కదా. అంతేకాదు, తన పేరిట నిర్మించిన ప్రాంగణంలోనే పోలీ సు జులుం ప్రదర్శిస్తే ఊరుకునేవారా? 'హింస పాపమని యెంచు దేశమున హిట్లరత్వమింకెన్నాళ్లు?' అని ప్రశ్నించిన కాళోజీ నేడు రాష్ట్రాన్నే జైలుగా మార్చి ఎమర్జెన్సీ తరహా పాలన తెస్తే పోనీలే అని సరిపెట్టుకునేవారా? 'మరిచిపోకుండగ గురుతుంచుకోవాలె.. కాలంబు రాగానె కాటేసి తీరాలె' అని కాళన్న చెప్పింది ఈ తరహా పాలకుల గురించే అన్నది గుర్తుంచుకోవాలి.


# నిజం చెప్పకుంటే అబద్ధమే రాజ్యమేలుతుంది



పోరాటాల గడ్డ మన వరంగల్ ఖిల్లా. తెలంగాణ ఉద్యమ నాదాన్ని శిరస్సుపై మోసి భారతదేశానికి ప్రత్యేక రాష్ట్ర వాంఛను పరిచయం చేసింది మన వరంగల్ జిల్లానే. కాకతీయ రాజులు, సమ్మక్క-సారక్కలు అందించిన వారసత్వంతో%ొా% దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పౌరుషత్వంతో పిడికిలి బిగించి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావడంలో ప్రధాన భూమిక పోషించిన వరంగల్ జిల్లా ప్రజానీకానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. నిన్న వరంగల్ జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మెప్పు పొందేందుకు గాను వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య వ్యాఖ్యలకు మనందరం సమాధానం చెప్పకపోతే అన్యాయమే రాజ్యమేలుతుంది. నిజాలను, అబద్ధాలుగా మలచాలని చూసినా, అబద్ధాలను నిజాలుగా చేయాలనే ప్రయత్నం చేసినా చరిత్ర ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైద్య రంగానికి సరితూగేలా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెడికల్ కాలేజీలు నిర్మించడమే కాకుండా వరంగల్ నడిబొడ్డున కార్పొరేట్‌ను తలదన్నేలా 24 అంతస్థులతో బహుళ ప్రజా దవాఖాన నిర్మాణం చేపట్టిన ఘనత బీఆర్‌ఎస్‌ది. శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధిని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంలోనే చేసి చూపెట్టి మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని నిరూపించింది. మీ తండ్రి అయిన కడియం శ్రీహరి నాటి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తుచేసుకో. ప్రజాకవి కాళోజీ నారాయణరావు ధిక్కార స్వర నినాదంతోటే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పడం లో ఎలాంటి సందేహం లేదు. ప్రజల ఐక్యతతో అందిపుచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం మరింత ప్రజ్వరిల్లాలని మన వరంగల్ ప్రత్యేక భూమిక పోషించింది. అందులో భాగంగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికలతో త్రినగరాన్ని సుందరీకరించుకున్నాం. ఎన్నో అంతర్జాతీయ పరిశ్రమలను వరంగల్ జిల్లాకు తీసుకువచ్చి, వరంగల్ ఖ్యాతిని ఖండాంతరాలకు పరిచయం చేసిన నేత కేసీఆర్. కానీ, కొందరు మిడిమిడి జ్ఞానంతో వాస్తవాలను, అవాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, చరిత్ర చెరిగిపోదు కదా? కాకతీయ రాజుల చరిత్రను తిరగరాసేలా.. ముందు తరాలకు భవిష్యత్తు రహదారిని పరిచేందుకు గాను కేసీఆర్ 'మిషన్ కాకతీయ' పేరుతో ప్రతి నీటి బిందువును ఒడిసిపట్టి రేగుముళ్లతో ఉన్న పొలాలను పచ్చని మాగాణిగా మలిచారు. నాడు ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాకవి కాళోజీ నారాయణరావు ను అణచివేయాలని, రాజకీయంగా ఎదగనీయకుండా చేయాలని శతవిధాలుగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. అయితే ఆ పార్టీ నేడు నీతులు మాట్లాడుతుండటం నీచమైన రాజకీయ చర్యగా భావిస్తున్నా. కాళోజీ నామస్మరణ చేసే హక్కు కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం లేదు. నాడు వ్యతిరేకించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు భజనలు చేయడం చూస్తుంటే 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్నట్టుగా ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కాళో జీ నారాయణరావుకు ప్రత్యేక గుర్తింపు ఉండాలని నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వ నేతృత్వంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగ ల్ జిల్లా ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఆ సమావేశంలో కాళోజీ కళాక్షేత్ర నిర్మాణానికి పూనుకోవాలని తీర్మానం చేశారు. అనుకున్నదే తడవుగా ప్రత్యేక జీవో ద్వారా నిధులను విడుదల చేసి నిర్మాణ పనుల ను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కరోనా మహమ్మారి కారణంగా నిర్మాణ పనులు కొం చెం ఆలస్యమయ్యాయి. కానీ, కాంగ్రెస్ ప్రభు త్వం ఇప్పుడు చంకలు గుద్దుతూ మేమేదో చేశామన్నట్టు ఊకదంపుడు రాతలతో నిజాలను అబద్ధాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నది. చెరిపేస్తే చరిత్ర చెరిగిపోతుందా? నిజానిజాలేమిటో ప్రజలకూ తెలుసు. రాష్ట్రవ్యాప్తంగా చూసుకున్నట్టయితే వెలుగులు విరజిమ్మేలా.. కండ్లు మైమరిచేలా దశాబ్ద కాలంలో జరిగిన అభివృద్ధే తప్ప.. రాష్ట్రంలో గత ఏడాది కాలం గా జరిగిన అభివృద్ధి శూన్యం అనేది నూటికి నూరుపాళ్లు నిజం. నాటి ప్రభుత్వ ప్రగతి చక్రాలతో వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్య, వైద్యం, పర్యాటకం, సాంస్కృతిక, ఉపాధి అన్నిరంగా ల్లో కేసీఆర్ తనదైన ప్రత్యేక చొరవను చూపించారు. ఒక్క వరంగల్ జిల్లానే కాదు, రాష్ట్రం మొత్తం అభివృద్ధి పథంలో దూసుకుపోయిం ది. కానీ, నేడు రాష్ట్రంలో చీకట్లు అలుముకున్నాయి. దశాబ్ద కాలపు అభివృద్ధిపై కారుమబ్బులు కమ్ముకున్నాయి. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క పచ్చగా ఉన్న ప్రాంతం ఒక్కసారిగా తీరు మారింది. ఇది నేనొక్కదాన్నే చెప్తున్న వాస్తవం కాదు, రాష్ట్ర పరిస్థితిని చూసిన ప్రజలందరూ ముక్తకంఠంతో ఘోషిస్తున్నది. రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ జిల్లాకు ప్రాణం పోసిందే బీఆర్‌ఎస్ ప్రభుత్వం.

హైదరాబాద్ అభివృద్ధికి ఏ మాత్రం తీసిపోకుండా వరంగల్‌కు అంతే ప్రాధాన్యం కల్పించింది తెలంగాణ తొలి ప్రభుత్వం. అభివృద్ధికి చిరునామాగా మారుస్తూ జాతీయ కంపెనీ మెగా టెక్స్‌టైల్ పార్కును సైతం తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించిన ఘనత నాటి కేసీఆర్ ప్రభుత్వానిది. అభివృద్ధి పథాన దూసుకువెళ్తున్న తెలంగాణను అణగదొక్కాలని నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాడు ఆంధ్రా తొత్తులతో కలిసి కుట్రలు చేసిన విషయం తెలంగాణలోని ప్రతీ పౌరునికి తెలుసు. ఆ కుట్రలను ఛేదించి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రత్యేక ఖ్యాతిని గడించి యావత్ ప్రపంచాన్ని మనవైపు తిప్పుకునేలా చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది. నిరంత రం అభివృద్ధి మంత్రంతో, సంక్షేమ పథకాల తో, ప్రజారంజకమైన పరిపాలనను అంది స్తూ.. సబ్బండ వర్గాలను గుండెకు హత్తుకున్న చరిత్ర బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది. ఈ ప్రాంత బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలతో దేశానికి వన్నె తెస్తే, ఢిల్లీలో తన చితికి కట్టెపుల్ల కూడా ఇవ్వని కాంగ్రెస్ పార్టీ పీవీ గురించి మాట్లాడటం మరీ విడ్డూరం. జాతీయ రహదారులకు, తెలంగాణ రాష్ట్ర అంతర్గత రోడ్లను అనుసంధానం చేస్తూ అభివృద్ధి చేసిన చరిత్ర బీఆర్‌ఎస్ పార్టీది. నిజాలను, అబద్ధాలుగా మలచాలని చూసినా, అబద్ధాలను నిజాలుగా చేయాలనే ప్రయత్నం చేసినా చరిత్ర ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైద్య రంగానికి సరితూగేలా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా మెడికల్ కాలేజీలు నిర్మించడమే కాకుండా వరంగల్ నడిబొడ్డున కార్పొరేట్‌ను తలదన్నే లా 24 అంతస్థులతో బహుళ ప్రజా దవాఖాన నిర్మాణం చేపట్టిన ఘనత బీఆర్‌ఎస్‌ది. శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధిని, బీఆర్‌ఎస్ ప్రభు త్వం దశాబ్ద కాలంలోనే చేసి చూపెట్టి మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని నిరూపించింది. మీ తండ్రి అయిన కడియం శ్రీహరి నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తుచేసుకో. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకొని అధిష్ఠానానికి చేరవేయడమే తప్ప అంతకుమించిందేమీ ఉండదు. తెలంగాణ రాష్ట్రం నలువైపులా మరింత అభివృద్ధి సాధించాలంటే అదొక్క బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని తెలుసుకో. మణిపూర్ లాంటి ఘటనలు రాష్ట్రంలో ఎన్నో చూస్తున్నాం. అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదు. ఢిల్లీకి డబ్బు ల మూటలు అప్పజెప్పడంతోనే ఆ పార్టీకి సరిపోతున్నది. అధికార జులుంతో, పోలీసు బలగాలతో గిరిజన తండాలపై దాడులు చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది. గిరిజనులు తమ భూములను అప్పనంగా అప్పజెప్పాలని రైతులకు సంకెళ్లతో బేడీ లు వేసి, అమాయకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన రాక్షస ప్రభుత్వం ఇది. ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం అంటూ పోలీసు బలగాలతో చేస్తు న్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో మిగిలిపోవడం ఖాయం.

# ఏకీకరణతో లక్ష్యం నెరవేరేనా?




దేశంలోని 43 గ్రామీణ బ్యాంకులను 28కి కుదించేందుకు గాను కేంద్రం నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 4న గ్రామీణ బ్యాంక్ చైర్మన్లకు, వాటి స్పాన్సర్ బ్యాంక్‌ల ఎండీలకు ఈ విషయాన్ని లేఖ ద్వారా తెలియజేసింది. ఒక రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ అనేది ఈ విలీనానికి ప్రధాన ప్రాతిపదిక. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఈ ప్రక్రియ పూర్తికావచ్చు. ఇదే జరిగితే తెలంగాణ రాష్ట్రం మొత్తానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ఏర్పడుతుంది. దాని పేరు 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' అని ఉంటుంది. దేశవ్యాప్తంగా రాష్ట్రం పేరుతో గ్రామీణ బ్యాంక్‌ల పేర్లు మారిపోయాయి. ప్రస్తుతం తెలంగాణలో రెండు గ్రామీణ బ్యాంక్‌లు పనిచేస్తున్నాయి. 18 జిల్లాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, మిగతా 15 జిల్లాలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలందిస్తున్నాయి. ఈ రెండింటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ బ్యాంక్‌గా వ్యవహరిస్తున్నది. వాణిజ్య బ్యాంకుల జాతీయాకరణ తర్వా త కూడా అవి గ్రామాల్లో తమ శాఖల ను తెరవడానికి ముందుకురాలేదు. స్థాయికి తగ్గ వ్యాపారం లభించక ఇప్పటికే తమ గ్రామీణ శాఖలు నష్టాల్లో ఉన్నాయని కేంద్రానికి అవి మొర పెట్టుకున్నాయి. చివరికి ఆనాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం ఆర్బీఐ మాజీ గవర్నర్ నరసింహన్ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసింది. ఆ కమిటీ సూచనల ప్రకారం తక్కువ ఖర్చుతో 'వాణిజ్య బ్యాంకు విధానాలు, గ్రామీణ ప్రజల అవసరాలు' కలిసే రీతిలో గ్రామీణ బ్యాంక్‌ల రూపకల్పన జరిగింది. గ్రామీణ బ్యాంక్ మూలధనంలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 35 శాతం స్పాన్సర్ బ్యాంక్, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాలుంటాయి. అలా బాధ్యతలు, లాభనష్టాలు మోసేందుకు మూడింటి భాగస్వామ్యం అవసరమైంది. 1975లో ప్రథమ గ్రామీణ బ్యాంక్ యూపీలోని మొరాదాబాద్‌లో ఏర్పడింది. 1976లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల చట్టం వచ్చింది. అలా పదేండ్ల కాలంలో దేశవ్యాప్తంగా 196 గ్రామీణ బ్యాంక్‌లు విస్తరించాయి. బ్యాంక్‌ల వ్యాపార లక్ష్యం ఆర్థిక లాభం కాగా, గ్రామీణ బ్యాంక్‌ల లక్ష్యం మాత్రం సామాజిక లాభంగా ప్రభుత్వం గుర్తించిం ది. వాటి నష్టాలను నష్టాలుగా భావించలేదు. రైతులకు, గ్రామీణులకు అవి అందిస్తున్న ఆర్థిక సేవలనే లాభాలుగా పరిగణించింది. అయితే, 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణల రాకతో ప్రభుత్వరంగ సంస్థలపై కేంద్ర దృక్కోణం మారిపోయింది. నష్టా ల్లో ఉన్నవి కూడా లాభాల బాట పట్టక తప్పదు. అప్పటికే గ్రామీణ భారతంలో ప్రధాన పరపతి సంస్థగా వేళ్లూనుకున్న గ్రామీణ బ్యాంక్‌ల నిర్వహణ ఖర్చులను తగ్గించాలనుకున్నది. అలా 2004-05లో మొదలైన వీటి సంఖ్య తగ్గింపు ప్రక్రియ దశలవారీగా సాగి 2020-21 నాటికి 196 నుంచి 43కు చేరింది. ఒక రాష్ట్రంలో ఒక స్పాన్సర్ బ్యాంక్‌కు ఒకే గ్రామీణ బ్యాంకు ఉండాలనే నిబంధనతో ఉమ్మడి ఏపీలో ఉన్న 16 గ్రామీణ బ్యాంకులు 6గా మారాయి. తెలంగాణ విషయానికి వస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అధీనంలో కరీంనగర్ జిల్లాకు చెందిన శాతవాహన గ్రామీణ బ్యాంక్, నిజామాబాద్ జిల్లాలోని శ్రీరామ గ్రామీణ బ్యాంక్, ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని శ్రీ సరస్వతి గ్రామీణ బ్యాంక్, రంగారెడ్డి జిల్లా గోల్కొండ గ్రామీణ బ్యాంక్ ఉండేవి. విలీన ప్రక్రియలో భాగంగా మార్చి 2006లో ఈ 4 గ్రామీ ణ బ్యాంక్‌లు కలిసి దక్కన్ గ్రామీణ బ్యాంకు ఏర్పడింది. ఆ తర్వాత హైదరాబాద్ జిల్లాను కూడా ఇం దులో కలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక 2014, అక్టోబర్‌లో బ్యాంక్ పేరును తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా మార్చారు. తెలంగాణలోని మిగతా ఐదు జిల్లాల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మూడు గ్రామీణ బ్యాంక్‌లున్నాయి. వాటితోపాటు ఏపీలోని శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంకు కలిసి ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్‌గా ఏర్పడింది. 2016లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ విలీనం కావడంతో తెలంగాణలోని రెండు గ్రామీణ బ్యాంక్‌ల స్పాన్సర్ బ్యాంక్ ఒక్కటైంది. స్పాన్సర్ బ్యాంక్ పరంగా గ్రామీ ణ బ్యాంక్‌లు కలిపివేస్తున్నందున టీజీబీ, ఏపీజీవీబీలు రెండు కలిసిపోవాలి. కొత్తగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ప్రతిపాదన తెచ్చినందున తెలంగాణలోని నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, మెదక్, ఖమ్మం, ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఏపీజీవీబీ శాఖలను టీజీబీలో కలపాలి. అలా కొత్తగా 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' పురుడు పోసుకుంటుంది. ఈ ఏడాది మొదట్లోనే రాష్ట్రానికి ఒక గ్రామీణ బ్యాంక్ అనే ప్రతిపాదనను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెరపైకి తెచ్చినా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏపీజీవీబీ ఉండటంతో చర్చ ముందుకు సాగలేదు. ఏపీజీవీబీ శాఖలు రెండు రాష్ట్రాల్లో ఉన్నందున ఆ వాటా లెక్కలను రెండు రాష్ట్రాలు కలిసి తేల్చుకోవాలి. నిజానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే రాష్ట్రానికి చెందిన 15 శాతం వాటా పరిస్థితి తెలుసుకొని ఉండాలి. కానీ, అలా జరగలేదు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ కాబట్టి హన్మకొండలో ఉన్న ఏపీజీవీబీ ప్రధాన కార్యాలయం తరలిపోతున్నది. పైగా ఏపీలోని గ్రామీణ బ్యాంక్‌లకు కెనరా బ్యాంక్ స్పాన్సర్ కానున్నది. ఏపీజీవీబీ వాటాను తెలంగాణలో ఎస్‌బీఐ, ఆంధ్రలో కెనరా బ్యాంకు పంపకాలు చేసుకోవాలి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టవలసిన అవసరం ఉన్నది.

## బంగారం మెరుపులు వచ్చే ఏడాది డిసెంబర్‌కల్లా రూ.90వేల పై మాటే



పెండ్లిండ్ల సీజన్ ప్రారంభం కావడంతో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి గిరాకీ పెరగడంతో కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు తిరిగి ధగధగ మెరుస్తున్నాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.600 వృద్ధితో రూ.78,050లకు చేరుకుంది. సోమవారం తులం బంగారం ధర రూ.77,450 వద్ద స్థిర పడింది. మరోవైపు కిలో వెండి ధర బుధవారం రూ.1,500 పుంజుకుని రూ.93,500 వద్ద ముగిసింది. సోమవారం కిలో వెండి ధర రూ.92 వేలు పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.600 పెరిగి రూ.77,650 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.615 వృద్ధితో రూ.75,662లకు చేరుకున్నది. అలాగే డిసెంబర్ డెలివరీ వెండి కాంట్రాక్ట్స్ ధర రూ.677 వృద్ధితో రూ.91,190 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 19.50 డాలర్లు పెరిగి 2,634.10 డాలర్ల వద్ద స్థిర పడింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడంతో ఇన్వెస్టర్ల పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. కామెక్స్ సిల్వర్ లో ఔన్స్ వెండి ధర 0.79 శాతం పెరిగి 31.47 డాలర్లకు చేరుకున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగడంతోపాటు యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తే 2025 డిసెంబర్ నెలాఖరు నాటికి ఔన్స్ బంగారం ధర 3000 డాలర్లకు దూసుకెళ్తుందని ప్రముఖ రేటింగ్ సంస్థ గోల్డ్ మాన్ సాచెస్ అంచనా వేసింది. వివిధ కేంద్రీయ బ్యాంకుల నుంచి డిమాండ్ రావడం కూడా బంగారం ధరల పెరుగుదలకు మరో కారణం అని పేర్కొంది.

## గోల్డ్ లోన్ చెల్లింపుల్లో ఇబ్బందులకు చెక్ త్వరలో కొత్త విధానం తేనున్న ఆర్‌బీఐ



అత్యవసర పరిస్థితుల్లో చాలామంది ఆర్థిక అవసరాల కోసం బంగారాన్ని తాకట్టుపెట్టి రుణాలు తీసుకుంటారు. ఈ రుణాలు సురక్షితంగా ఉంటాయి. ప్రస్తుతం బంగారం రుణాలను వడ్డీతో కలిపి అసలు కలిపి చెల్లించాల్సిందే. దాంతో చాలామంది వడ్డీతో కలిపి గడువులోగా తిరిగి చెల్లించడం ఇబ్బందికరంగా మారుతున్నది. దాంతో బంగారు ఆభరణాలు వేలానికి వెళ్లే పరిస్థితి నెలకొంది. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపబోతున్నది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. బంగారం ఆభరణాలపై తీసుకునే రుణాలను ఈఎంఐ రూపంలో చెల్లించే సదుపాయాన్ని తీసుకురావాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. బంగారు రుణాల మంజూరులో అవకతవకల నేపథ్యంలోనే ఈఎంఐ విధానం అయితే బాగుంటుందని ఆర్‌బీఐ భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వాస్తవానికి, బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వడంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని సెప్టెంబర్ 30న ఆర్బీఐ సర్క్యులర్‌లో పేర్కొంది. బంగారంపై రుణాలు అందించే సంస్థల పనితీరులో అవకతవకలు జరిగినట్లు ఆర్‌బీఐ గుర్తించింది. రుణాల సోర్సింగ్, మదింపు కోసం ఉపయోగించే థర్డ్ పార్టీల్లో అనేక లోపాలు ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఆభరణాల వేలంలోనూ పారదర్శకత లేదనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. ఇటీవల గోల్డ్ రుణాల్లో భారీగానే వృద్ధి ఉందని రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ అభిప్రాయపడింది. వ్యవస్థీకృత రుణదాతల పోర్ట్‌ఫోలియో మార్చి 2025 నాటికి రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకుల ఆభరణాల రుణాలు 51 శాతం పెరిగి రూ.1.4 లక్షల కోట్లకు చేరినట్లు ఆర్‌బీఐ గణాంకాలు పేర్కొన్నాయి.

## గోల్డ్ లోన్లకూ ఈఎంఐలు

**పరిచయం చేసే యోచనలో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు**

**రుణాల మంజూరులో లోపాల్ని గుర్తించిన ఆర్బీఐ**




గోల్డ్ లోన్లకూ త్వరలో ఈఎంఐలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం గృహ, వాహన, వ్యక్తిగత, విద్యా తదితర రుణాలకే నెలవారీ వాయిదా చెల్లింపుల (ఈఎంఐ) సౌకర్యం ఉన్నది. బంగారాన్ని తాకట్టు పెట్టి తీసుకునే అప్పులకు ఈ సదుపాయం లేదు. అయితే ఈ రుణాల మంజూరులో ఆర్బీఐ రకరకాల లోపాలను గుర్తించింది. దీంతో బ్యాంకులు, గోల్డ్ లోన్ కంపెనీల వంటి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు బంగారంపై రుణాలకూ ఈఎంఐలను తేవాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

**ఇదీ సంగతి..**

బంగారు ఆభరణాలను తనఖా పెట్టి తీసుకునే రుణాల్లో లోపాలను గుర్తించామని ఈ సెప్టెంబర్ 30న ఓ సర్క్యులర్‌లో ఆర్బీఐ తెలిపింది. విలువ, పరిశీలన, రుణగ్రహీత ఆర్థిక సామర్థ్యం, వేలం వంటి అంశాల్లో బ్యాంకులు, రుణదాతలు నిర్లక్ష్యం చేస్తున్నారన్నది. తీసుకున్న అప్పును తిరిగి చెల్లిస్తారా? లేదా? అన్నది చూడాలని ఆర్బీఐ అంటున్నది. దీంతో ఈఎంఐ ఆధారిత వ్యవస్థను గోల్డ్ లోన్లకూ తేవాలనుకుంటున్నట్టు బ్యాంకర్లు చెప్తున్నారు. కాగా, సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకులు రూ.1.4 లక్షల కోట్ల గోల్డ్ లోన్లను ఇచ్చాయి. గతంతో పోల్చితే 51 శాతం పెరిగాయి.

## వరుస పతనాలకు బ్రేక్

**సెన్సెక్స్ 239, నిఫ్టీ 65 పాయింట్ల లాభం**



దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. బ్యాంకింగ్, ఐటీ, వాహన షేర్ల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడైనప్పటికీ సూచీలు లాభాల్లో ముగిశాయి. వరుసగా నాలుగు రోజులుగా నష్టపోయిన సూచీలు ప్రారంభం నుంచే లాభాల బాట పట్టాయి. ఒక దశలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 239.37 పాయింట్లు అందుకొని 77,578.38 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ ఏడు రోజుల పతనం నుంచి లాభాల్లోకి మళ్లింది. మార్కెట్ ముగిసే సమయానికి 64.70 పాయింట్లు అందుకొని 23,518.50 వద్ద స్థిరపడింది. గత ఏడు సెషన్లలో నిఫ్టీ 1,030 పాయింట్లు లేదా 4.3 శాతం పతనం కాగా, సెన్సెక్స్ 3,000 పాయింట్లు తగ్గి 77,300కి పడిపోయిన విషయం తెలిసిందే. ఎఫ్ఐఐలు అమ్మకాలకు మొగ్గుచూపడం, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు, అమెరికా బాండ్ ఈల్డ్ బలపడటం సూచీల పతనానికి ప్రధాన కారణాలు. మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, టాటా మోటర్స్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడగా..రిలయన్స్, ఎస్బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టపోయాయి.

# హైదరాబాద్ ఆఫీస్‌కు గిరాకీ నై

**తగ్గిన కొత్త ఆఫీస్ స్పేస్ సైప్లె, లీజింగ్ 25 శాతం చొప్పున పతనం**

**జూలై-సెప్టెంబర్‌కుగాను వెస్టియన్ నివేదిక**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు పదేండ్లపాటు అత్యధిక డిమాండ్‌ను చూసిన హైదరాబాద్ రియల్టీకి ఇప్పుడు ఆదరణే కరువైపోయింది.అటు హౌజింగ్ మార్కెట్, ఇటు ఆఫీస్ మార్కెట్ రెండూ కుప్పకూలుతున్నాయి మరి. ఎన్నో ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీలు విడుదల చేస్తున్న వరుస నివేదికలే ఇందుకు నిదర్శనం. దేశీయ రియల్టీపై అందులో హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ తీరుతెన్నులపై రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ ఓ రిపోర్టునిచ్చింది. ఇందులో ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఆఫీస్ స్పేస్ సైప్లె, లీజింగ్ 25 శాతం పడిపోయినట్టు తేలింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పరుగులకు బ్రేక్ పడిందా?.. సుమారు దశాబ్దకాలం కనిపించిన డిమాండ్ ఇప్పుడు కనుమరుగైపోతున్నదా?.. అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. కన్సల్టెన్సీ ఏదైనా.. చెప్పేది మాత్రం ఒక్కటే. అదే.. హైదరాబాద్ నిర్మాణ రంగంలో నిస్తేజం ఆవరిస్తున్నదని. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ విడుదల చేసిన తాజా నివేదిక సైతం ఇదే చెప్తున్నది. మంగళవారం వచ్చిన ఈ రిపోర్టు.. హైదరాబాద్‌లోని ఆఫీస్ స్పేస్‌కు గిరాకీ అంతంతమాత్రంగానే ఉన్నట్టు తేల్చింది. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో మార్కెట్‌లోకి కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఆఫీస్ స్పేస్ గతంతో చూస్తే 25 శాతం తగ్గినట్టు పేర్కొన్నది. 4.1 మిలియన్ చదరపు అడుగులకే పరిమితమైనట్టు స్పష్టం చేసింది. అలాగే ఇదే సమయంలో లీజింగ్ కార్యకలాపాలు సైతం 25 శాతం క్షీణించి 2.79 మిలియన్ చదరపు అడుగుల వద్దే ఉన్నట్టు వెల్లడైంది.

**రివర్స్ గేర్‌లో..**

దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలకు తమ కార్యాలయాల ఏర్పాటుకు ముందు గుర్తొచ్చేదే హైదరాబాద్. ఒకప్పుడు బెంగళూరు, ముంబైలకు ఈ ఘనత దక్కినా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సుమారు పదేండ్లపాటు అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అందించిన సహకారంతో ఆ నగరాల స్థానంలోకి హైదరాబాద్ వచ్చి చేరింది. ఐటీ, ఐటీ అనుబంధ రంగాలు, ఫార్మా, బయోసైన్స్, ఏవియేషన్, డాటా సెంటర్లు ఇలా అన్నింటికీ హైదరాబాదే ప్రధాన కేంద్రంగా విరాజిల్లింది. కానీ ఇప్పుడు ఆ ఉత్సాహం సన్నగిల్లింది. హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకొనేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీంతో ఆఫీస్ స్పేస్ సైప్లె కూడా అందుకు తగ్గట్టుగానే తగ్గుతూ వస్తున్నది. దీనిపై రియల్టీ వర్గాల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి.

**ఢిల్లీ, బెంగళూరుల్లో..**

ఓ వైపు హైదరాబాద్‌లో కొత్తగా వచ్చే ఆఫీస్ స్పేస్ క్షీణిస్తుంటే.. మరోవైపు బెంగళూరు, ఢిల్లీల్లో అది పెరుగుతూపోవడం గమనార్హం. ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో అందుబాటులోకి వచ్చిన నూతన ఆఫీస్ స్పేస్ 3.6 మిలియన్ చదరపు అడుగులు. గతంతో పోల్చితే 33 శాతం ఎక్కువ. అలాగే ఢిల్లీ-ఎన్సీఆర్‌లోనూ 2.3 మిలియన్ చదరపు అడుగులకు ఎగిసింది. మునుపటితో చూస్తే ఇది ఏకంగా 360 శాతం పెరగడం విశేషం. ముంబైలో 0.90 మిలియన్ చదరపు అడుగులతో యథాతథంగా కొత్త ఆఫీస్ స్పేస్ సరఫరా ఉన్నది. చెన్నైలో స్వల్పంగా తగ్గగా, కోల్‌కతాలో ఏ-గ్రేడ్ ఆఫీస్ స్పేస్ సైప్లెనే లేదని వెస్టియన్ చెప్పింది. పుణెలో మాత్రం 26 శాతం తరుగుదల కనిపించింది. దీంతో హైదరాబాద్‌సహా దేశంలోని ఈ ఏడు ప్రధాన నగరాల్లో ఓవరాల్‌గా మార్కెట్‌లోకి కొత్త ఆఫీస్ స్పేస్ రాక 4 శాతం పడిపోయి జూలై-సెప్టెంబర్‌లో 12.8 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైనట్టు వెస్టియన్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

**లీజింగ్‌లో..**

ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో లీజింగ్ కార్యకలాపాలు 84 శాతం ఎగిసి 6.63 మిలియన్ చదరపు అడుగులకు చేరుకున్నాయి. పుణెలో 112 శాతం పెరిగి 2.33 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. చెన్నైలో లీజింగ్ కార్యకలాపాలు యథాతథంగానే ఉండగా, ముంబైలో స్వల్ప క్షీణత కనిపించింది. ఢిల్లీ-ఎన్సీఆర్‌లో 17 శాతం, కోల్‌కతాలో 45 శాతం తగ్గాయి. ఇక బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో డిమాండ్ ఉన్నట్టు వెస్టియన్ చెప్తున్నది.

# నేడు స్టాక్ మార్కెట్లకు సెలవు కానీ సాయంత్రం మాత్రం




దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఉదయం క్లోజ్‌లో ఉంటాయి. నేడు మహారాష్ట్ర ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో బంద్ ఉంటాయని ప్రకటించారు. కానీ సాయంత్రం మాత్రం కొన్ని రకాల ట్రేడింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. ఆ విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. నేడు (నవంబర్ 20) బుధవారం స్టాక్ మార్కెట్‌లో ఉదయం సమయంలో ట్రేడింగ్ ఉండదు. ఈరోజున ఈక్విటీ, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ), సెక్యూరిటీస్ లెండింగ్ అండ్ బారోయింగ్ విభాగాల్లో ఎలాంటి ట్రేడింగ్ ఉండదని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బీఎస్ఈలు ప్రకటించాయి. అయితే మహారాష్ట్రలో ఈరోజు అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కమోడిటీ మార్కెట్ బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూసివేయబడుతుంది.

**సాయంత్రం మాత్రం...**

అయితే సాయంత్రం సెషన్‌లో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ట్రేడింగ్ కొనసాగుతుంది. ఇది సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 11:55 గంటల వరకు తెరిచే ఉంటుంది. కొన్ని వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు రాత్రి 9 గంటల వరకు జరుగుతాయి. ఎన్నికల సంఘం మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తేదీలను అక్టోబర్ 15, 2024న ప్రకటించింది. ఈ క్రమంలో 288 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు జరుగుతుండగా, 4,136 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు శనివారం నవంబర్ 23, 2024న జరుగుతుంది.

**ఈరోజు బ్యాంకులకు కూడా సెలవు...**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యాలెండర్ ప్రకారం నవంబర్ 20 న మహారాష్ట్ర అంతటా అన్ని బ్యాంకులు మూసివేయబడతాయి. అంతరాయం లేని ఆర్థిక లావాదేవీలను నిర్ధారించడానికి, యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు ప్రకటించారు.

నిన్న మార్కెట్ ఎలా ఉంది?

భారత స్టాక్ మార్కెట్లో వరుసగా ఏడు రోజు క్షీణత మంగళవారంతో ముగిసింది. సెన్సెక్స్ 239.37 పాయింట్ల లాభంతో 77,578.38 వద్ద, నిఫ్టీ-50 64.70 పాయింట్ల లాభంతో 23,472.75 వద్ద ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు పెరగడం మార్కెట్‌ను బలపరిచింది. దేశీయ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కూడా ఇండెక్స్‌కు మద్దతునిచ్చాయి. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ 1,100 పాయింట్లు పెరిగింది. అయితే నిఫ్టీలోని 50 కంపెనీలలో 27 కంపెనీల షేర్లు చివరి గంటలో అమ్మకాల కారణంగా లాభాలు పరిమితమయ్యాయి.

**చివరి సమయంలో...**

కానీ ట్రేడింగ్ చివరి గంటలో రష్యా, ఉక్రెయిన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత కారణంగా విదేశీ పెట్టుబడిదారులు భారీ అమ్మకాల కారణంగా మార్కెట్ లాభాలను కోల్పోయింది. మంగళవారం నాటి సెషన్‌లో విదేశీ ఇన్వెస్టర్లు రూ. 3411 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.2783.89 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. అక్టోబర్ 2024 తర్వాత విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు నవంబర్ నెలలో కొనసాగుతాయి. నవంబర్ మొదటి పక్షం రోజుల్లో విదేశీ ఇన్వెస్టర్లు రూ.22420 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

# రోజుకు రూ.7 డిపాజిట్‌తో నెలకు రూ.5000 పెన్షన్ మోడీ సర్కార్ అద్భుతమైన స్కీమ్




ప్రతి ఒక్కరూ తమ సంపాదన నుండి కొంత మొత్తాన్ని ఆదా చేయడానికి ప్రయత్నిస్తారు. వారి డబ్బు సురక్షితంగా ఉన్న ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. అలాగే మంచి రాబడిని కూడా పొందుతారు. ఇది కాకుండా, కొంతమంది తమ వృద్ధాప్యాన్ని దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి పెట్టడంతోపాటు పెట్టుబడి నుండి పదవీ విరమణ చేసిన తర్వాత ప్రతి నెలా ఒకేసారి మొత్తం లేదా పెన్షన్ పొందే పథకం కోసం చూస్తారు. ఈ సందర్భంలో, ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజన చాలా ప్రజాదరణ పొందింది. దీని చందాదారుల సంఖ్య 7 కోట్లకు చేరింది. ప్రభుత్వ అటల్ పెన్షన్ యోజన పదవీ విరమణ తర్వాత ఎటువంటి ఆర్థిక సమస్యలు లేకుండా వృద్ధాప్యాన్ని సరదాగా గడపడానికి బాగా ప్రాచుర్యం పొందింది. ప్రభుత్వం పెన్షన్‌కు హామీ ఇస్తుంది. మీరు ప్రతి నెలా చిన్న మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా మీ వృద్ధాప్యాన్ని ఆర్థికంగా బలోపేతం చేయవచ్చు. ప్రతిరోజూ ఒక కప్పు టీ ధర కంటే తక్కువ పొదుపు చేయడం ద్వారా మీరు ప్రతి నెలా రూ. 5000 పెన్షన్ పొందవచ్చు. ప్రభుత్వం అమలు చేస్తున్న అటల్ పెన్షన్ యోజన ద్వారా వృద్ధాప్యాన్ని హాయిగా గడపాలన్న కల నెరవేరుతుంది. ఇందులో రూ. 1,000 నుండి రూ. 5,000 వరకు పెన్షన్ పొందవచ్చు. ఈ పథకంలో పెట్టుబడికి వయోపరిమితి 18 నుండి 40 సంవత్సరాల వరకు నిర్ణయించబడింది.

**ప్రతి నెలా 5000 రూపాయల పెన్షన్**

ఈ పథకం కింద పింఛను పొందాలంటే కనీసం 20 ఏళ్లపాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అంటే, మీకు 40 ఏళు నిండి ఇంకా పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే, మీకు 60 ఏళ్ల వచ్చిన వెంటనే మీకు పెన్షన్ రావడం ప్రారంభమవుతుంది. మీ వయస్సు 18 సంవత్సరాలు అనుకుందాం.. ఆపై ప్రతి నెలా 210 రూపాయలు డిపాజిట్ చేయడం ద్వారా పెన్షన్ పొందవచ్చు. ఈ పథకంలో రోజుకు కేవలం 7 రూపాయలు మాత్రమే. మీరు 60 తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ పొందవచ్చు. మరోవైపు, మీకు 1,000 రూపాయల పెన్షన్ కావాలంటే, మీరు ఈ వయస్సులో ప్రతి నెలా 42 రూపాయలు మాత్రమే డిపాజిట్ చేయాలి. మీ వయస్సును బట్టి పెన్షన్ కోసం కొంత మొత్తాన్ని ప్రతి నెల డిపాజిట్ చేయాల్సి ఉంటుందని గుర్తించుకోండి. అటల్ పెన్షన్ యోజనలో చేరడం ద్వారా భార్యాభర్తలిద్దరూ నెలకు 10 వేల రూపాయల వరకు పెన్షన్ పొందవచ్చు. మరోవైపు 60 ఏళ్లలోపు భర్త చనిపోతే భార్యకు పింఛన్ సౌకర్యం లభిస్తుంది. భార్యాభర్తలిద్దరూ మరణించినప్పుడు, నామినీకి మొత్తం డబ్బు తిరిగి వస్తుంది. ఇందులో మీ ఇన్వెస్ట్‌కు రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు.

### సుజ్లాన్ ఎనర్జీ టార్గెట్ ప్రైజ్ ని

# అప్ గ్రేడ్ చేసిన మోర్గాన్ స్టాన్లీ

దీంతో భారీగా లాభపడి అప్పర్ సర్క్యూట్ ని టచ్ చేసిన షేర్ ధర...



ఎనర్జీ సెక్టార్ కి చెందిన లార్జ్ క్యాప్ కేటగిరి స్టాక్ అయిన సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ షేర్లు ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో ఏకంగా 5 శాతం లాభపడి అప్పర్ సర్క్యూట్ ని టచ్ చేయడం జరిగింది. లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన ఎనర్జీ సెక్టార్ స్టాక్ అయిన సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ షేర్లు ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో సుజ్లాన్ ఎనర్జీ షేరు ఏకంగా 5 శాతం లాభపడి అప్పర్ సర్క్యూట్ ని టచ్ చేయడం జరిగింది. ప్రముఖ గ్లోబల్ బ్రోకరేజ్ కంపెనీ అయిన మోర్గాన్ స్టాన్లీ, సుజ్లాన్ ఎనర్జీ షేరుకి బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ని అప్ గ్రేడ్ చేయడంతో ఈ కంపెనీ షేరులో భారీ ర్యాలీ కనిపించింది. దీనిలో భాగంగా సుజ్లాన్ ఎనర్జీ షేర్ కి రూ. 71 టార్గెట్ ప్రైజ్ ని ఇస్తున్నట్లు బ్రోకరేజ్ కంపెనీ తెలిపింది. కమోడిటీ ట్రేడింగ్‌లో ఎక్కువ లాభాలు మూటకట్టుకోవడం ఎలా? కేవలం రూ. 999 కే ఆ రహస్యం తెలుసుకోండి గత మూడు ట్రేడింగ్ సెషన్స్ నుంచి ఈ కంపెనీ షేరు లాభాల్లో ట్రేడ్ అవుతుంది. మరొకవైపు సుజ్లాన్ ఎనర్జీ షేరు గత ఏడాది కాలంలో 50 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ఇటీవల ఈ కంపెనీ షేర్ భారీగా పతనం అవ్వడం జరిగింది. సెప్టెంబర్ నెల చివరి నాటికి రూ. 84 లుగా ఉన్న షేర్ ధర ప్రస్తుతం రూ. 62 ధర వద్ద ట్రేడ్ అవుతుంది. దీని అర్థం కేవలం 50 రోజుల్లో ఈ షేర్ ధర రూ. 22 పతనం అవ్వడం విశేషం. ఈ కంపెనీ షేర్ అవుట్ లుక్ ని ఒకసారి పరిశీలిస్తే, ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ షేరు ధర 5 శాతం లాభాపడి అప్పర్ సర్క్యూట్ ని టచ్ చేసి రూ. 62.2 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 86.04 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 33.90 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు ధర సుమారు 7 శాతం లాభాన్ని, అలాగే గత నెల రోజుల్లో సుమారు 12 శాతం నష్టాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో సుమారు 41 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో 50 శాతం లాభాన్ని, ఇక గత ఐదు సంవత్సరాలలో ఏకంగా 2781 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ సుమారు రూ. 84,910 కోట్లుగా ఉంది. జొమాటో షేర్ పై బుల్లిష్ గా ఉన్న మోర్గాన్ స్టాన్లీ... టార్గెట్ ప్రైజ్ ని భారీగా పెంచేసిన గ్లోబల్ బ్రోకరేజ్ కంపెనీ.. మార్కెట్లు నష్టాల్లో ఉన్నా కూడా ఏకంగా 12 శాతం లాభాపడి సరికొత్త 52 వారాల గరిష్ట స్థాయిని టచ్ చేసిన నాల్కో షేర్స్.. కారణం ఏంటో తెలుసా? గత 10 రోజుల నుంచి వరుసగా అప్పర్ సర్క్యూట్స్.. జస్ట్ 12 నెలల్లో ఏకంగా 5497 శాతం లాభాన్ని అందించిన మల్టీబ్యాగర్ స్టాక్. కంపెనీ ప్రొఫైల్ ని ఒకసారి పరిశీలిస్తే, సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ అనేది దేశంలో విండ్ టర్బైన్స్ ను తయారు చేసే ప్రముఖ కంపెనీగా పేరు పొందింది. ఈ కంపెనీని 1995వ సంవత్సరంలో తుల్సి తంతి ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం ఈ కంపెనీ మహారాష్ట్ర రాష్ట్రంలోని లోని పూణే కేంద్రంగా తమ వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ఇక జూన్ 2024 నాటికి ఈ కంపెనీలో మొత్తం 7700 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

## బోనస్ షేర్లకు ఆమోదం తెలుపనున్నట్లు ప్రకటించిన మల్టీబ్యాగర్ స్టాక్

అప్పర్ సర్క్యూట్ లో లాక్ అయిన షేర్లు..



టెక్స్టైల్స్ సెక్టార్ కి చెందిన స్మాల్ క్యాప్ కేటగిరి స్టాక్ అయిన కిటెక్స్ గార్మెంట్స్ లిమిటెడ్ బోర్డు అఫ్ డైరెక్టర్స్ బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలుపనున్నట్లు ప్రకటించడంతో ఈరోజు ట్రేడింగ్ లో ఈ కంపెనీ షేర్ ధర ఏకంగా 5 శాతం లాభపడి అప్పర్ సర్క్యూట్ ని టచ్ చేయడం జరిగింది. బోనస్ షేర్లకు ఆమోదం తెలుపనున్నట్లు ప్రకటించిన మల్టీబ్యాగర్ స్టాక్.. అప్పర్ సర్క్యూట్ లో లాక్ అయిన షేర్లు.. బోనస్ షేర్లకు ఆమోదం తెలుపనున్నట్లు ప్రకటించిన మల్టీబ్యాగర్ స్టాక్.. అప్పర్ సర్క్యూట్ లో లాక్ అయిన షేర్లు.. స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన టెక్స్టైల్స్ సెక్టార్ స్టాక్ అయిన కిటెక్స్ గార్మెంట్స్ లిమిటెడ్ (%ఖఝవఞ +ఘతీఎవత్ం ాఅఎఝవస%), తమ వాటాదారులకు గుడ్ న్యూస్ ని ప్రకటించనుంది. వచ్చే వారం జరగనున్న కంపెనీ బోర్డు అఫ్ డైరెక్టర్స్ సమావేశంలో బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలుపనున్నట్లు కంపెనీ ప్రకటించింది. దీంతో ఈరోజు ట్రేడింగ్ లో ఈ కంపెనీ షేర్ ధర ఏకంగా 5 శాతం లాభపడి అప్పర్ సర్క్యూట్ ని టచ్ చేయడం జరిగింది. మరొకవైపు ఈ కంపెనీ షేరు గత ఏడాది కాలంలో 203 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించి మల్టీబ్యాగర్ స్టాక్ గా నిలిచింది. కమోడిటీ ట్రేడింగ్‌లో ఎక్కువ లాభాలు మూటకట్టుకోవడం ఎలా? కేవలం రూ. 999 కే ఆ రహస్యం తెలుసుకోండి

**బోనస్ షేర్స్ :** కంపెనీ ఎక్స్చేంజ్ ఫైలింగ్ ప్రకారం, వచ్చే వారం జరగనున్న కంపెనీ బోర్డు అఫ్ డైరెక్టర్స్ సమావేశంలో బోనస్ షేర్ల జారీకి సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించి ఆమోదం తెలుపడానికి కంపెనీ బోర్డు అఫ్ డైరెక్టర్స్ చర్చించనున్నారని కంపెనీ తమ ఎక్స్చేంజ్ ఫైలింగ్ లో తెలిపింది. దేశీయ స్టాక్ మార్కెట్ లో లిస్ట్ అయిన చాలా కంపెనీలు తమ కార్పొరేట్ యాక్షన్స్ లో భాగంగా తమ షేర్ హోల్డర్స్ కి ఉచితంగా బోనస్ షేర్లను జారీ చేస్తూ ఉంటాయి.

**స్టాక్ అవుట్ లుక్ :** ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో కిటెక్స్ గార్మెంట్స్ లిమిటెడ్ షేరు ధర 5 శాతం లాభపడి అప్పర్ సర్క్యూట్ ని టచ్ చేసి రూ. 635.30 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 678.70 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 177 గా ఉంది. గత వారం రోజులలో ఈ షేరు సుమారు 6 శాతం లాభాన్ని, అలాగే గత నెల రోజులల్లో ఈ షేరు సుమారు 31 శాతం లాభాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో ఈ షేరు సుమారు 189 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో ఈ షేరు సుమారు 203 శాతం రాబడిని, ఇక గత ఐదు సంవత్సరాలలో 568 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ సుమారు రూ. 4220 కోట్లుగా ఉంది. కిటెక్స్ గార్మెంట్స్ లిమిటెడ్ అనేది 24 నెలల లోపు వయస్సు కలిగిన పిల్లలకు రెడీ టూ వేర్ గార్మెంట్స్ ని తయారు చేయడంతో పాటు పెద్ద వారికి ఊలుతో నేసిన అండర్ వేర్స్ ని తయారు చేసే ప్రముఖ కంపెనీ. ఇక ఈ కంపెనీని 1992 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం ఈ కంపెనీ కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులం కేంద్రంగా తమ కార్యాకలాపాలను నిర్వహిస్తుంది. జూన్ 2024 నాటికి ఈ కంపెనీలో కేవలం 4951 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

## రూ.213 కోట్ల భారీ జరిమానా అప్పీల్‌కు వెళ్లనున్న మెటా




మార్క్ జుకర్‌బర్గ్ ఆధీనంలోని ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ మాతృసంస్థ అయిన మెటా కు భారీ షాక్ తగిలింది. దాని అనుబంధ సంస్థ అయిన వాట్సాప్ ప్రైవసీ విధానం ద్వారా మార్కెట్ ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేసిన కారణంగా కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా మెటా ప్లాట్‌ఫామ్‌కు భారీ జరిమానా విధించింది. ఏకంగా రూ.213.14కోట్ల జరిమానా వేసింది. అయితే, సీసీఐ నిర్ణయంపై మెటా తాజాగా స్పందించింది. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. సీసీఐ నిర్ణయంతో తాము ఏకీభవించడం లేదని తెలిపింది. 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ కారణంగా యూజర్ల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లలేదని తెలిపింది. దీనిపై అప్పీల్‌కు వెళ్లే యోచనలో ఉన్నట్లు వెల్లడించింది. కాగా, ప్రైవసీ విధానానికి సంబంధించి 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ ప్రకారం.. వాట్సప్ సేవలను పొందడం కొనసాగించాలంటే, ఇందులో లభించే డేటాను మెటా కంపెనీలతో పంచుకునేందుకు వినియోగదారులు తప్పనిసరిగా అంగీకరించాలి. 2016 నాటి విధానం ప్రకారం.. ఈ విషయంలో వినియోగదారులదే తుది నిర్ణయం. అయితే, అందుకు భిన్నంగా కొత్త విధానాన్ని అమలు చేసినందుకు ఈ మెటాకు సీసీఐ ఫైన్ వేసింది. ఇలాంటి పద్ధతులు సరికాదని, తమ వివరాలను మెటాతో పంచుకోవాలా, వద్దా అని నిర్ణయించుకునే హక్కును వినియోగదారులకు ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఇవ్వాలని సీసీఐ స్పష్టం చేసింది. ఐదేళ్ల వరకు ప్రకటనల ప్రయోజనాల కోసం మెటా కంపెనీలతో యూజర్ డేటాను పంచుకోవడం నిలిపివేయాలని వాట్సాప్‌ను సీసీఐ ఆదేశించింది.

# జియో బంపర్ ఆఫర్ రూ.601కే ఏడాదంతా అన్‌లిమిటెడ్ 5జీ డేటా!




జియో యూజర్లకు బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది రిలయన్స్ జియో. జియో 5జీ వోచర్ తెచ్చింది. కేవలం రూ.601 పెట్టి వోచర్ తీసుకుంటే ఏడాది పాటు అన్‌లిమిటెడ్ 5జీ డేటాను పొందవచ్చని తెలిపింది. మరి ఇది ఎవరికి వర్తిస్తుంది? అనేది ఇప్పుడు మనం తెలుసుకుందాం. మీరు 25-45 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారా? మీ కొరకు తయారు చేయబడ్డ టర్మ్ ప్లాన్ ఇదిగో దేశీయ దిగ్గజ టెలికాం సంస్థ రిలయన్స్ జియో తమ కస్టమర్ల కోసం ఎప్పటికప్పుడు కొత్త కొత్త రీఛార్జ్ ప్లాన్లు తీసుకొస్తోంది. ఇటీవలి కాలంలో బీఎస్ఎన్ఎల్ నుంచి గట్టి పోటీ ఎదురవుతున్న క్రమంలో తమ నెట్‌వర్క్ వీడుతున్న యూజర్లను అట్టిపెట్టుకునేందుకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తోంది. ఇప్పుడు మరో సరికొత్త ఆఫర్ తీసుకొచ్చింది. 5జీ వోచర్ తీసుకొచ్చింది. దీని ద్వారా సంవత్సర కాలం పాటు 5జీ డేటాను వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. అందుకు కేవలం రూ.601తో రీఛార్జ్ చేసుకోవాలి. ఈ మేరకు రూ.601 అన్‌లిమిటెడ్ అప్‌గ్రేడ్ వోచర్ తెచ్చింది రిలయన్స్ జియో ప్రస్తుత 4జీ వినియోగదారులు సైతం ఈ వోచర్ ఉపోయగించుకుని 5జీ సేవలను ఆనందించవచ్చని జియో ఓ ప్రకటనలో తెలిపింది. మొదట జియో 5జీ సేవలు ప్రారంభించినప్పుడు 5జీ స్మార్ట్ ఫోన్, నెట్‌వర్క్ ఉన్న వారందరికీ వెల్‌కమ్ ఆఫర్ ద్వారా ఫ్రీగా 5జీ డేటా అందించింది. రూ.239 అంతకంటే ఎక్కువ మొత్తంలో రీఛార్జ్ చేసిన వారందరికీ ఈ 5జీ డేటా అన్‌లిమిటెడ్‌గా ఇచ్చింది. కానీ, ఈ ఏడాది 2024, జులై నెలలో రీఛార్జ్ ప్లాన్ల ధరలను సవరించింది. ఆ తర్వాత అపరిమిత 5జీ డేటు ఇచ్చేందుకు పరిమితులు విధించింది. రోజుకు 2 జీబీ డేటా అందించే ప్లాన్ రీఛార్జ్ చేసిన వారికి మాత్రమే ట్రూ 5జీ ఉచిత డేటాను అందిస్తోంది. కనీసం నెలకు రూ.349 రీఛార్జ్ చేసుకున్న వారికి మాత్రమే ప్రస్తుతం ఉచిత 5జీ డేటా అందుతోంది. దీంతో రోజుకు 1 జీబీ, 1.5 జీబీ డేటా ప్లాన్లు రీఛార్జ్ చేసుకునే వారికి ఉచిత ట్రూ 5జీ డేటా అందడం లేదు. ఈ క్రమంలోనే తక్కువ డేటా ప్లాన్లు తీసుకునే వారికి సైతం 5జీ సేవలు అందించేందుకు ఇటీవలే రూ.51, రూ.101, రూ.151 బూస్టర్ ప్లాన్లు తీసుకొచ్చింది జియో. తాజాగా ఏడాది పాటు అన్‌లిమిటెడ్ గా 5జీ డేటాను అందించేందుకు రూ.601 డేటా వోచర్ తీసుకొచ్చింది. దీన్ని మై జియో యాప్‌లో కొనుగోలు చేసి యాప్‌లోనే యాక్టివేట్ చేసుకోవచ్చు. అంతే కాదు ఈ వోచర్‌ను తమ స్నేహితులకూ గిఫ్ట్ మాదిరిగా అందించవచ్చని జియో తెలిపింది.

# కేంద్రం కీలక నిర్ణయం ఆ నాలుగు ప్రభుత్వ బ్యాంకుల్లో వాటా విక్రయం కారణాలు ఇవే




గత కొంత కాలంగా కేంద్రం చాలా ప్రభుత్వ సంస్థల్ని ప్రైవేటీకరించిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో కొన్ని బ్యాంకుల్లో పెద్ద మొత్తంలో వాటా విక్రయించింది కూడా. ఇప్పుడు మరోసారి నాలుగు ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకులకు సంబంధించి కఠిన నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. వీటిల్లో కూడా వాటాను విక్రయించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. త్వరలోనే కేబినెట్ ఆమోదం లభించనుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో చాలా వాటిల్లో వాటాను విక్రయించడం లేదా ప్రైవేటీకరణ చేయడం చూశాం. ఇంకా.. కొన్నింటిని విలీనం చేయడం జరిగింది. ఈ క్రమంలోనే ఎస్బీఐ సబ్ బ్రాంచులన్నీ కలిసి ఎస్బీఐగా అవతరించాయి. ఇతర చిన్న బ్యాంకులు కొన్ని కూడా కలిసి విలీనమయ్యాయి. ఇప్పటికీ ఈ ప్రాసెస్ ఇంకా జరుగుతూనే ఉంది. తాజాగా మోదీ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దేశంలోని నాలుగు దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో.. మైనార్టీ వాటాలను విక్రయించాలనే విషయాన్ని కేంద్రం పరిశీలిస్తుందని.. ఈ విషయాన్ని ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు ఇప్పటికే మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దేశీయ మార్కెట్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనలకు అనుగుణంగా ఈ వాటాల విక్రయం జరగనున్నట్లు తెలుస్తోంది. ఇక రాయిటర్స్ కథనం ప్రకారం.. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు, యూకో బ్యాంకుల్లో కేంద్రం ఇప్పుడు వాటా తగ్గించుకునేందుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఈ ప్రతిపాదనను కేంద్రానికి పంపించగా.. రాబోయే కేబినెట్ సమావేశంలో దీనికి ఆమోదం లభించే అవకాశం ఉందని సమాచారం. ఓపెన్ మార్కెట్లో ఆఫర్ ఫర్ సేల్ రూపంలో వాటా విక్రయించాలన్న అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. వెబ్‌సైట్‌లోని డేటా ప్రకారం చూస్తే.. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోనే ప్రభుత్వానికి 93 శాతం వాటా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో 96.4 శాతం, యూకో బ్యాంకులో 95.4 శాతం అదే విధంగా పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో 98.3 శాతం కంటే ఎక్కువ వాటా ఉంది. అయితే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం అన్ని నమోదిత కంపెనీల్లో పబ్లిక్ షేర్ హోల్డింగ్ 25 శాతం ఉండాలి. ఈ నిబంధనల నుంచి ప్రభుత్వ యాజమాన్య సంస్థలకు 2026 ఆగస్టు వరకు సెబీ మినహాయింపు కల్పించింది. ఈ క్రమంలోనే ఈ నిబంధనలకు అనుగుణంగా 75 శాతం కంటే దిగువకు తెచ్చేందుకు బ్యాంకులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే వాటా విక్రయించేందుకు చూస్తున్నాయి. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు.

# రెండు రోజుల్లో 5 శాతం పెరిగి స్మాల్ క్యాప్ ఈవీ స్టాక్ ధర క్యూ2 లో అదిరిపోయే లాభాలు









విద్యుత్ వాహన రంగానికి చెందిన స్మాల్ క్యాప్ స్టాక్ మెర్క్యూరీ ఈవీ టెక్ లిమిటెడ్ షేరు ధర వరుసగా రెండు సెషన్లలో కలిపి 5 శాతానికిపైగా వృద్ధి నమోదు చేసింది. ఈ కంపెనీ ఈవీల తయారీ, ట్రేడింగ్, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తుల వ్యాపారంలో నిమగ్నమై ఉంది. కాగా, కంపెనీ క్యూ2 ఫలితాలు ప్రకటించిన తర్వాత షేరు ధర పైపైకి దూసుకుపోతుంది. ఆదాయం, లాభాల్లో భారీ వృద్ధి నమోదు కావడంతో ఇన్వెస్టర్లు ఈ స్టాక్ ను కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఫలితంగా షేరు ధర పెరుగుతోంది. రెండు రోజుల్లో 5 శాతం పెరిగి స్మాల్ క్యాప్ ఈవీ స్టాక్ ధర.. క్యూ2 లో అదిరిపోయే లాభాలు. కమోడిటీ ట్రేడింగ్‌లో ఎక్కువ లాభాలు మూటకట్టుకోవడం ఎలా? కేవలం రూ. 999 కే ఆ రహస్యం తెలుసుకోండి

### క్యూ2 ఫలితాలు ఇలా..

సెప్టెంబర్ తో ముగిసిన రెండో త్రైమాసికంలో మెర్క్యూరీ ఈవీ టెక్ లిమిటెడ్ రెవెన్యూ రూ. 19.48 కోట్లకు పెరిగింది. జూన్ త్రైమాసికంతో పోల్చితే ఇది 403 శాతం అధికం. అలాగే నికర లాభం రూ. 1.6 కోట్లుగా నమోదైంది. ఇది క్యూ1 తో పోల్చితే 226 శాతం అధికం కావడం గమనార్హం. కంపెనీ ఆర్థికంగా మంచిపనితీరు కనబర్చడం స్టాక్ పై సానుకూల ప్రభావం చూపింది. ఈ కంపెనీలో ప్రమోటర్లు 62.10 శాతం వాటాను కలిగి ఉన్నారు. ఫారెన్ ఇన్వెస్టర్లు 0.16 శాతం, జనరల్ పబ్లిక్ 37.73 శాతం వాటాను కలిగి ఉన్నారు. మెర్క్యూరీ ఈవీ టెక్ లిమిటెడ్ 1986 లో ఏర్పాటైంది. భారతదేశ విద్యుత్ వాహన రంగంలో మంచి గుర్తింపు పొందింది. స్కూటర్ల నుంచి వింటేజ్ కార్ల వరకు విభిన్న రకాల ఈవీలను తయారు చేస్తుంది.

### స్టాక్ పనితీరు..

మెర్క్యూరీ ఈవీ షేరు ధర ప్రస్తుతం రూ. 103 వద్ద ట్రేడ్ అవుతోంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట స్థాయి రూ. 143 గానూ, 52 వారాల కనిష్ట స్థాయి రూ. 64 గానూ ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 1,960 కోట్లుగా ఉంది. ఈ కథనం కేవలం సమాచారం కోసం మాత్రమే. స్టాక్ రికమండేషన్ కాదు. విశ్లేషకుల సొంత అభిప్రాయాలను తెలియజేస్తుంది. స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేసే ముందు నిపుణుల సలహా తీసుకుంటే మంచిది.

# గోల్డ్ రేట్స్ తగ్గే ఛాన్స్? ఎలాగో తెలిస్తే పండుగ చేసుకుంటారు



బంగారం ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి..! ఇప్పుడు కొనాలంటే కచ్చితంగా కష్టమే. ఎందుకంటే బంగారం ధరలు పైపైకి ఎగబాకి కొండెక్కి కూర్చుకున్నాయి. మరి 2026లో బంగారం ధరలు ఎలా ఉండబోతున్నాయి. ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందామా.. ఓ సారి లుక్కేయండి మరి. మన ఇండియన్ మహిళలకు బంగారంపై మక్కువ మరీ ఎక్కువే. అందుకేనేమో రిజర్వ్ బ్యాంక్ దగ్గర ఉండే గోల్డ్ నిల్వల కంటే.. భారత మహిళల దగ్గరే గోల్డ్ ఎక్కువ ఉంది. అయితే ఇప్పుడు గణనీయంగా పెరిగిన ధరలకు.. కొనాలంటేనే భయపడుతున్నారు జనాలు. మరి 2026లో గోల్డ్ రేట్స్ ఎలా ఉండబోతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ఆసియా మార్కెట్లలో బంగారు ఆభరణాల కొనుగోళ్లు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. చైనాలో బంగారు నగలపై పన్ను మినహాయింపును తొలగించడమే దీనికి ప్రధాన కారణమని విశ్లేషకులు అంటున్నారు. దీంతో ఇకపై బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తే కచ్చితంగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ పన్ను భారం కారణంగా ప్రజలు బంగారు ఆభరణాలను కొనుగోలు చేయడాన్ని తగ్గించారని నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం ధరలు ఇప్పటికే భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రజలు ఆభరణాలు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపించడం లేదు. ఫలితంగా, ఆభరణాల మార్కెట్లో కస్టమర్ల నుంచి డిమాండ్ కొరవడింది. ఈ డిమాండ్ లేమి కారణంగా, రాబోయే కొత్త సంవత్సరంలో బంగారు ధరలు కొంతమేర తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, దీనికి వ్యతిరేకంగా ఇతర దేశాల్లో బంగారం ధర మళ్లీ రికార్డులు బద్దలు కొడుతూ ముందుకు దూసుకువెళ్తున్నాయి. పసిడి ధరలు నెల రోజుల క్రితం గరిష్ట స్థాయిని తిరిగి అందుకున్నాయి. బంగారం ధరలు పెరగడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్లో జరుగుతున్న పరిణామాలే అని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా అమెరికాలో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. దీంతో అమెరికా డాలర్ బలహీనపడుతుండగా.. బంగారం ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. పెట్టుబడుదారులు అధిక వడ్డీ వస్తుండటంతో ఫెడరల్ రిజర్వ్ జారీ చేసిన ట్రెజరీ బాండ్లలోపెట్టుబడులు పెడుతుంటారు. అయితే డాలర్ విలువ తగ్గే కొద్దీ. వచ్చే రాబడి తగ్గిపోతుంది. దానితో వారంతా తమ పెట్టుబడులను ట్రెజరీ బాండ్ల నుంచి ఉపసంహరించుకుని, సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు మళ్లుతారు. ఇది బంగారం డిమాండ్‌ను పెంచి, తద్వారా ధరలు పెరగడానికి దారితీస్తుంది. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న ఈ పరిస్థితుల కారణంగానే దేశంలో బంగారం ధర పెరగడం ప్రారంభించిందని నిపుణులు పేర్కొంటున్నారు. రాబోయే కొత్త సంవత్సరం 2026లో బంగారం ధరలు పెరుగుతాయా లేక తగ్గుతాయా అనే సందేహం చాలామందిలో ఉంది. బంగారం ధరల హెచ్చుతగ్గులు ప్రధానంగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల విధానంపై ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. ప్రస్తుతం ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందని వార్తలు వస్తుండటంతో బంగారం ధర 10 నుంచి 20 శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# 6 సెకన్లలోనే 100 కి.మీ స్పీడ్.. ఒక్క చార్జ్‌తో 656 కిలోమీటర్లు.. ఈ రాకాసి కారు చూస్తే



డాష్‌బోర్డ్‌హైటెక్ ను కలిగిన మహీంద్రా మూడు-స్క్రీన్ కాక్‌పిట్, పనోరమిక్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఛార్జింగ్, విశాలమైన బూట్ స్పేస్, అదనపు ట్రంక్ స్పేస్‌ను అందిస్తుంది. ఈ ఫీచర్లు డ్రైవర్, ప్రయాణీకులకు సౌకర్యవంతమైన, అత్యాధునిక అనుభూతిని కలిగిస్తాయి. ఆ వివరాలు ఇలా.. ప్రస్తుతం ఆటోమొబైల్ రంగంలో ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్ భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలోనే మహీంద్రా సంస్థ సరికొత్త ఎలక్ట్రిక్ %ూఖఎ శఖఎ 9వ%ను మార్కెట్‌లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇదొక రాకాసి కారు అని చెప్పొచ్చు. కేవలం 6.8 సెకన్లలోనే సున్నా నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలిగే సామర్థ్యం దీని సొంతం. అలాగే ఈ కారు బ్యాటరీని చార్జ్ చేస్తే.. దాదాపుగా 20 నిమిషాల్లోనే 20 శాతం నుంచి 80 శాతం వరకు ఛార్జ్ అవుతుంది. అంటే..! ఫోన్ చార్జ్ కంటే తక్కువ సమయం అని చెప్పొచ్చు. ఇక ఒక ఫుల్ చార్జ్‌కు ఇది 656 కిలోమీటర్ల వరకు రయ్ రయ్‌మని వెళ్తుంది. డిజైన్ విషయానికి వస్తే.. లో క్లోజ్డ్ గ్రిల్, కనెక్ట్ చేసే లు, ఫ్లేర్డ్ వీల్ ఆర్చ్‌లు, బోల్డ్ స్టైలింగ్ లాంటివి ఉన్నాయి. ఇవి చూపరులను భలేగా ఆకట్టుకుంటాయి. అంతేకాకుండా ఇందులో ఏడు ఎయిర్‌బ్యాగ్‌లు, 360-డిగ్రీ కెమెరా, లెవెల్-2 (అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్), (యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్), (ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్), ఆధునిక సస్పెన్షన్ ఉన్నాయి. ఇవన్నీ కూడా ఈ వాహనాన్ని పర్ఫెక్ట్ ఎలక్ట్రిక్ మోడల్‌గా మారుస్తాయి. డాష్‌బోర్డ్‌హైటెక్ ను కలిగిన మహీంద్రా మూడు-స్క్రీన్ కాక్‌పిట్, పనోరమిక్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఛార్జింగ్, విశాలమైన బూట్ స్పేస్, అదనపు ట్రంక్ స్పేస్‌ను అందిస్తుంది. ఈ ఫీచర్లు డ్రైవర్, ప్రయాణీకులకు సౌకర్యవంతమైన, అత్యాధునిక అనుభూతిని కలిగిస్తాయి. ఈ వాహనం 59 లేదా 79 బ్యాటరీలతో నడుస్తుంది. అలాగే 282 వరకు అవుట్‌పుట్‌ను జనరేట్ చేయగలదు. మహీంద్రా ఎక్స్-షోరూమ్ ధర రూ. 21 లక్షల నుంచి రూ. 31 లక్షల వరకు ఉంటుందని అంచనా. రూపాయల వరకు ఉంటుందని అంచనా. మహీంద్రా భారతీయ ఎలక్ట్రిక్ వాహన మార్కెట్‌లో ఒక బలమైన పోటీదారుగా నిలవనుంది.

# రూ.20 వేల కంటే ఎక్కువ తీసుకున్నా ఫైన్.. త్వరలో ఇన్‌కమ్ ట్యాక్స్ షాకింగ్ రూల్స్..




విత్ డ్రాలకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ కొత్త రూల్స్ తీసుకొచ్చేందుకు సిద్దమవుతోంది. నగదు రూపంలో పెద్ద ట్రాన్సాక్షన్లు జరిగితే ఫైన్ వేయడంతో పాటు నిఘా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. ఈ నిబంధనలు ఏంటి..? జరిమానా ఎంతరవకు ఉంటుంది? అనే వివరాల్లోకి వెళ్తే.. రూ.20 వేల కంటే ఎక్కువ తీసుకున్నా ఫైన్.. త్వరలో ఇన్‌కమ్ ట్యాక్స్ షాకింగ్ రూల్స్.. ఇక సెక్షన్ 269ప్రకారం మీరు ఫ్రెండ్స్ లేదా బంధువుల నుంచి లోన్ లేదా డిపాజిట్ రూపంలో రూ.20 వేలు నగదు రూపంలో తీసుకుంటే సెక్షన్ 271 ప్రకారం మీకు పెనాల్టీ పడొచ్చు. ఇక తిరిగి చెల్లించే విషయంలో కూడా అలాగే పెనాల్టీ పడుతుంది. ఉదాహరణకు మీరు రూ.30 వేలు తీసుకుంటే రూ.30 వేల పెనాల్టీ పడొచ్చు. బ్లాక్ మనీని అడ్డుకునేందుకు, నగదు లావాదేవీలను మరింత పారదర్శకంగా జరిగేలా చూసేందుకు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ త్వరలో కొత్త రూల్స్ తీసుకొచ్చేందుకు కసరత్తులు చేస్తోంది. ఇందులో భాగంగా నగదు లావాదేవీలపై కఠిన నిబంధనలు అమల్లోకి తీసుకురానుందని తెలుస్తోంది. వ్యక్తులు లేదా వ్యాపారులు, సంస్థలు నిర్వహించే లావాదేవీలపై మరింత నిఘా పెట్టనుంది. ఇక నుంచి లెక్కల్లో చూపిన నగదుకు భారీగా జరిమానాలు విధించనుందని సమాచారం. త్వరలో తీసుకురానున్న ఈ రూల్స్ గురించి ఇప్పుడు తెగ చర్చ నడుస్తోంది. ఈ నిబంధనలు ఏంటి..? అమల్లోకి వస్తే ఏం జరుగుతుంది? అనే విషయాలు చూద్దాం ఇక నుంచి స్థిరాస్తి కొనుగోళ్ల విక్రయం సమయంలో రూ.20 వేల కంటే ఎక్కువ నగదు స్వీకరిస్తే.. 100 శాతం వరకు భారీ జరిమానా విధించనున్నారు. ఇక ఒక వ్యక్తి నుంచి ఒకే రోజులో రూ.2 లక్షలకుపైగా నగదు రూపంలో అందుకుంటే ఫైన్ పడుతుంది. ఇక నగదు రూపంలో లోన్లు పొందటంపై పూర్తిగా ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ నిషేధం విధించనుంది. ఇలా చేస్తే భారీగా జరిమానా కట్టాల్సి ఉంటుంది. ఇవే కాకుండా ఆన్‌లైన్, నగదు లావాదేవీలపై మరింత నిఘా పెట్టనున్నారు. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షల కంటే ఎక్కువ బ్యాంక్ నుంచి నగదు విత్ డ్రా చేస్తే.. ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు ఇన్మరేషన్ వెళ్తుంది. ఇక రూ.20 లక్షలకు మంచి విత్ డ్రా ట్రాన్సాక్షన్ జరిగితే టీడీఎస్ చెల్లించాల్సి ఉంటుంది. ఇదే కాకుండా తరచుగా మీ అకౌంట్ల నుంచి పెద్ద మొత్తంలో విత్ డ్రా ట్రాన్సాక్షన్స్ జరిగితే ఆదాయపు పన్ను శాఖ నిఘాలోకి మీరు ఆటోమేటిక్‌గా వెళ్తారు. మీ మీద ఇన్‌కమ్ ట్యాక్స్ రైడ్స్ జరగొచ్చు. ఈ రూల్స్ నుంచి మీరు రక్షణ పొందాలంటే నగదు రూపంలో డబ్బులు స్వీకరించేటప్పుడు రసీదు పొందండి. అలాగే బ్యాంక్స్ ద్వారానే ట్రాన్సాక్షన్లు చేయడం మంచిది. త్వరలోనే ఈ రూల్స్ అమలు చేసే అవకాశముందని తెలుస్తోంది. బ్లాక్ మనీని నగదు రూపంలో కొంతమంది ట్రాన్స్‌ఫర్ చేసుకుంటున్నారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు ఈ కఠిన నిర్ణయాలు ఉపయోగపడతాయనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఈ రూల్స్ బిజినెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇక అమల్లోకి వచ్చాక ఎలాంటి పరిస్థితి ఉంటుందనేది చూడాలి.

# శాలరీ స్లిప్ లేకపోయినా పర్సనల్ లోన్.. ఇవి ఉంటే వెంటనే అకౌంట్‌లో డబ్బులు..




పర్సనల్ లోన్ పొందడం ఇప్పుడు సులభం. స్వయం ఉపాధి, ఫ్రీలాన్సర్లు సైతం ప్రత్యామ్నాయ డాక్యుమెంట్స్, మంచి క్రెడిట్ స్కోరుతో లోన్ తీసుకోవచ్చు. బ్యాంక్ స్టేట్‌మెంట్, ఐటీఆర్, జీఎస్టీ వంటివి ఆదాయ రుజువుగా పనిచేస్తాయి. ప్రైవేట్ బ్యాంకులు, %చీదీఖీజ%లు, డిజిటల్ యాప్‌లు రుణాలిస్తాయి. అయితే ముఖ్యమైన కొన్ని విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం.. నెలవారీ జీతం లేదా ఉద్యోగం లేని వారికి బ్యాంకులు లోన్స్ ఇవ్వవనేది ఒకప్పటి మాట. ప్రస్తుత కాలంలో శాలరీ స్లిప్ లేకపోయినా పర్సనల్ లోన్ పొందడం సులభమైంది. ముఖ్యంగా స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, ఫ్రీలాన్సర్లు, సొంత వ్యాపారం చేసేవారు కూడా తమ ఆర్థిక క్రమశిక్షణను నిరూపించుకోగలిగితే సులభంగా రుణం తీసుకోవచ్చు. దీనికి కేవలం మంచి క్రెడిట్ స్కోరుతో పాటు రుణాన్ని తిరిగి చెల్లించగల సామర్థ్యం ఉందని నిరూపించే ప్రత్యామ్నాయ డాక్యుమెంట్స్ అవసరం.

### ప్లే స్లిప్‌కు బదులు ఈ డాక్యుమెంట్స్..

సాధారణంగా బ్యాంకులు రుణం ఇవ్వడానికి ఆదాయ రుజువు అడుగుతాయి. పే స్లిప్ లేనివారు దానికి బదులుగా ఈ ప్రత్యామ్నాయ డాక్యుమెంట్స్ చూపించాల్సి ఉంటుంది. బ్యాంక్ స్టేట్‌మెంట్: గత ఆరు నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్ చాలా కీలకం. మీ ఖాతాలో డబ్బు క్రమం తప్పకుండా వస్తుండటం, సరైన లావాదేవీలు చూపగలిగితే బ్యాంకు మిమ్మల్ని విశ్వసిస్తుంది.

**ఐటీ రిటర్న్‌లు:** గత రెండు సంవత్సరాల ఐటీ రిటర్న్‌లు సమర్పించడం బలమైన ఆదాయ రుజువుగా పరిగణిస్తారు.

**జీఎస్టీ వివరాలు:** మీరు వ్యాపారం చేస్తుంటే మీ జీఎస్టీ వివరాలు లేదా ఇతర వ్యాపార డాక్యుమెంట్స్.

**అద్దె ఒప్పందం:** మీకు అద్దె రూపంలో ఆదాయం వస్తుంటే ఆ అద్దె ఒప్పందం వంటి ఇతర ఆదాయ మూలాల పత్రాలు.

బ్యాంకులు కోరుకునేది ఒక్కటే.. మీరు రుణాన్ని తిరిగి చెల్లించగలరా..? లేదా? అనేది.. సరైన పత్రాలతో ఆ సామర్థ్యాన్ని నిరూపించుకుంటే లోన్ ఈజీగా వస్తుంది.

సిబిల్ స్కోరు చాలా ముఖ్యం

పే స్లిప్ లేకుండా రుణం పొందాలనుకుంటే మీ క్రెడిట్ స్కోరు చాలా బాగా ఉండాలి.

**750ం స్కోరు:** మీ స్కోరు 750 కంటే ఎక్కువగా ఉంటే బ్యాంకులు మిమ్మల్ని బాగా నమ్ముతాయి. లోన్స్ ఈజీగా ఇస్తాయి.

**క్రమశిక్షణ:** పాత రుణాలు లేదా క్రెడిట్ కార్డ్ బిల్లులను సకాలంలో చెల్లించడం ద్వారా మీ స్కోరును మంచిగా ఉంచుకోవచ్చు.

**కో అప్లికెంట్:** మీ స్కోరు తక్కువగా ఉన్నట్లయితే మంచి క్రెడిట్ స్కోరు ఉన్న కుటుంబ సభ్యుడు లేదా స్నేహితుడిని కో అప్లికెంట్‌గా చేర్చుకోవడం వల్ల లోన్ లభించే అవకాశాలు పెరుగుతాయి.

### ఎక్కడ రుణం తీసుకోవాలి?

పెద్ద బ్యాంకులు నిబంధనల విషయంలో కఠినంగా ఉంటే మీరు ఈ ప్రత్యామ్నాయాలను పరిశీలించవచ్చు. ప్రైవేట్ బ్యాంకులు: కొన్ని ప్రైవేట్ బ్యాంకులు ఫ్రీలాన్సర్‌ల కోసం ప్రత్యేక పథకాలను అందిస్తాయి. (నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు): ఈ సంస్థలు మీ లావాదేవీలు, నగదు ప్రవాహాన్ని పరిశీలించి లోన్స్ ఇస్తాయి డిజిటల్ యాప్‌లు: కొన్ని కొత్త డిజిటల్ లెండింగ్ యాప్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. ముఖ్య గమనిక: రుణం తీసుకునే ముందు వడ్డీ రేటు, ఈఎంఐ, ప్రాసెసింగ్ ఫీజును సరిగ్గా చెక్ చేయండి.

### ప్రమాదాలు కూడా ఉన్నాయి

పే స్లిప్ లేని రుణాలలో కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి, వాటిని తెలుసుకోవడం తప్పనిసరి:

**అధిక వడ్డీ రేటు:** సాధారణంగా ఇలాంటి రుణాలకు వడ్డీ రేటు కొంచెం ఎక్కువగా ఉంటుంది.

**పెనాల్టీలు:** మీరు వాయిదా చెల్లించడం ఆలస్యం చేస్తే విధించే లేట్ ఫీజులు, జరిమానాలు అధికంగా ఉంటాయి. లోన్ అగ్రిమెంట్‌పై సంతకం చేసే ముందు అన్ని షరతులను చదవండి. ఏమైన సందేహం ఉంటే ఆర్థిక సలహాదారుడితో మాట్లాడటం ఉత్తమం. తొందరపడి నిర్ణయం తీసుకుని తర్వాత చింతించవద్దు.

# ఈ దేశంలో సీన్ మొత్తం రివర్స్.. సంపాదనలో పురుషుల కంటే మహిళలు టాప్.. రీజన్ తెలిస్తే షాక్



అంతర్జాతీయ కార్మిక సంస్థ రిపోర్ట్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా పురుషుల కంటే మహిళలు 20 శాతం తక్కువ సంపాదిస్తున్నట్లు వెల్లడైంది. అన్ని దేశాల్లో పురుష, మహిళల మధ్య జీతం విషయంలో వ్యత్యాసం కనిపిస్తుండగా.. ఆ దేశంలో మాత్రం పురుషుల కంటే మహిళలు ఎక్కువగా సంపాదిస్తున్నారు. ఇంతకు ఆ దేశం ఏంటి..? అక్కడ మహిళలు ఎందుకు ముందున్నారు.? అనే విషయాలు తెలుసుకుందాం.

### ఈ దేశంలో సీన్ రివర్స్

అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్ లాంటి టాప్ మోస్ట్ దేశాల్లో మహిళల కంటే పురుషులు ఎక్కువగా సంపాదిస్తున్నారు. కానీ యూరోపియన్ దేశమైన లక్సెంబర్గ్‌లో మాత్రం సీన్ రివర్స్. ఆ దేశంలో పురుషుల కంటే మహిళలు ఎక్కువ సంపాదిస్తున్నారు. యూరోస్టాట్ అనే సంస్థ ఇటీవల పురుషులు, మహిళ మధ్య వేతన వ్యత్యాసంపై విడుదల చేసిన నివేదికలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దేశంలో లింగ వేతన వ్యత్యాసం -0.7 శాతంగా ఉంది.

**కారణాలు ఇవే..?**

లక్సెంబర్గ్ దేశంలో ప్రభుత్వ రంగంలో మహిళలు ఎక్కువగా పనిచేస్తున్నారు. దీంతో వారికి పెద్ద మొత్తంలో జీతాలు అందుతున్నాయి. అంతేకాకుండా ప్రపంచంలో ఎక్కువ ధనిక దేశంగా కూడా ఇది ఉంది. దేశ జీడీపీ కూడా అధికంగా ఉంది. ఇక్కడ లింగ సమానత్వం, బలమైన స్నేహపూర్వక విధానాలు అమల్లో ఉన్నాయి. దీంతో పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు, వేతనాలు కల్పిస్తున్నారు. దీని వల్ల ఆ దేశంలో పురుషుల కంటే మహిళలు ఎక్కువగా సంపాదిస్తున్నారు.

అన్ని దేశాల్లో మహిళలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. పురుషులతో సమానంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నాయి. మహిళలు వ్యాపారవేత్తలుగా మారేందుకు ప్రత్యేక పథకాలు కూడా అమలు చేస్తున్నాయి. దీంతో మహిళలు కూడా తన స్వశక్తితో ఎదుగుతున్నారు. పురుషులతో సమానంగా డబ్బులు సంపాదిస్తున్నారు. ఒకప్పుడు మహిళలు అంటే.. ఇంటికే పరిమితం అయ్యేవారు. కానీ ఇప్పుడు మహిళా సాధికారిత పేరుతో అన్ని దేశాలు వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నాయి. దీంతో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారు. చాలా కంపెనీల్లో మహిళలు లీడింగ్ పొజిషన్‌లో ఉంటున్నారు. పురుషులతో సమానంగా మహిళలు ఉద్యోగాల్లో వృద్ధి సాధిస్తున్నారు. కానీ పురుషులతో పోలిస్తే మహిళలకు జీతం తక్కువగా లభిస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలతో పాటు అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి.

# తాతలు ఆస్తులు పోగొట్టారా?.. పత్రాలు లేకున్నా తిరిగి రాబట్టుకోవడం ఎలా?

తాత ముత్తాతల ఆస్తులు తరాల నుండి తరాలకు సంక్రమించే ఒక విలువైన వారసత్వం. కానీ, కాలం గడిచే కొద్దీ కుటుంబాలు చెల్లాచెదురు కావడం, పాత రికార్డులు లేకపోవడం వల్ల ఆ ఆస్తులు ఎక్కడ ఉన్నాయో, వాటి పరిస్థితి ఏమిటో చాలామందికి తెలియడం లేదు. మీ పూర్వీకులు మీకోసం రహస్యంగా ఎక్కడైనా ఆస్తులు వదిలిపెట్టారా? వాటిని తిరిగి పొందే ప్రాసెస్ ఏమిటి? తెలుసుకుందాం. మీ తాతలు, ముత్తాతలు మీకోసం సంపాదించిన ఆస్తులు ఎక్కడ దాగి ఉన్నాయో తెలుసుకోవాలంటే కొన్ని కీలకమైన చట్టపరమైన పత్రాలను పరిశీలించాల్సి ఉంటుంది. కేవలం నోటి మాటగా తెలిసిన ఆస్తిని చట్టపరంగా మీ పేరు మీదకు ఎలా మార్చుకోవాలి? ఆస్తులను తిరిగి పొందేందుకు తెలుగు రాష్ట్రాల్లో అనుసరించాల్సిన ప్రాథమిక ప్రక్రియ ఏమిటో ఈ వివరణాత్మక కథనంలో తెలుసుకుందాం. చాలామందికి తమ పూర్వీకుల ఆస్తి గురించి కేవలం మాటల ద్వారా మాత్రమే తెలుసు. కానీ, ఆస్తి హద్దులు, సర్వే నంబర్లు, రిజిస్ట్రేషన్ వివరాలు తెలియక వాటిని వదులుకోవాల్సి వస్తుంది.

**వారసత్వ ఆస్తిని కనుగొనడం ఎలా? (రికార్డుల శోధన)**

పూర్వీకుల ఆస్తిని గుర్తించడానికి ముఖ్యంగా ఈ కింది రికార్డులను పరిశీలించాలి. పత్రాలు దొరకకపోతే నిరుత్సాహపడకుండా ప్రయత్నం చేయాలి:

**పాత పత్రాలు :** ఇంట్లో పూర్వీకులు ఆ ఆస్తిని కొనుగోలు చేసిన క్రయ దస్తావేజులు , కుటుంబ విభజన పత్రాలు లేదా గిఫ్ట్ డీడ్స్ వంటివి ఉన్నాయేమో చూడాలి. పహాణీ / అడంగల్: ఆస్తి ఉన్న ప్రాంతంలోని రెవెన్యూ కార్యాలయంలో పహాణీ లేదా అడంగల్ రికార్డులను పరిశోధించాలి. ఈ పత్రాలు ఆస్తి సర్వే నంబర్, విస్తీర్ణం, సాగు వివరాలు, పాత యజమానుల వివరాలు స్పష్టంగా తెలుపుతాయి. రిజిస్ట్రేషన్ కార్యాలయం: ఆస్తి కొనుగోలుకు సంబంధించి పూర్తి వివరాలు దొరకకపోతే, పూర్వీకుల పేరు, ఆస్తి ఉన్న ప్రాంతం వివరాలు ఇచ్చి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తి దస్తావేజుల రికార్డులను వెతకవచ్చు. దీనిని ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ (%జుజ%) ద్వారా కూడా తెలుసుకోవచ్చు.

**ఆస్తిని తిరిగి పొందే ప్రాథమిక ప్రక్రియ**

తాత ముత్తాతల ఆస్తిపై మీకు చట్టపరంగా హక్కు ఉంటుంది. ఆ ఆస్తిపై ఇతరులు ఆక్రమణ చేసినా లేదా అది ఇంకా మీ పేరు మీద బదిలీ కాకుండా ఉన్నా, ఈ కింది ప్రాథమిక ప్రక్రియను అనుసరించాలి:

**స్టెప్ 1:** టైటిల్ స్థాపన

వారసత్వం నిరూపణ: మీరు హిందూ వారసత్వ చట్టం 1956 (%ఎఱఅఅఎబ ూబఎఎవంంఱశీఅ ూష%) ప్రకారం ఆస్తికి చట్టపరమైన వారసులు అని నిరూపించుకోవాలి. కుటుంబ వృక్షం: మీ తాత/ముత్తాత నుండి మీకు ఆస్తి ఎలా సంక్రమించిందో తెలిపే పూర్తి కుటుంబ వృక్షాన్ని సిద్ధం చేయాలి. చనిపోయిన పూర్వీకుల మరణ ధృవీకరణ పత్రాలు తప్పనిసరి.



పూర్వీకుల ఆస్తిని కనుగొనడం ఎలా?.. మీ వాటా ఇలా పొందొచ్చు!

**చట్టపరమైన నోటీసు:** ఆస్తిని అనుభవిస్తున్న వారికి, ఆక్రమించిన వారికి మీ న్యాయవాది ద్వారా చట్టపరమైన నోటీసు పంపించాలి.

**స్టెప్ 2:** రెవెన్యూ రికార్డుల్లో మార్పు

తహసీల్దార్ కు దరఖాస్తు: సేకరించిన పత్రాలతో పాటు, వారసత్వంగా ఆస్తిని మీ పేరు మీదకు బదిలీ (%వీఖ్ఫ్‌ఱశీఅ%) చేయాల్సిందిగా సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి.

**విచారణ:** దరఖాస్తు అందిన తర్వాత, రెవెన్యూ అధికారులు విచారణ చేసి, వారసత్వాన్ని ధృవీకరించిన తర్వాతే పహాణీ వంటి రికార్డుల్లో మార్పులు చేస్తారు. ఈ ప్రక్రియ చాలా ముఖ్యమైనది.

**స్టెప్ 3:** సివిల్ దావా

**కుటుంబ విభజన:** ఆస్తి పంపకాల విషయంలో కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు ఉంటే, న్యాయస్థానంలో విభజన దావా వేయాలి.

**ఆక్రమణ తొలగింపు:** ఇతరులు మీ ఆస్తిని ఆక్రమిస్తే, ఆ ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి దావా వేయాలి.

### కీలక సలహా: కూతుర్లకు సమాన హక్కు

2005లో హిందూ వారసత్వ చట్టంలో చేసిన మార్పుల ప్రకారం, తండ్రి ఆస్తిలో కొడుకులకు ఎంత హక్కు ఉందో, కూతుర్లకు కూడా సమానంగానే హక్కు ఉంటుంది. ఆస్తి కోసం పోరాడే ముందు, మీ కుటుంబంలోని ఆడ, మగ వారసులందరినీ సంప్రదించి, వారి హక్కులను కూడా పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. వారసత్వ ఆస్తులను తిరిగి పొందడం అనేది సమయం, ఓర్పు సరైన చట్టపరమైన సహాయంతో కూడిన క్లిష్టమైన ప్రక్రియ. పత్రాలు లేకపోయినా నిరుత్సాహపడకుండా, పాత రికార్డులను వెతకాలి. ఈ సమాచారం కేవలం సాధారణ అవగాహన కోసం మాత్రమే. పూర్తి వివరాలు, చర్యల కోసం మీ ప్రాంతంలోని అనుభవజ్ఞులైన న్యాయవాది లేదా రెవెన్యూ నిపుణులను సంప్రదించడం తప్పనిసరి.



# ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు?

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో 'ఆదర్శ కుటుంబం 47) సినిమా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. టైటిల్, పోస్టర్ తోనే పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసిన ఈ సినిమా విషయంలో ఒక ఆసక్తికరమైన చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో జరుగుతోంది. సాధారణంగా త్రివిక్రమ్ సినిమా అంటే టైటిల్ అనౌన్స్ మెంట్ తో పాటే మ్యూజిక్ డైరెక్టర్ పేరు కూడా బయటకు వచ్చేస్తుంది. కానీ ఈసారి పోస్టర్ లో టెక్నీషియన్స్ లిస్ట్ చూస్తే సంగీత దర్శకుడి పేరు కనిపించకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా నిజానికి సినిమా లాంచ్ సందర్భంగా స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ట్విట్టర్ లో ఈ ప్రాజెక్ట్ గురించి చాలా ఎమోషనల్ గా పోస్ట్ చేశారు. "ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాంబో ఇది" అంటూ విషెస్ చెప్పారు. దీంతో ఈ సినిమాకు తమనే మ్యూజిక్ ఇస్తున్నారని చాలామంది ఫిక్స్ అయ్యారు. కానీ అధికారిక పోస్టర్ లో ఆయన పేరు లేకపోవడంతో, ఆయన కేవలం ఒక అభిమానిగా లేదా శ్రేయోభిలాషిగా విష్ చేశారా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. త్రివిక్రమ్ కి అలాగే హారికా హాసిని బ్యానర్ కి తమన్ ఆస్థాన సంగీత విద్వాంసుడి లాంటి వారు. 'అల వైకుంఠపురములో' నుంచి మొన్నటి 'గుంటూరు కారం' వరకు అతనే కంటిన్యూ అవుతున్నాడు. మరోవైపు 'యానిమల్' ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ పేరు గట్టిగా వినిపిస్తోంది. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా తీస్తున్న 'స్పిరిట్' సినిమాకు కూడా ఆయనే పనిచేస్తున్నారు. వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విషయంలో హర్షవర్ధన్ కు మంచి పేరుంది. ఈ 'ఆదర్శ కుటుంబం' టైటిల్ కింద 47' అనే పవర్ ఫుల్ ట్యాగ్ ఉంది కాబట్టి, ఆ ఇంటెన్సిటీకి తగ్గట్టుగా హర్షవర్ధన్ అయితే న్యాయం చేస్తారని త్రివిక్రమ్ భావించి ఉండవచ్చు. కానీ దీనిపై క్లారిటీ ఇవ్వకపోవడం వెనుక పెద్ద ప్లానే ఉండి ఉంటుంది. సినిమా రిలీజ్ ను 2026 సమ్మర్ కు ప్లాన్ చేశారు. అంటే చేతిలో గట్టిగా నాలుగు నెలల సమయం మాత్రమే ఉంది. ఈ మూడు నెలల్లో షూటింగ్ పూర్తి చేసినా, పోస్ట్ ప్రొడక్షన్, మ్యూజిక్ సిట్టింగ్స్ కు కనీసం నెల రోజులు పడుతుంది. 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడమ్! ఈ పాటికే మ్యూజిక్ డైరెక్టర్ ను ఫైనల్ చేయకపోతే పనులు ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది. బహుశా మ్యూజిక్ డైరెక్టర్ ను ఫైనల్ చేసి ఉంటారు కానీ, సరైన సమయంలో సర్ ప్రైజ్ ఇవ్వాలని దాచిపెట్టి ఉండొచ్చు. ఇంతకుముందు త్రివిక్రమ్ 'గుంటూరు కారం' విషయంలో మ్యూజిక్ డైరెక్టర్ మార్పులపై జరిగిన రచ్చ మనకు తెలిసిందే. బహుశా ఆ అనుభవంతో ఈసారి తొందరపడి పేరు ప్రకటించకూడదని నిర్ణయించుకున్నారేమో. లేదా అనిరుధ్ లాంటి స్టార్ ను రంగంలోకి దింపే ఆలోచనలో ఉన్నారా అనేది కూడా తెలియాల్సి ఉంది. త్రివిక్రమ్ సినిమాలకు మ్యూజిక్ ఎంత పెద్ద ప్లస్ అయ్యిందో తెలిసిందే. కాబట్టి ఈసారి ఆ మ్యాజిక్ రిపీట్ చేసే బాధ్యత ఎవరికి అప్పగిస్తారో చూడాలి.

# రోషన్ 'మోగ్లీ'.. సెన్సార్ అలా ఇచ్చిందేంటి?

**ఈ మేరకు ఇప్పటికే సోషల్ మీడియాలో కొత్త పోస్టర్ తో ప్రకటించిన మేకర్స్.. తాజాగా సెన్సార్ ఫార్మాలిటీస్ ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది.**



ప్రముఖ యాంకర్ సుమ కొడుకు రోషన్ కనకాల లీడ్ రోల్ లో రెండో సినిమాగా మోగ్లీ రూపొందిన విషయం తెలిసిందే. కలర్ ఫోటో మూవీతో నేషనల్ అవార్డు అందుకుని అందరి దృష్టిని ఆకర్షించిన సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. విభిన్న అంశంతో రూపొందిన మోగ్లీ మూవీ డిసెంబర్ 12వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు కొద్ది రోజుల క్రితం మేకర్స్ అనౌన్స్ చేశారు. అంతకుముందే ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టారు. టీజర్, ట్రైలర్ సహా పలు ప్రమోషనల్ కంటెంట్ ను విడుదల చేసి ఆడియన్స్ లో మోగ్లీ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశారని చెప్పాలి. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? అయితే డిసెంబర్ 12న బాలయ్య అఖండ 2: తాండవం మూవీ.. ప్రేక్షకుల ముందుకు రాబోతుండడంతో మోగ్లీ వాయిదా పడింది. డిసెంబర్ 13వ తేదీన థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ మేరకు ఇప్పటికే సోషల్ మీడియాలో కొత్త పోస్టర్ తో ప్రకటించిన మేకర్స్.. తాజాగా సెన్సార్ ఫార్మాలిటీస్ ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు మేకర్స్ అనౌన్స్ చేయకపోయినా.. సోషల్ మీడియాలో సెన్సార్ సర్టిఫికెట్ వైరల్ గా మారింది. 160 నిమిషాల రన్ టైమ్ తో మోగ్లీ మూవీ ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు అందులో పొందుపరిచి ఉంది. అంతే కాదు.. మోగ్లీ మూవీ ఫైనల్ కాపీని చూసిన సెన్సార్ బోర్డు అధికారులు.. సినిమాకు ఏ సర్టిఫికెట్ ఇవ్వడం గమనార్హం. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా ఎందుకంటే ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ లో ఎలాంటి సెన్సిటివ్ కంటెంట్ ఎక్కడా కనిపించలేదు. టీజర్, ట్రైలర్ లో కూడా అలా ఏం లేదు. కానీ సెన్సార్ అధికారులు మాత్రం ఏ సర్టిఫికెట్ ఇచ్చారు. నిజానికి మూవీలో హింస, లైంగిక సన్నివేశాలు, అసభ్యకరమైన భాష వంటి అంశాలు ఉంటే ఏ సర్టిఫికెట్ ఇస్తుంటారు. సినిమాలు టీవీలో ప్రసారం కావడానికి ముందు కొన్ని సీన్స్ ట్రిమ్ చేయాలని చెబుతారు. సినిమాను 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే చూడాలని చెబుతారు. అయితే ఇప్పుడు మోగ్లీకి ఏ సర్టిఫికెట్ రావడం చర్చనీయాంశంగా మారింది. టీజర్, ట్రైలర్ లో సెన్సిటివ్ పాయింట్స్ లేకపోవడంతో అంతా డిస్కస్ చేసుకుంటున్నారు. కానీ అధికారులు జారీ చేయడంలో సినిమాలో సెన్సిటివ్ పాయింట్స్ ఉండవచ్చేమో. మరి సినిమా రిలీజ్ అయితే కానీ తెలియదు కదా.. వేచి చూడాలి.

# వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి



ఒక్కో సారి చిన్న ఆలోచన మొత్తం అన్ని పరిస్థితుల్ని మార్చేస్తుంది. సినీ ఇండస్ట్రీ కూడా దీనికి అతీతం కాదు. ఓ చిన్న ప్రమోషనల్ ఐడియా తమ సినిమా రూపురేఖల్నే మార్చేసిందని చెప్తున్నారు టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరైన రవి శంకర్. పుష్ప2 సినిమాకు బీహార్ లో చేసిన ఈవెంట్ వల్ల మూవీకి మంచి క్రేజ్ రావడంతో పాటూ కలెక్షన్లు కూడా బాగా పెరిగాయని ఆయన చెప్పారు. తెలుగు సినిమాలకు నార్త్ లో క్రేజ్ ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? ఈ మధ్య టాలీవుడ్ సినిమాలకు నార్త్ లో మంచి క్రేజ్ ఏర్పడటం వల్ల అక్కడ్నుంచి విపరీతమైన కలెక్షన్లు వస్తున్నాయి. బాహుబలి సినిమా నుంచి రీసెంట్ గా వచ్చిన పుష్ప2 వరకు అన్నీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్లు అవగా, ఆ సినిమా కలెక్షన్లలో ఎక్కువ భాగం నార్త్ నుంచి వచ్చినవే. బాహుబలి మూవీ తెలుగు రాష్ట్రాల మార్కెట్ నుంచి రూ.330-రూ.350 కోట్లు కలెక్ట్ చేస్తే నార్త్ ఇండియా, హిందీ, ఓవర్సీస్ నుంచి రూ.1000 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా బీహార్ ఈవెంట్ తో పెరిగిన కలెక్షన్లు పుష్ప2 కూడా నార్త్ లో అలానే మ్యాజిక్ చేసింది. సౌత్ నుంచి దాదాపు రూ.320 కోట్లు వసూలు చేసిన పుష్ప2, నార్త్ ఇండియా, బాలీవుడ్, ఓవర్సీస్ నుంచి రూ.900 కోట్లకు పైగా వసూలు చేసిందని, మరీ ముఖ్యంగా బీహార్ నుంచి ఈ సినిమాకు వచ్చిన కలెక్షన్లు ఎవరూ ఊహించలేదని రవి శంకర్ వెల్లడించారు. దానికి కారణం బీహార్ లో చేసిన భారీ ఈవెంటేనని, ఆ ఈవెంట్ చేయాలనే ఆలోచన చాయ్ బిస్కెట్ టీమ్ నుంచి వచ్చిందని ఆయన చెప్పారు. 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడమ్! ఏదొక రోజు వేల కోట్ల బ్రాండ్ గా మారుతుంది పుష్ప2 ప్రమోషన్స్ కోసం పెద్ద కంపెనీలతో మీటింగ్స్ ఏర్పాటు చేశాక, శరత్, అనురాగ్ నుంచి బీహార్ ఈవెంట్ ఆలోచన వచ్చిందని, ఆ ఈవెంట్ తర్వాతే సినిమాకు హిందీ మార్కెట్ లో హైప్ ఒక్కసారిగా ఊపందుకుందని, ఆ రీజన్ తోనే తమకు హిందీ బాక్సాఫీస్ నుంచి అదనంగా రూ.500 కోట్ల ఆదాయం వచ్చిందని, మైత్రీ మరియు చాయ్ బిస్కెట్ కలిసి స్టార్ట్ అయ్యాయని, అప్పటినుంచి తాము చాయ్ బిస్కెట్ తో కలిసే వర్క్ చేస్తున్నామని, ఇప్పుడు చాయ్ షాట్స్ తో కలిసి వర్క్ చేయడానికి ఇంట్రెస్టింగ్ గా ఉన్నాయని, ఏదొక రోజు చాయ్ షాట్స్ వేల కోట్ల బ్రాండ్ గా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. చాయ్ బిస్కెట్ ను ప్రశంసిస్తూ రవి శంకర్ చేసిన ఆ కామెంట్స్ ప్రస్తుతం సోషల్




# బేబమ్మ డ్యాన్స్.. ఇది ఎవరు గుర్తించలేదే..!

ఉప్పెన సినిమాతో తెలుగులో సూపర్ హిట్ అందుకున్న బేబమ్మ అలియాస్ కృతి శెట్టి తెలుగులో వరుస ఫ్లాపులు ఫేస్ చేస్తుండగా కోలీవుడ్ లో మాత్రం అమ్మడికి మంచి అవకాశాలు వస్తున్నాయి. కోలీవుడ్ స్టార్ కార్తితో వా వాతియార్ సినిమా చేసింది కృతి శెట్టి. ఈ సినిమాను తెలుగులో అన్నగారు వస్తారు టైటిల్ తో రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా ఈవెంట్ లో కార్తి కృతి శెట్టిపై చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. కృతి శెట్టి తొలి సినిమా ఉప్పెన నుంచి ఇప్పటివరకు తెలుగులో 10 సినిమాల దాకా చేయగా అమ్మడిలో ఉన్న స్పెషల్ టాలెంట్ ని మన మేకర్స్ గుర్తించలేదు. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? కృతి శెట్టిలోని ఆ టాలెంట్.. కార్తి మాత్రం కృతి శెట్టిలోని ఆ టాలెంట్ గుర్తించాడు. ఈవెంట్ లో మాట్లాడుతూ కృతి శెట్టి డ్యాన్స్ బాగా చేస్తుందని. తనతో మాత్రం సెకండ్ మీటర్ లో చేయి మిగతా 3, 4 ఇంటి దగ్గర పెట్టిరా అని చెప్పానని సరదాగా మాట్లాడారు కార్తి. కృతి శెట్టి యాక్టింగ్ గురించి అందరు చెప్పారు కానీ ఆమె డ్యాన్స్ గురించి ఎవరు ఇప్పటివరకు ఇలా చెప్పలేదు. అందరు అమ్మడి రోల్స్ మీద రొటీన్ అంటూ కామెంట్ చేయడమే కానీ ఆమెలోని ఈ డ్యాన్స్ టాలెంట్ ని ఎంకరేజ్ చేయట్లేదు. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా కనీసం కృతి శెట్టి డ్యాన్స్ గురించి ఎవరు ఇప్పటివరకు ప్రస్తావించిన సందర్భాలు లేవు. కానీ కార్తి స్పెసిఫిక్ గా కృతి శెట్టి డ్యాన్స్ గురించి చెప్పడంతో అందరు కృతిలోని ఈ టాలెంట్ ని మన వాళ్లు ఎందుకు వాడుకోలేదని అంటున్నారు. కృతి శెట్టి కోలీవుడ్ ప్రయత్నాలు ఒకదానికి మించి మరొకటి అనేలా ఉన్నాయి. వా వాతియార్ తో పాటు రవి మోహన్ తో జీనీ, ప్రదీప్ రంగనాథన్ తో ఎల్.ఐ.కె చేస్తుంది కృతి శెట్టి. డ్యాన్స్ ప్రధానంగా కృతికి అవకాశాలు.. వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి అన్నగారు వస్తారు సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ముందుకు వస్తుంది కృతి శెట్టి. మరి కార్తి చెప్పినట్టుగా ఆమె డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ బాగుంటే మాత్రం తెలుగులో డ్యాన్స్ ప్రధానంగా అయినా కృతికి అవకాశాలు ఇస్తారేమో చూడాలి. కృతి శెట్టి కూడా తెలుగులో మళ్లీ బిజీ అవ్వాలని తెగ ప్రయత్నాలు చేస్తుంది. ఉప్పెన సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న కృతి శెట్టి ఆ తర్వాత వరుస ఆఫర్లు అందుకుంది. ఐతే ఆ టైంలో అన్ని వర్క్ అవుట్ అవుతాయనే ఉద్దేశ్యంతోనే కృతి శెట్టి ఆ సినిమాలు చేసింది. ఐతే బ్యాడ్ లక్ వల్ల సినిమాలన్నీ వరుసగా నిరాశ పరుస్తూ వచ్చాయి. ఐతే కోలీవుడ్ లో మాత్రం ఈసారి పకడ్బందీ ప్లానింగ్ తో వెళ్తుంది కృతి శెట్టి. కార్తి సినిమా హిట్ పడితే అక్కడ బోణీ తెరిచినట్టే. ఇక ప్రదీప్ లాంటి యూత్ హీరోతో నటించడం తో తమిళ్ లో ఆమెకు మరిన్ని ఛాన్స్ లు వస్తాయని చెప్పొచ్చు.

**కృతి శెట్టి తొలి సినిమా ఉప్పెన నుంచి ఇప్పటివరకు తెలుగులో 10 సినిమాల దాకా చేయగా అమ్మడిలో ఉన్న స్పెషల్ టాలెంట్ ని మన మేకర్స్ గుర్తించలేదు.**

# 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడమ్!



సాధారణంగా ప్రతి మహిళలో కూడా 30 ఏళ్లు వచ్చాయి అంటే శరీరంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయి. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే అటు ఆహారం విషయంలో ఇటు మానసికంగా ఎంతో దృఢంగా ఉండాలని వైద్యులు కూడా చెబుతూ ఉంటారు. ఇకపోతే మరికొంతమంది 50 ఏళ్ల వయసుకి చేరువలో కూడా ఎవరు ఊహించని స్టంట్స్ చేస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. అలాంటి వారిలో ప్రముఖ నటి ప్రగతి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. 50 ఏళ్ల వయసుకి అత్యంత చేరువలో ఉన్న ఈమె ఒకవైపు నటిగా రాణిస్తూనే.. మరొకవైపు పవర్ లిఫ్టింగ్ లో భారతదేశానికి సిల్వర్ మెడల్స్ సాధించి అందరిని ఆశ్చర్యపరిచింది. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? ఇకపోతే తాజాగా జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2025 లో కూడా పాల్గొని డెడ్ లిఫ్ట్ విభాగంలో గోల్డ్ మెడల్, స్క్వాట్, బెంచ్ ప్రెస్ రెండు విభాగాల్లో సిల్వర్ మెడల్ అందుకుంది. ఓవరాల్ గా సిల్వర్ మెడల్ గెలుచుకున్నట్టు ప్రగతి చెప్పుకొచ్చింది. అలా నాలుగు మెడల్స్ సాధించి భారతదేశానికి గొప్ప పేరు తీసుకువచ్చింది. ఈ విజయం తర్వాత ఇండియాకి తిరిగి రావడంతో అభిమానులు , కుటుంబ సభ్యులు ఈమెకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా ఈ పోటీలకు వెళ్లకు ముందు కొన్ని రోజులుగా జిమ్ లో ఆమె కష్టపడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్న విషయం తెలిసిందే. అందులో ఒక వీడియో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షించింది. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా ముఖ్యంగా పవర్ లిఫ్టింగ్ తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్న ప్రగతి ఇప్పుడు జంపింగ్ చేసి తన స్టామినా ఏంటో నిరూపించింది. జిమ్ లో ఎక్సర్సైజ్ లో భాగంగా ఒక పెద్ద ఉడెన్ బాక్స్ పైకి ఎటువంటి సహాయం లేకుండా జంప్ చేసి తన ఫిట్నెస్ ఎలా ఉందో చెప్పకనే చెప్పేసింది. మొత్తానికైతే ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఇది చూసిన అభిమానులు, నెటిజన్లు 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడం అంటూ కామెంట్ చేస్తున్నారు. మరి కొంతమంది సాహసాలు చేయడానికి వయసుతో సంబంధం లేదు అని కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి అయితే ప్రగతి టాలెంట్ కి అభిమానులు, నెటిజన్లు, సెలబ్రిటీలు ఇలా ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి ప్రగతి విషయానికి వస్తే ఒకప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న ఈమె.. కరోనా వచ్చిన తర్వాత ఖాళీగా ఉండలేక సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ వైరల్ అయింది. పబ్లిక్ లో కూడా తీన్మార్ స్టెప్పులతో విపరీతంగా పాపులారిటీ అందుకున్న ఈమె .. ఇప్పుడు ఏకంగా పవర్ లిఫ్టింగ్ లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ మెడల్స్ సాధిస్తూ అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. ఏది ఏమైనా ఒకవైపు నటిగా మరొకవైపు ఇలా తన క్రేజ్ పెంపొందించుకుంటోంది ప్రగతి.

# 45 భాషల్లో రామాయణ.. నెవ్వర్ బిఫోర్ ఏమో!

పవిత్ర ఇతిహాసం రామాయణం ఆధారంగా బాలీవుడ్ లో భారీ రేంజ్ లో రామాయణ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. ప్రొడ్యూసర్ నమిత్ మల్హోత్రా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఆ సినిమా మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదలవ్వనున్నాయి. సినిమాలో రాముడి పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ , సీతగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి, రావణుడిగా స్టార్ హీరో యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్, లక్ష్మణుడిగా రవి దూబే యాక్ట్ చేస్తున్నారు. ఇప్పటికే ఆడియన్స్ లో రామాయణ ప్రాజెక్టుపై భారీ అంచనాలు ఉండగా.. రీసెంట్ గా మేకర్స్ గ్లింప్స్ ను రిలీజ్ చేసి వాటిని ఆకాశాన్ని తాకేలా పెంచారు. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? విజువల్ వండర్ గా సినిమా ఉండనుందని చెప్పకనే చెప్పిన గ్లింప్స్.. సోషల్ మీడియాలో ఇప్పటికే ట్రెండింగ్ లో ఉంది. అంతలా అందరినీ ఆకట్టుకుంది. అయితే రామాయణ మేకర్స్ గ్లింప్స్ అరబిక్ వెర్షన్ ను ఇటీవల రిలీజ్ చేశారు. దీంతో సినిమాను అరబిక్ భాషలో కూడా విడుదల చేయాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారని అందరినీ ఫుల్ క్లారిటీ వచ్చేసింది.



అయితే గ్లింప్స్ అరబిక్ వెర్షన్ ను విడుదల చేయడం ద్వారా సినిమా గ్లోబల్ ప్రమోషనల్ క్యాంపెయిన్ ను మేకర్స్ ప్రారంభించినట్లు అయింది. ఎందుకంటే ఓవరాల్ గా రామాయణ ప్రపంచవ్యాప్తంగా 45-50 భాషల్లో విడుదల అవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇలా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎప్పుడూ జరిగినట్లు లేదు. అన్ని భాషలంటే నెవ్వర్ బిఫోర్ ఏమో. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా నిజానికి.. అరబ్ దేశాల్లో రామాయణం ఆధారంగా నిర్మించిన మూవీ ఇప్పటివరకు ఏం లేదు. కానీ రామాయణ, మహాభారతాలను అరబిక్ భాషలోకి అనువదించే ప్రయత్నాలు జరిగాయి. ప్రముఖ లెబనీస్ కవి వాడి-అల్-బుస్తానీ 2013లో రామాయణాన్ని అరబిక్ లోకి అనువదించారు. కువైట్‌కు చెందిన అబ్దుల్లా అల్ బరూన్ కూడా ఇతిహాసాలను అరబిక్ లో అనువదించారు. ఇప్పుడు రామాయణ మూవీ అరబిక్ లో కూడా రానుంది. సినిమాలోని కొన్ని పాత్రల పేర్లు స్థానిక సంస్కృతికి అనుగుణంగా మార్చుతారని కూడా ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా రామాయణ మేకర్స్.. భారీ ప్లాన్ తో ముందుకు వెళ్తున్నారు. తమదైన శైలిలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరి బాలీవుడ్ రామాయణకు అరబ్ దేశాల్లో ఎలాంటి ఆదరణ లభిస్తుందో వేచి చూడాలి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com